



# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక PEN POWER TELUGU DAILY ప్రశ్నించడం మన హక్కు







సంపుటి : 11 సంచిక : 24 పేజీలు :12 సంపాదకులు : గంట్యాడ అప్పారావు ప్రచురణ : ఒంగోలు ఆదివారం 29 సెప్టెంబర్ 2024 వెల : 5/-రూ॥

VOLUME :11 ISSUE : 24 PAGES :12 EDITOR : GANTYADA APPARAO PUBLISHED :ONGOLE SUN 29 SEPTEMBER 2024 PRICE : 5/- RS

Simultaneously Published form Ongole, Kakinada, Visakhapatnam, Circulated by Srikakulam, Vizianagaram, Eluru, Vijayawada, Guntur, Nelluru, Chittur, YSR Kadapa, Kurnool, Anantapur


## స్వర్ణాంధ్రప్రదేశ్@2047 కోసం సూచనలు ఆహ్వానిస్తున్నాం

- ఉజ్వల భవిష్యత్తు కోసం అందరూ కలిసి రావాలన్న చంద్రబాబు
- ప్రతి అభిప్రాయాన్ని పరిగణనలోకి తీసుకుంటామని వెల్లడి
- తలసరి ఆదాయం రూ.36 లక్షలకు పెంచడమే ధ్యేయమని స్పష్టీకరణ



**పెన్ పవర్ డెస్క్:** స్వర్ణాంధ్రప్రదేశ్ సాకారం చేసుకోవడంలో ప్రజలు కూడా భాగస్వాములు కావాలని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు పిలుపునిచ్చారు. ఆంధ్రప్రదేశ్ కు ఉజ్వల భవిష్యత్తు కల్పించే దిశగా మీ వద్ద ఏమైనా ఆలోచనలు ఉన్నాయా... ఉంటే స్వర్ణాంధ్రప్రదేశ్ఏ2047 కోసం మీ సూచనలు మాకు పంపించండి అని కోరారు. సూచనలను ప్రజలు swarnandhra.ap.gov.in/ Suggestions వెబ్ పోర్టలకు పంపించాలని చంద్రబాబు తన ట్వీట్ లో పేర్కొన్నారు. ప్రజలు అందించే సహకారానికి అభినందనగా ఈ-సర్టిఫికెట్ ఇస్తామని తెలిపారు. స్వర్ణాంధ్రప్రదేశ్ఏ2047 దిశగా ప్రయాణం ప్రారంభించామని, 2047 నాటికి మెరుగైన వృద్ధిరేటు సాధనే లక్ష్యమని వెల్లడించారు. ప్రతి అభిప్రాయానికి విలువనిస్తామని, ప్రజల నుంచి వచ్చే ప్రతి సూచనను పరిగణనలోకి తీసుకుంటామని, తద్వారా సమష్టిగా స్వర్ణాంధ్రను నిర్మిస్తామని వివరించారు. 2047 నాటికి భారత్ జీఎస్డీపీ 2.4 ట్రిలియన్ డాలర్లకు చేరుకునేలా రాష్ట్రం నుంచి తోడ్పాటు అందించడం, తలసరి ఆదాయం రూ.36 లక్షలకు పెంచడమే తమ ధ్యేయం అని చంద్రబాబు పేర్కొన్నారు.

### పవన్ కల్యాణ్ ను డిక్లరేషన్ అడుగుతారా.. టీటీడీకి వైసీపీ నేత ప్రశ్న



- తన కుటుంబం బాప్టిజం తీసుకుందని పవన్ గతంలో చెప్పారన్న నారాయణ స్వామి
- ఐదేళ్లు సీఎం హెూదాలో శ్రీవారికి జగన్ పట్టువస్త్రాలు సమర్పించారన్న వైసీపీ నేత
- అప్పుడు ఎలాంటి డిక్లరేషన్ అడగలేదని గుర్తుచేసిన మాజీ డిప్యూటీ సీఎం
- ఇప్పుడే ఎందుకు అడుగుతున్నారని నిలదీసిన వైసీపీ నేత

**పెన్ పవర్ డెస్క్:** శ్రీవారి ప్రసాదం లడ్డూ అపవిత్రమైందని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ప్రాయశ్చిత్త దీక్ష చేపట్టిన విషయం తెలిసిందే. దీక్ష ముగింపునకు ఆయన తిరుమల వెళ్లి శ్రీవారిని దర్శించుకోనున్నారు. ఈ క్రమంలోనే ఏపీ మాజీ డిప్యూటీ సీఎం, వైసీపీ నేత నారాయణస్వామి సంచలన ఆరోపణలు చేశారు. పవన్ కల్యాణ్ ను కూడా డిక్లరేషన్ అడగాలని డిమాండ్ చేశారు. రష్యన్ ను పెళ్లి చేసుకున్నానని, తన కుటుంబం బాప్టిజం తీసుకుందని గతంలో పవన్ కల్యాణ్ స్వయంగా చెప్పారని గుర్తుచేశారు. ఈ క్రమంలో ఆయనను కూడా డిక్లరేషన్ అడుగుతారా అని టీటీడీని ప్రశ్నించారు. ఈ విషయంలో టీడీపీ, బీజేపీ పార్టీల నేతలు పవన్ ను ప్రశ్నిస్తారా అని నిలదీశారు.


వివరాలు 2లో..



### నేపాల్ దేశంలో వరదలు.. కొట్టుకుపోయాయి వేలాది ఇళ్లు.. 50 మంది మృతి

**పెన్ పవర్ డెస్క్:** నేపాల్ దేశం అల్లకల్లోలంగా మారింది. 48 గంటల ఆగకుండా పడిన కుండపో వత వర్షంతో ఆ దేశాన్ని వరదలు ముంచెత్తాయి. ఎంతలా అంటే.. వేల సంఖ్యలో ఇల్లు కొట్టుకుపోయాయి. పర్వతాలు, లోయల మధ్యలో ఉండే నేపాల్ దేశంలోని చాలా ప్రాంతాలు ఇప్పుడు బురదలో కూరుకుపోయాయి. 50 మంది చనిపోయినట్లు అధికారికంగా

వివరాలు 2లో..



### ముగిసిన జానీ మాస్టర్ పోలీస్ కస్టడీ

అత్యాచార ఆరోపణలు, పోక్సో కేసులో జానీ మాస్టర్ అరెస్ట్

కోర్టు అనుమతితో నాలుగు రోజుల పాటు విచారించిన పోలీసులు

అక్టోబర్ 3 వరకు జానీ మాస్టర్‌కు రిమాండ్ విధించిన కోర్టు

**పెన్ పవర్ డెస్క్:** లైంగిక వేధింపుల ఆరోపణలతో అరెస్టైన ప్రముఖ కొరియోగ్రాఫర్ జానీ మాస్టర్ పోలీస్ కస్టడీ శనివారం

వివరాలు 2లో..

## హెజ్బొల్లా చీఫ్ హసన్ నస్రల్లాను చంపేశాం.. ఇజ్రాయెల్ ప్రకటన

- మధ్య ప్రాచ్యంలో ఉగ్రవాద సంస్థలపై ఇజ్రాయెల్ పంజా
- కీలక నేతలను మట్టుబెడుతున్న ఇజ్రాయెల్ దళాలు
- నస్రల్లా బీరూట్ శివార్లలో ఉన్నాడని కచ్చితమైన సమాచారం అందించిన నిఘా వర్గాలు
- దూసుకెళ్లిన ఇజ్రాయెల్ వాయుసేన జెట్ ఫైటర్లు



వివరాలు 2లో..

## జమ్ము కశ్మీర్ ప్రజలు బీజేపీ ప్రభుత్వాన్ని కోరుకుంటున్నారు

- అక్టోబర్ 1న తుది విడత పోలింగ్
- బీజేపీ మొదటిసారి పూర్తి మెజార్టీతో అధికారంలోకి రానుందని ధీమా
- ప్రతిపక్షాల కుటుంబ పాలనతో ప్రజలు విసిగిపోయారని విమర్శ

**పెన్ పవర్ డెస్క్:** జమ్ము కశ్మీర్ ప్రజలు బీజేపీ ప్రభుత్వాన్ని కోరుకుంటున్నారని ప్రధాని నరేంద్రమోదీ అన్నారు. ఇక్కడ అక్టోబర్ 1న తుది విడత పోలింగ్ జరగనుంది. ఈ నేపథ్యంలో జమ్ములో జరిగిన ప్రచార సభలో ఆయన మాట్లాడుతూ... మొదటి రెండు విడతల



వివరాలు 2లో..

### వెంకటరెడ్డి వెనుక వేల కోట్లు కొల్లగొట్టిన ఆ ఘనుడు ఎవరో అందరికీ తెలుసు

- గనుల శాఖ మాజీ ఎండీ వెంకటరెడ్డిని అరెస్ట్ చేసిన ఏసీబీ
- వెంకటరెడ్డి వంటి తీగలే కాకుండా పెద్ద డొంకలు కదలాలన్న షర్మిల
- అడ్డగోలుగా సహజ సంపదను దోచుకుతిన్నారంటూ ధ్వజం



**పెన్ పవర్ డెస్క్:** గత ప్రభుత్వ హయాంలో అక్రమాలకు పాల్పడి నట్టు ఆరోపణలు ఎదుర్కొంటున్న గనులశాఖ (ఏపీఎండీసీ) మాజీ ఎండీ వెంకటరెడ్డిని ఏసీబీ అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే. దీనిపై రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల స్పందించారు. వైసీపీ

వివరాలు 2లో..

## జగన్ నిజమైన భక్తుడు... ఆయన ఎప్పుడైనా తిరుమల వెళ్లగలడు



- మొన్న తిరుమల పర్యటన రద్దు చేసుకున్న జగన్
- ప్రభుత్వం నోటీసులు ఇచ్చిందని వ్యాఖ్యలు
- జగన్ కు దమ్ముంటే నోటీసులు చూపించాలన్న సీఎం చంద్రబాబు
- జగన్ దమ్ము, ధైర్యం ఏంటో రాష్ట్ర ప్రజలందరికీ తెలుసన్న రోజా

**పెన్ పవర్ డెస్క్:** మొన్న తిరుమల పర్యటన రద్దు చేసుకున్న జగన్... తనకు ప్రభుత్వం నోటీసులు ఇచ్చిందని చెప్పారు. అందుకు సీఎం చంద్రబాబు స్పందిస్తూ... దమ్ముంటే ఆ నోటీసులు చూపించాలని జగన్ కు సవాల్ విసిరారు. దీనిపై వైసీపీ మహిళా నేత, మాజీ మంత్రి రోజా స్పందించారు. జగన్ నిజమైన భక్తుడు... ఆయన మళ్లీ ఎప్పుడైనా వెళ్లి వెంకటేశ్వరస్వామిని దర్శించుకోగలరని స్పష్టం చేశారు. జగన్ దమ్ము, ధైర్యం ఏంటో రాష్ట్ర ప్రజలందరికీ తెలుసని అన్నారు. తప్పు చేసి దబాయిస్తే అది నిజమవుతుందని చంద్రబాబు భావిస్తే, అది ఆయన భ్రమేనని విమర్శించారు. ప్రజలను మాయ

వివరాలు 2లో..

## డిక్లరేషన్ ఇవ్వడానికి జగన్ కు వచ్చిన ఇబ్బంది ఏంటో తెలియడంలేదు

- మంగళగిరిలో మీడియాతో మాట్లాడిన ఏపీ హెూంమంత్రి
- మాజీ సీఎం వైఎస్ జగన్‌పై ధ్వజం
- ఆయన్ను తిరుమలకు రాకుండా ఆపే ప్రయత్నం చేయలేదని స్పష్టీకరణ
- తిరుమలకు రావద్దని నోటీసులు ఇవ్వలేదన్న మంత్రి అనిత
- తిరుమల వెళ్లే ఇష్టంలేకే పర్యటన రద్దు చేసుకున్నారని వ్యాఖ్య

**పెన్ పవర్ డెస్క్:** ఏపీ హెూం మంత్రి వంగలపూడి అనిత మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా మాజీ సీఎం, వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డిపై ధ్వజమెత్తారు. ఆయన్ను తిరుపతికి రాకుండా ఆపే ప్రయత్నం చేయలేదని, తిరుమలకు రావద్దని నోటీసులు కూడా ఇవ్వలేదని ఆమె స్పష్టం చేశారు. మాజీ సీఎం జగన్ ఇటీవల చాలా జిల్లాల్లో పర్యటించారని గుర్తు చేసిన మంత్రి... ఎక్కడా ఆయన్ను అడ్డుకోలేదని చెప్పారు. శ్రీవారి లడ్డూలో కల్తీ వివాదాన్ని విచారించేందుకు సిట్ ఏర్పాటు చేయడాన్ని

వివరాలు 2లో..



### నేనడుగుతున్నా.. బొట్టు పెట్టుకుని టోపీ లేకుండా నమాజ్ చేయనిస్తారా..?

తిరుమల డిక్లరేషన్‌పై జగన్ వ్యాఖ్యలు... తీవ్రంగా స్పందించిన బండి సంజయ్

- మక్కా, వాటికన్ నిబంధనలపై మాట్లాడే దమ్ముందా? అని నిలదీత
- ఎవరి మత సాంప్రదాయనికి సంబంధించి వారికి నిబంధనలు ఉంటాయన్న సంజయ్
- జగన్ తన తండ్రి బాటలో నడుస్తున్నాడని విమర్శలు
- హైడ్రా కూలుస్తున్న ఇళ్ళన్నీ హిందువులవేనని విమర్శ



హైదరాబాద్ పెన్ పవర్ : దేశవ్యాప్తంగా దుమారం రేపుతోన్న తిరుమల లడ్డూ కల్తీ ఇష్యూపై బీజేపీ కీలక నేత, కేంద్ర మంత్రి బండి సంజయ్ మరోసారి హాట్ కామెంట్స్ చేశారు. (సెప్టెంబర్ 28) హైదరాబాద్ బండ్ల గూడ జాగీర్‌లోని శ్రీ విద్యారణ్య ఆవాస విద్యాలయ నూతన భవన ప్రారంభోత్సవ కార్యక్రమంలో బండి సంజయ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఏపీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి తిరుమల డిక్లరేషన్‌పై రాద్ధాంతం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అన్యమతస్తులు హిందూ ఆలయాల్లోకి

వివరాలు 2లో..

## ఎడిటర్ వ్యూ

# భద్రతా మండలిలో శాశ్వత భారత్.. ఇక లాంఛనమే

ఐక్యరాజ్య సమితి భద్రతా మండలిలో శాశ్వత సభ్యత్వం కావాలని భారత్ ఎప్పటి నుంచో కోరుతోంది. ఈమేరకు అనేక ప్రయత్నాలు చేస్తోంది. ఈ ప్రయత్నాలు ఫలిస్తున్నట్లే కనిపిస్తోంది. ప్రపంచంలోని అగ్ర దేశాలతో భారత్ జరుపుతున్న సంప్రదింపులు.. గడిచిన పదేళ్లలో భారత్ సాధించిన ఆర్థిక ప్రగతి చూసి.. అనేక దేశాలు భద్రతా మండలిలో భారత్‌కు శాశ్వత సభ్యత్వం ఇవ్వాలని కోరుతున్నాయి. ఇటీవలే అమెరికా కూడా భారత్‌కు శాశ్వత సభ్యత్వానికి మద్దతు తెలిపింది. తర్వాత ఫ్రాన్స్, తాజాగా యూకే కూడా భారత్ శాశ్వత సభ్యత్వానికి మద్దతు ప్రకటించాయి. న్యూయార్క్‌లో జరిగిన ఐక్యరాజ్య సమితి జనరల్ అసెంబ్లీ 79వ సాధారణ చర్చను ఉద్దేశించి మాట్లాడిన బ్రిటన్ ప్రధాని కైర్ స్టార్మర్ యూఎన్‌సీసీ మరింత ప్రాతినిధ్య సంస్థగా మారాలన్నారు. ఇందులో భాగంగానే యూకే పలు దేశాలకు శాశ్వత సభ్యత్వం ఇవ్వాలని కోరుతోందని తెలిపారు. భారత్, బ్రెజిల్, జపాన్, జర్మనీ భద్రతా మండలిలో శాశ్వత సభ్య దేశాలుగా ఉండాలని కోరుకుంటున్నట్లు తెలిపింది. ఆఫ్రికన్ దేశాల ప్రాతినిధ్యం కూడా చూడాలని అనుకుంటున్నట్లు చెప్పారు. ఈ క్రమంలోనే భారత్ శాశ్వత సభ్యత్వానికి మద్దతు ఇస్తామని ప్రకటించారుఇక అంతకు ముంద ఐక్యరాజ్య సమితి భద్రతా మండలిలో భారత్‌కు శాశ్వత సభ్యత్వం గురించి ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమాన్యుయెల్ మాక్రన్ కూడా మాట్లాడారు. ఐక్యరాజ్య సమితి జనరల్ అసెంబ్లీలో మాట్లాడుతూ భద్రతా మండలిలో భారత్ శాశ్వత సభ్యదేశంగా ఉండేందుకు తాము మద్దతు ఇస్తామని తెలిపారు. భద్రతా మండలిని విస్తరించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఇందుకు ఫ్రాన్స్ అనుకూలంగా ఉందని తెలిపారు. ఆఫ్రికాలోని రెండు దేశాలతోపాటు జపాన్, జర్మనీ, ఇండియా, బ్రెజిల్‌కు భద్రతా మండలిలో శాశ్వత సభ్యత్వం కల్పించాల్సిన ఆవశ్యకతను నొక్కి చెప్పారు.ఇక గతవారం ఐక్యరాజ్య సమితి భద్రతా మండలిలో భారత్‌కు శాశ్వత సభ్యత్వానికి అమెరికా కూడా మద్దతు ప్రకటించింది. అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ ఈమేరకు భారత ప్రధాని నరేంద్రమోదీకి స్వయంగా హామీ ఇచ్చారు. మూడు రోజుల పర్యటనకు అమెరికా వెళ్లిన మోదీ.. బైడెన్‌తో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా స్పష్టమైన హామీ ఇచ్చారు.ఇదిలా ఉంటే.. భద్రతా మండలిలో శాశ్వత సభ్యత్వం ఉన్న మూడు కీలక దేశాలు అమెరికా, యూకే, ఫ్రాన్స్.. భారత్‌కు శాశ్వత సభ్యత్వం విషయంలో మద్దతు ఇవ్వడం శుభ పరిణామంగా చెప్పవచ్చు.ఐక్యరాజ్య సమితి భద్రతా మండలిలో శాశ్వత సభ్యత్వం కోసం భారత్ చేస్తున్న ప్రయత్నాలకు ప్రపంచవ్యాప్తంగా మద్దతు పెరుగుతోంది.భద్రతా మండలి ఐక్యరాజ్య సమితికి అనుబంధంగా ఏర్పడి దాదాపు 75 ఏళ్లు అవుతోంది.ప్రస్తుతం అమెరికా, రష్యా, చైనా, బ్రిటన్, ఫ్రాన్స్ మాత్రమే శాశ్వత సభ్యదేశాలుగా ఉన్నారు. మిగతా దేశాలు తాత్కాలిక సభ్యులుగా రొటేషన్ పద్ధతిలో మారుతుంటాయి.భారత్ అనేక సంవత్సరాలుగా శాశ్వత సభ్యత్వం కోసం పోరాడుతుండగా, ఐదు శాశ్వత దేశాల్లో నాలుగు దేశాలు మాత్రం భారత్‌కు మద్దతు ఇస్తున్నాయి. గతంలో ఫ్రాన్స్ ఒక్కటే మద్దతు ఇచ్చింది. అమెరికా, బ్రిటన్, చైనా వ్యతిరేకించాయి. ప్రస్తుతం భద్రతామండలిలో ఐదు శాశ్వత సభ్యదేశాలు, పది తాత్కాలిక సభ్య దేశాలు ఉన్నాయి. ఇవి రెండేళ్లకోసం ఎన్నుకోబడతాయి. శాశ్వత సభ్య దేశాలుగా రష్యా, అమెరికా, ఫ్రాన్స్, యూకే, చైనా ఉన్నాయి. ఐదు దేశాల్లో నాలుగు దేశాలు భారత్‌కు మద్దతుగా నిలిచాయి. ఇక శాశ్వత సభ్య దేశాలకు ఏదైనా ముఖ్యమైన తీర్మానాన్ని వీటో చేసే అధికారం ఉంది.ఐరాస భద్రతా మండలిలో ఇండియాకు శాశ్వత సభ్యత్వం కోసం చాలా సంవత్సరాలుగా ప్రయత్నాలు జరుగుతున్నాయి. కానీ ఆ ప్రతిపాదన వచ్చిన ప్రతీసారి చైనా వీటో చేస్తుంది. దీంతో ఇండియాకు శాశ్వత సభ్యత్వం లభించడం లేదు. అయితే ఈ సంవత్సరం శాశ్వత సభ్యులుగా ఉన్న 5 దేశాలలో మూడు దేశాలు.. అమెరికా, ఫ్రాన్స్, యుకె ఇండియాకు శాశ్వత సభ్యత్వం కోసం మద్దుతు తెలిపాయి. యుకె ప్రధాని కంటే ముందు అమెరికా, ఫ్రాన్స్ దేశాల ప్రెసిడెంట్లు జో బైడెన్, ఎమానుయెల్ మాక్రాన్ కూడా ఇండియాకు శాశ్వత సభ్యత్వం ఇవ్వాలని అన్నారు. యుకె ప్రధాని కంటే ఒక్కరోజు ముందు ఫ్రాన్స్ అధ్యక్షుడు ఎమానెయెల్ మాక్రాన్ ఐరాస భద్రతా మండలిలో భారత్ కు సభ్యత్వం కల్పించాలని గట్టిగా వాదించారు. ఆయన బుధవారం సమావేశాల్లో మాట్లాడుతూ.. "భద్రతా మండలిలో అడ్డంకులు ఉన్నంత కాలం మనం ముందుకు సాగలేం. ఐకరాజ్య సమితిని సమర్థవంతంగా చేయాలంటే ముందు భద్రతా మండలి మరిన్ని దేశాలకు ప్రాతినిధ్యం కల్పించాలి. ఫ్రాన్స్ ఇదే చెబుతోంది. జర్మనీ, జపాన్, ఇండియా, బ్రెజిల్ దేశాలు, ఆఫ్రికా ఖండం నుంచి రెండు దేశాలకు భద్రతా మండలిలో శాశ్వత సభ్యత్వం కల్పించాలి." అని మాక్రాన్ అన్నారు.అంతకుముందు భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అమెరికాలో క్వాడ్ దేశాల సమావేశాలకు వెళ్లినప్పుడు ప్రెసిడెంట్ జో బైడెన్ కూడా ఇదే మాట అన్నారు. ప్రపంచవ్యాప్తంగా సమస్యలు వస్తే.. వాటిని పరిష్కరించేందుకు ఇండియా ఎప్పుడూ ముందు ఉంటుంది. కరోనా సమయంలో ఇతర దేశాలకు భారత్ అందించిన సాయాన్ని ఆయన గుర్తుచేస్తూ.. భారతదేశానికి ఐరాస భద్రతా మండలిలో శాశ్వత సభ్యత్వం కల్పించే అవసరం ఉందన్నారు. భారత్‌కు ఎల్లప్పుడూ అమెరికా అండగా ఉంటుందని తెలిపారు.

# నేపాల్ దేశంలో వరదలు.. కొట్టుకుపోయాయి వేలాది ఇళ్లు.. 50 మంది మృతి

- మొదటి పేజీ తరువాయి

ప్రకటించినా.. ఆ సంఖ్య ఇంకా చాలా ఉండొచ్చని భావిస్తున్నారు. 5 వేల మంది సిబ్బందితో పాటు హెలికాప్టర్లతో రెస్క్యూ ఆపరేషన్ కొనసాగుతుంది. నేపాల్ దేశంలోని ఖాట్మాండ్, లలిత్ పూర్, భక్తపూర్, కవ్రే, సింధుపాల్ చౌక్, పంచతార్, ధనకూట, సింధులి, జూపా, ధాడింగ్ వంటి ప్రాంతాలను వరదలు ముంచెత్తాయి. మొత్తం 44 జిల్లాల్లో వరదలు వచ్చాయి. కొండ చరియలు విరిగిపడ్డాయి. 39 జిల్లాల మధ్య రోడ్లు తెగిపోయాయి. రాకపోకలు బంద్ అయ్యాయి. ఇప్పటికే 13 వందల కాంక్రీట్ ఇళ్లు కొట్టుకుపోయినట్లు అధికారికంగా ప్రకటించగా.. మరికొన్ని వేల సంఖ్యలో ఇల్లు నేలమట్టం అయినట్లు వార్తలు వస్తున్నాయి.
నేపాల్ దేశంలోని మొత్తం 77 జిల్లాల్లో.. 56 జిల్లాలు భారీ వర్షాలు, వరదలకు ఎఫెక్ట్ అయ్యాయి. దేశవ్యాప్తంగా విమాన సర్వీసులు రద్దు చేశారు. రైళ్లు, బస్సు రాకపోకలతోపాటు రవాణా వ్యవస్థ స్తంభించింది. లక్షల మందిని పునరావాస కేంద్రాలకు తరలించారు అధికారులు. కమ్యునికేషన్ వ్యవస్థ దెబ్బతిన్నది. సెప్టెంబర్ 26వ తేదీన మొదలైన వర్షాలు.. రెండు రోజులు కుండపోతగా పడ్డాయి. దీంతో నదులు అన్నీ పొంగిపొర్లుతున్నాయి. కొండ ప్రాంతాల్లోని ఇల్లు బురదలో కూరుకుపోయాయి. అక్కడి వారిని రక్షించేందుకు హెలికాప్టర్లను ఉపయోగిస్తున్నారు అధికారులు.

# నేనడుగుతున్నా.. బొట్టు పెట్టుకుని టోపీ లేకుండా నమాజ్ చేయనిస్తారా..?

- మొదటి పేజీ తరువాయి

ప్రవేశిస్తే డిక్లరేషన్ ఇచ్చిన ఉదంతాలెన్నో ఉన్నాయ్.. తిరుమల వెళ్లేందుకు జగన్ కూడా డిక్లరేషన్ ఇస్తే తప్పేముందని ప్రశ్నించారు. డిక్లరేషన్‌పై జగన్ మాట్లాడిన తీరు హిందుత్వంపై దాడి చేసినట్లుగా ఉందని మండిపడ్డారు. దళితులను తిరుమలలో అన్యాయం జరుగుతోందని చెప్పడం సిగ్గు చేటని.. దళితులే అసలైన హిందూ ధర్మ రక్షకులని బండి సంజయ్ అన్నారు. దళితులపై లేనిపోని ప్రేమ ఒలకబోస్తూ క్రిస్టియన్లుగా మార్చే కుట్ర జరుగుతోందని సంచలన ఆరోపణలు చేశారు. జగన్ పాలనలో ఎంత మంది దళితులకు తిరుమలలో అన్యాయం జరిగిందో చెప్పాలని డిమాండ్ చేశారు. తిరుమల డిక్లరేషన్ పైన బండి హాట్ కామెంట్స్ చేశారు. "నేనడుగుతున్నా అన్యమతస్తులు తిరుమల వస్తే డిక్లరేషన్ ఇవ్వాలనే నిబంధనలు ఎప్పటి నుండో ఉందని.. ఇది కొత్తగా పెట్టిన నిబంధన కాదని గుర్తు చేశారు. అలాంటప్పుడు క్రిస్టియన్ అయిన జగన్ తిరుమలకు వెళుతున్నప్పుడు డిక్లరేషన్ ఇస్తే వచ్చే ఇబ్బంది ఏమిటని ప్రశ్నించారు. గతంలో పూరి ఆలయానికి వెళితే ఇందిరాగాంధీ పార్శి మతస్తుడిని పెళ్లి చేసుకుందని రానివ్వలేదు. నేపాల్ పశుపతినాథ్ ఆలయానికి వెళ్ళిన సోనియాగాంధీ క్రిస్టియన్ కాబట్టి రానివ్వలేదని అంత మాత్రాన దాడి జరిగినట్లా అని నిలదీశారు.
"నేనడుగుతున్నా.. బొట్టు పెట్టుకుని టోపీ లేకుండా నమాజ్ చేయబోమని మక్కా మసీదుకు హిందువులు వెళితే అనుమతిస్తారా..? ప్రార్థనలు చేయకుండా వాటికన్ సిటీ, జెరూసలెంకు హిందువులు వెళతానంటే ఒప్పుకుంటారా..? మరీ తిరుమల విషయంలోనే ఎందుకింత రాద్ధాంతం చేస్తున్నారు" అని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ తీరును చూస్తుంటే టీటీడీ లడ్డూ ప్రసాదంలోనూ కల్తీ చేసినట్లు అనిపిస్తోందని.. ఇది ముమ్మాటికీ హిందుత్వంపై జరుగుతున్న దాడిలో భాగమేనని.. దీనిని అడ్డుకోవాల్సిన అవసరం ప్రతి ఒక్క హిందువుపై ఉందని కీలక వ్యాఖ్యలు చేశారు.

# జమ్ము కశ్మీర్ ప్రజలు బీజేపీ ప్రభుత్వాన్ని కోరుకుంటున్నారు

- మొదటి పేజీ తరువాయి

అనంతరం పోలింగ్ సరళిని పరిశీలిస్తే మొదటిసారి బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి రావడం ఖాయంగా కనిపిస్తోందన్నారు. కాంగ్రెస్, దాని భాగస్వామ్య పార్టీ నేషనల్ కాన్ఫరెన్స్, మెహబూబా ముఫ్తీ సారథ్యంలోని పీడీపీ అవినీతిని, ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్నాయని ఆరోపించారు.రెండు విడతల్లో ప్రజలు భారీగా తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని తెలిపారు. బీజేపీ గెలుపు తథ్యంగా కనిపిస్తోందన్నారు. ప్రజల అభిమతంతో తొలిసారి జమ్ముకశ్మీర్‌లో ప్రభుత్వం ఏర్పడనుందన్నారు. బీజేపీని అధికారంలోకి తీసుకువచ్చే మంచి అవకాశాన్ని వదులుకోవద్దని సూచించారు. జమ్ములో ఎన్నో ప్రసిద్ధ ఆలయాలు ఉన్నాయన్నారు. ప్రజా సమస్యలను పరిష్కరించడానికి బీజేపీ కృషి చేస్తుందన్నారు.జమ్ముకశ్మీర్‌లోని కాంగ్రెస్, నేషనల్ కాన్ఫరెన్స్, పీడీపీ పార్టీల కుటుంబ పాలనతో ప్రజలు విసిగిపోయారన్నారు. ఇప్పుడు ప్రజలు శాంతిని కోరుకుంటున్నారన్నారు. అవినీతి, ఉద్యోగాల్లో వివక్ష తిరిగి చోటుచేసుకోరాదని, వేర్పాటువాదం, రక్తపాతానికి ఇంకెంతమాత్రం చోటులేదని ప్రజలు భావిస్తున్నారన్నారు. సరిహద్దు ఉగ్రవాదంపై సర్జికల్ దాడులతో ప్రపంచానికి తాము స్పష్టమైన సందేశం ఇచ్చామన్నారు. ఇది సరికొత్త ఇండియా అని, ఉగ్రవాదాన్ని సహించేది లేదన్నారు. ఉగ్రవాదులు తెగబడితే వారెక్కడున్నా మోదీ వెతికి పట్టుకుంటారనే విషయం వారికి బాగా తెలుసునన్నారు. కాంగ్రెస్ పార్టీ మాత్రం సర్జికల్ దాడులకు ఆధారాలు చూపించాలని ఆర్మీని నిలదీస్తోందన్నారు.

# జగన్ నిజమైన భక్తుడు... ఆయన ఎప్పుడైనా తిరుమల వెళ్లగలడు

- మొదటి పేజీ తరువాయి

చేసినట్టు శ్రీవారిని మోసం చేయడం కుదరదని చంద్రబాబు తెలుసుకోవాలని పేర్కొన్నారు. "జగన్ తన తిరుమల పర్యటనపై నిన్న ప్రెస్ మీట్ పెట్టి స్పష్టంగా చెప్పారు. జగన్ చెప్పిన విషయాలను ఒప్పుకోకుండా చంద్రబాబు తప్పుల మీద తప్పులు చేస్తున్నారు. జగన్ తిరుమల రావడానికి భయపడుతున్నాడని, డిక్లరేషన్ ఇవ్వాల్సి వస్తుంది కాబట్టి రాకుండా తప్పించుకున్నాడని చంద్రబాబు మాట్లాడుతున్నారు. జగన్ భయపడేవాడే అయితే నిన్న ధైర్యంగా ఎలా ప్రెస్ మీట్ పెట్టారు? తన మతం మానవత్వం అని జగన్ స్పష్టంగా చెప్పారు. జగన్ బైబిల్ చదువుతారు... బయటికొచ్చి హిందువుల మనోభావాలను గౌరవిస్తారు, పూజలు చేస్తారు. మసీదులకు వెళ్లి ప్రార్థనలు చేస్తారు, సిక్కులను కూడా అదే విధంగా గౌరవిస్తారు. ఈ విషయాలను జగన్ స్పష్టంగా చెప్పారు. దేవుడంటే మీకు భయం, భక్తి లేదు. ఎవరైనా సరే దేవుడి దగ్గరకు వెళ్లేటప్పుడు ప్రశాంతమైన వాతావరణం ఉండాలని కోరుకుంటారు. ప్రశాంతమైన వాతావరణంలో దేవుడ్ని పూజించాలని భావిస్తారు. కానీ తిరుమల వస్తానని జగన్ ప్రకటించినప్పటి నుంచి బీజేపీలో కొందరు, జనసేన, టీడీపీ నేతలు ఎలా అలజడి సృష్టిస్తున్నారో ప్రజలు గమనిస్తున్నారు. అలిపిరి వద్ద అటాక్ చేస్తాం, అడ్డుకుంటాం అని చెప్పడం... వైసీపీ నేతలకు, కార్యకర్తలకు నోటీసులు ఇవ్వడం... జగన్ పర్యటనకు అనుమతి లేదు కాబట్టి ఎవరొచ్చినా అరెస్ట్ చేస్తాం అని భయభ్రాంతులకు గురిచేయడం అందరూ చూశారు. కుల రాజకీయాలు చేసి రాష్ట్రాన్ని భ్రష్టుపట్టించడమే కాకుండా, మత రాజకీయాలు కూడా చేస్తున్నారు. ఇలాంటి వాతావరణంలో ప్రశాంతంగా స్వామివారి దర్శనం చేసుకోలేం కాబట్టే జగన్ తన పర్యటన రద్దు చేసుకుని తన అభిప్రాయాలను మీడియా ద్వారా ప్రజలకు తెలియజేశారు. జగన్ తన పాలనలో ఐదేళ్లపాటు శ్రీవారికి పట్టువస్త్రాలు సమర్పించారు. కానీ, డిక్లరేషన్ పేరుతో కూటమి నేతలు నీచమైన రాజకీయాలు చేస్తున్నారు. జగన్ ను తిరుమల రాకుండా ఎవరు అడ్డుకున్నారంటూ మళ్లీ దిగజారుడు రాజకీయాలు చేస్తున్నారు. భగవంతుడితో పెట్టుకున్న చంద్రబాబూ... నీకు, నీతో పాటు ఆడిస్తే ఆడేవాళ్లకు భగవంతుడు గట్టిగా సమాధానం చెబుతాడు" అని రోజా పేర్కొన్నారు.

# హెజ్బొల్లా చీఫ్ హసన్ నస్రల్లాను చంపేశాం.. ఇజ్రాయెల్ ప్రకటన

**పెన్ పవర్ డెస్క్:** హెజ్బొల్లా మిలిటెంట్స్ గ్రూప్ చీఫ్ హసన్ నస్రల్లాను (64) బీరట్‌లో అంతమొందించినట్లు ఇజ్రాయెల్ సైన్యం శనివారం (సెప్టెంబర్ 28, 2024) ప్రకటించింది. శుక్రవారం రాత్రి నుంచి నస్రల్లాతో కమ్యూనికేషన్ నిలిచిపోయినట్లు హెజ్బొల్లా గ్రూప్‌తో సన్నిహితంగా ఉన్న విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. "హసన్ నస్రల్లా చనిపోయాడు" అని మిలిటరీ లెఫ్టినెంట్ కల్నల్ నదవ్ శోషాని తన 'ఎక్స్' ఖాతాలో పోస్ట్ చేశారు. అంతేకాదు.. ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్సెస్ 'ఎక్స్' ఖాతాలో కూడా నస్రల్లా చనిపోయినట్లు ఇజ్రాయెల్ అధికారికంగా ప్రకటన చేసింది. "హసన్ నస్రల్లా ఇకపై ఈ ప్రపంచాన్ని భయోత్పాతం సృష్టించలేడు" అని ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్సెస్ ఎక్స్ ఖాతాలో పోస్ట్ చేయడం గమనార్హం.ఉత్తర, దక్షిణ లెబనాన్‌లోని హెజ్బొల్లా మిలిటెంట్ గ్రూప్ స్థావరాలపై ఇజ్రాయెల్ వైమానిక దాడులు చేసిన సంగతి తెలిసిందే. దక్షిణ బీరట్‌లోని హెజ్బొల్లా స్థావరాలను రాత్రికి రాత్రే ఇజ్రాయెల్ జెట్స్ నేలమట్టం చేశాయి. ఇంతటితో అయిపోయిందనుకోకండి. ఈ సందేశం సాధారణంగానే అనిపించొచ్చు. కానీ.. ఇజ్రాయెల్ పౌరులను ఎవరైనా భయపెట్టాలని చూస్తే వాళ్లను చేరుకుని తుదముట్టించడం ఎలానో మాకు తెలుసు" అని ఇజ్రాయెల్ లెఫ్టినెంట్ జనరల్ హెర్జి హాలేవి ఒక ప్రకటనలో ఉగ్రవాదులను హెచ్చరించారు.ఇదిలా ఉండగా.. నస్రల్లా కూతురు జైనాబ్ నస్రల్లా కూడా దక్షిణ బీరట్‌పై ఇజ్రాయెల్ జరిపిన దాడుల్లో చనిపోయినట్టుగా ప్రచారం జరుగుతోంది. ఆమె చనిపోయినట్లుగా హెజ్బొల్లా గ్రూప్ కానీ లెబనీస్ మీడియా గానీ ధ్రువీకరించలేదు. 2006లో లెబనాన్‌పై ఇజ్రాయెల్ జరిపిన దాడుల్లో హసన్ నస్రల్లా చనిపోయినట్లుగా పుకార్లొచ్చాయి. కానీ.. ఇజ్రాయెల్ దాడుల నుంచి తప్పించుకుని నస్రల్లా అప్పట్లో సురక్షితంగా బయటపడ్డాడు. హెజ్బొల్లా గ్రూప్‌కు హసన్ నస్రల్లా సెక్రటరీ జనరల్‌గా ఉన్న 32 ఏళ్లలో ఎంతో మంది ఇజ్రాయెల్ సైనికులు, పౌరులను పొట్టనపెట్టుకున్నాడని ఇజ్రాయెల్ ఒక ప్రకటనలో పేర్కొంది. వేల కొద్దీ ఉగ్రవాద చర్యలకు ప్లాన్ చేసి నాయకత్వం వహించాడని తెలిపింది. ఇదిలా ఉండగా.. హెజ్బొల్లా గ్రూప్‌ను అంతమొందించడమే లక్ష్యంగా పెట్టుకుని లెబనాన్‌పై ఇజ్రాయెల్ చేస్తున్న దాడుల్లో 700 మందికి పైగా ప్రాణాలు కోల్పోయారు. 1, 18,000 మందికి పైగా నిరాశ్రయులుగా మిగిలిపోయారు.
ఇజ్రాయెల్, హెజ్బొల్లా మధ్య సంధి కుదిర్చేందుకు అమెరికా, ఫ్రాన్స్ తీవ్రంగా ప్రయత్నించాయి. దాడులకు విరామం ఇవ్వాలని కోరాయి. ఈ మేరకు మొత్తం 12 దేశాలు కాల్పుల విరమణకు
అంగీకరించాలని తీర్మానించాయి. అమెరికా అధ్యక్షుడు జో బైడెన్, ఫ్రాన్స్ ప్రెసిడెంట్ మాక్రన్ సంయుక్తంగా ప్రకటన విడుదల చేశారు. "సాధారణ పౌరుల భద్రత గురించి ఇజ్రాయెల్, లెబనాన్ ఆలోచించాలి. ఏడాది కాలంగా ఒకరిపై ఒకరు దాడులు చేసుకుంటున్నారు. వారం నుంచి దాడులు ముమ్మరం చేశారు. 21 రోజుల పాటు కాల్పుల విరమణ ఒప్పందాన్ని అమలు చేయండి. సాధారణ పౌరులంతా సురక్షిత ప్రాంతాలకు వెళ్లేందుకు టైమ్ ఇవ్వండి. దాడుల వల్ల పశ్చిమాసియాలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి"అని బైడెన్, మాక్రన్ కోరినా నెతన్యాహు పెడచెవిన పెట్టారు.

## ముగిసిన జానీ మాస్టర్ పోలీస్ కస్టడీ

- మొదటి పేజీ తరువాయి

ముగిసింది. అత్యాచార ఆరోపణలు, పోక్సో కేసులో జానీ మాస్టర్‌ను నార్సింగి పోలీసులు అరెస్ట్ చేశారు. జానీ మాస్టర్ కస్టడీకి రంగారెడ్డి జిల్లా కోర్టులో పోలీసులు పిటిషన్ దాఖలు చేశారు. కోర్టు నాలుగు రోజుల కస్టడీకి అనుమతించింది. జానీ మాస్టర్‌ను బుధవారం నుంచి శనివారం వరకు నార్సింగి పోలీసులు విచారించారు. ఈరోజు విచారణ ముగిసిన అనంతరం అతనిని పోలీస్ స్టేషన్ నుంచి ఉప్పరపల్లి కోర్టుకు తరలించారు. విచారణ అనంతరం కోర్టు అతనికి అక్టోబర్ 3వ తేదీ వరకు రిమాండ్ విధించింది. అనంతరం పోలీసులు అతనిని చంచల్‌గూడ జైలుకు తరలించారు. జానీ మాస్టర్ తనపై అత్యాచారానికి పాల్పడ్డాడంటూ ఓ అసిస్టెంట్ మహిళా కొరియోగ్రాఫర్ ఫిర్యాదు చేయడంతో పోలీసులు కేసు నమోదు చేసి, అరెస్ట్ చేశారు.

## డిక్లరేషన్ ఇవ్వడానికి జగన్ కు వచ్చిన ఇబ్బంది ఏంటో తెలియడంలేదు

- మొదటి పేజీ తరువాయి

జగన్ తప్పుబట్టడం పట్ల అనిత మండిపడ్డారు. గతంలో ఆయన దగ్గర పనిచేసిన పోలీసులే సిట్‌లో ఉన్నారని గుర్తుచేశారు. తప్పు చేయకపోతే విజిలెన్స్ రిపోర్టుపై కోర్టుకు ఎందుకు వెళ్లారని ఆమె నిలదీశారు.వైసీపీ అధినేతకు తిరుమల వెళ్లే ఇష్టంలేకే ఇలా అర్థాంతరంగా పర్యటన రద్దు చేసుకున్నారని మంత్రి ఆరోపించారు. టాపిక్ డైవర్షన్ కోసమే నోటీసుల గురించి మాట్లాడారని అన్నారు. జగన్ ఎప్పుడైనా తిరుమల లడ్డూ తిన్నారా? అని మంత్రి అనిత ప్రశ్నించారు. దేవుడి అక్షింతలు వేసిన వెంటనే దులుపుకున్న వ్యక్తి జగన్ అని, వాళ్లు ప్రసాదాన్ని కూడా టిష్యూ పేపర్‌లో పెట్టి పక్కన పడేసే వ్యక్తులు అని విమర్శించారు.డిక్లరేషన్ ఇచ్చి ఆయంలోకి వెళ్లడానికి జగన్‌కు వచ్చిన ఇబ్బంది ఏంటో తెలియడం లేదని మంత్రి అనిత అన్నారు. హైందవ సాంప్రదాయాలను ఆయన ఎందుకు గౌరవించడం లేదని మండిపడ్డారు. ఇక జగన్ ఇంతకుముందు ఏర్పాటు చేసిన పాలక మండలిలో ఒక్క దళితుడికి కూడా అవకాశం ఇవ్వలేదన్నారు. అలాంటి ఆయన ఇప్పుడు ఆలయంలో దళితుల ప్రవేశంపై మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. నేను హిందువును... నీ మతమేంటో ధైర్యంగా చెప్పగలవా? జగన్ అంటూ మంత్రి అనిత ప్రశ్నించారు.

## పవన్ కల్యాణ్ ను డిక్లరేషన్ అడుగుతారా.. టీటీడీకి వైసీపీ నేత ప్రశ్న

- మొదటి పేజీ తరువాయి

సోనియా గాంధీ డిక్లరేషన్ ఇచ్చే తిరుమలకు వచ్చారా..? అని అడిగారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి హోదాలో ఐదేళ్ల పాటు ప్రభుత్వం తరఫున శ్రీవారికి జగన్ పట్టువస్త్రాలు సమర్పించారని నారాయణస్వామి గుర్తుచేశారు. అప్పుడు జగన్ నుంచి టీటీడీ ఎలాంటి డిక్లరేషన్ అడగలేదన్నారు. ప్రధాని నరేంద్ర మోదీతో కలిసి శ్రీవారిని దర్శించుకున్నప్పుడూ జగన్ ను డిక్లరేషన్ అడగలేదన్నారు. అప్పుడు అడగని డిక్లరేషన్ ఇప్పుడు ఎందుకు అడుగుతున్నారని టీటీడీ అధికారులను నిలదీశారు. దీంతో తిరుమల లడ్డూ కల్తీ వివాదం మరో మలుపు తిరిగింది. తిరుమలకు వచ్చే హిందూయేతరులు తప్పనిసరిగా సమర్పించాల్సిన డిక్లరేషన్ చుట్టూ చర్చ జరుగుతోంది.

**పవన్ పై తీవ్ర ఆరోపణలు..**

పవన్ పై తాము నిందలు వేయడంలేదని నారాయణస్వామి వివరించారు. గతంలో పవన్ స్వయంగా చెప్పిన విషయాలనే తాము గుర్తుచేస్తున్నామని తెలిపారు. దేవుడు లేడని తన తండ్రి అనేవారంటూ పవన్ చాలాసార్లు చెప్పారన్నారు. తనకు కులం, మతం, పార్టీలు లేవని పవన్ చెప్పారన్నారు. హిందువులే రెచ్చగొట్టి గొడవలు చేస్తున్నారని కూడా పవన్ అన్నారని తెలిపారు. ప్రజాసేవ అంటే సినిమా కాదని, ఉదయం పూజలు చేసి సాయంత్రం షూటింగ్ కు వెళ్లడం సేవ కాదని నారాయణస్వామి అన్నారు.

## వెంకటరెడ్డి వెనుక వేల కోట్లు కొల్లగొట్టిన ఆ ఘనుడు ఎవరో అందరికీ తెలుసు

- మొదటి పేజీ తరువాయి

ప్రభుత్వ హయాంలో జరిగిన గనుల దోపిడీకి సంబంధించి వెంకటరెడ్డి వంటి తీగలే కాకుండా, పెద్ద డొంకలు కూడా కదలాలని పేర్కొన్నారు. ఆ పెద్ద డొంక ఏ ప్యాలెస్ లో ఉన్నా విచారణ జరపాలని స్పష్టంచేశారు. రూ.2,566 కోట్ల దోపిడీకి పాల్పడిన ఘనుడు వెంకటరెడ్డి అయితే, తెరవెనుక ఉండి అన్నీ తానై వేల కోట్లు కొల్లగొట్టిన ఆ ఘనాపాఠి ఎవరో రాష్ట్ర ప్రజలందరికీ తెలుసని షర్మిల వివరించారు. "ఐదేళ్లుగా రాష్ట్రంలో అడ్డగోలుగా సహజ సంపదను దోచుకుతిన్నారు. అస్మదీయ కంపెనీలకు మైనింగ్ కాంట్రాక్టులు ఇచ్చారు... నిబంధనలను బేఖాతరు చేసి వారు అనుకున్న కంపెనీకి టెండర్లు కట్టబెట్టారు. ఎన్జీటీ నిబంధనలను సైతం తుంగలో తొక్కారు. రాష్ట్ర ఖజానాకు రావాల్సిన నిధులను సొంత ఖజానాకు తరలించారు. గత ప్రభుత్వ హయాంలో జరిగిన మైనింగ్ స్కాంపై ఏసీబీతో విచారణతో పాటు, సమగ్ర దర్యాప్తు జరిపించాలి. చిన్న చేపలను ఆడించి సొమ్ము చేసుకున్న పెద్ద తిమింగలాన్ని పట్టుకొనేలా దర్యాప్తు జరగాలని కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం. సహజ వనరులపై దోపిడీపై సీబీఐ విచారణ కోరండి" అంటూ షర్మిల ట్వీట్ చేశారు.

# డ్రిప్పు కొరకు దరఖాస్తు చేసుకున్న

# రైతులు నగదు ఎవరికి ఇవ్వకండి

**యుపిఐ యాప్ ద్వారానే నగదు చెల్లించండి**

**రైతులు నష్టపోయిన నగదును కంపెనీల ద్వారా చెల్లించే విధంగా చర్యలు తీసుకుంటాం**

**ప్రకాశం జిల్లా ఏపీఎంఐపి ప్రాజెక్ట్ డైరెక్టర్ పివి**



**బెస్తవారిపేట, పెన్ పవర్ సెప్టెంబర్ 28:** ప్రకాశం జిల్లాలోని రైతులు డ్రిప్పు మరియు స్పింక్లర్స్ కొరకు దరఖాస్తు చేసుకున్నటువంటి వారు ఎవరు సంబంధిత కంపెనీ యాజమాన్యానికి గాని సిబ్బందికి గాని నగదు రూపేనా డబ్బులు ఇవ్వరాదని ప్రకాశం జిల్లా ఏపీఎంఐపి ప్రాజెక్టు డైరెక్టర్ పివి రమణ తెలిపారు. శుక్రవారం పెన్ పవర్ జిల్లా టాబ్లెట్ పేపర్లో "బేస్తవారిపేట మండలంలో డ్రిప్పు పేరుతో రైతులను మోసం చేసి మూడు లక్షలు వసూలు చేసిన యువకుడు" అనే వార్త ప్రచురితం అయ్యింది. అందుకు స్పందించిన జిల్లా ప్రాజెక్ట్ డైరెక్టర్ పి వి రమణ పెన్ పవర్ విలేకరితో మాట్లాడుతూ గతంలో కొందరు వ్యక్తులు డ్రిప్ పేరుతో డబ్బులు వసూలు చేసి కంపెనీలకు చెల్లించకుండా వాడుకున్నట్లు తమ దృష్టికి వచ్చిందని అలాంటి కంపెనీలను బ్లాక్ లిస్టులో పెట్టామన్నారు. ప్రస్తుతం జిల్లాలో రైతులకు డ్రిప్పు మరియు స్పిన్లర్ పైపులు అందించేందుకు ఏపీఎంఐపీ ద్వారా 90 శాతం సబ్సిడీతోదాదాపు 30 కంపెనీలు అందుబాటులో ఉన్నాయని రైతులు దరఖాస్తు లు చేసుకున్న వెంటనే రైతులకు ఏ కంపెనీ కావాలో ఆ కంపెనీవారు రైతుల వద్దకు వచ్చి సంబంధిత ఎస్టిమేషన్ వేసిన తర్వాత రైతు చెల్లించాల్సిన అమౌంట్ సెల్లుకు మెసేజ్ వస్తుందన్నారు. ఆ మెసేజ్ వచ్చిన నగదును తో పాటు యాప్ లింకు రైతు సెల్ కు వస్తుందని ఆ యాప్ ద్వారానే నగదు చెల్లించాలన్నారు. యూపీఐ యాప్ ద్వారా నగదు చెల్లించడం వెంటనే సంబంధిత చెల్లింపుల రిసిప్టును సంబంధిత కంపెనీలకు ఫార్వర్డ్ చేయాలని వారు వెంటనే రైతు యొక్క దరఖాస్తును తమ కార్యాలయంలో అందజేస్తారన్నారు. బెస్తవారిపేట మండలంలో డ్రిప్ పేరుతో రైతుల వద్ద నగదు తీసుకున్న వ్యక్తి ఏ కంపెనీకి చెందిన వారో తెలుసుకొని ఆ కంపెనీ ద్వారా డబ్బులు చెల్లించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లా లోని సచివాలయాలలో విధులు నిర్వహిస్తున్న టువంటివి కొందరు వి ఏ ఎ మరియు వి హెచ్ ఏలు డ్రిప్పు కంపెనీ వారిని ఇబ్బందులకు గురి చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని అలాంటి వారిపై తాము దృష్టి సారిస్తున్నట్లు పేర్కొన్నారు. విఏఏలు, వీహెచ్ఎలు తమ విధులు సక్రమంగా నిర్వహించుకోవాలనీ అలా లేని పక్షంలో అలాంటి వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లాలో ఇప్పటివరకు దాదాపు డ్రిప్పు మరియు స్పిన్లర్లు ల కు 800 హెక్టార్లకు అనుమతులు మంజూరు చేసినట్లు తెలిపారు. ఆయా రైతులకు ఆయా కంపెనీల వారు త్వరలో మెటీరియల్ సరఫరా చేస్తారని ప్రాజెక్టు డైరెక్టర్ పివి రమణ పేర్కొన్నారు.

PRESS పెన్ పవర్ ఎఫెక్ట్ AP&TS

10 YEAR ANNIVERSARY 2014 - 2024 పెన్ పవర్ గుంటూరు పల్నాడు తిరుపతి బాపట్ల । ప్రకాశం । నెల్లూరు

# 1వ తేదీ ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ



**బ్యూరో పెన్ పవర్, ప్రకాశం సెప్టెంబర్ 28** వచ్చే నెల 1వ తేదీన ఉదయం 5 గంటల నుంచే ఎన్.టి.ఆర్. భరోసా పెన్షన్ల పంపిణీ ప్రక్రియ ప్రారంభించాలని జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా స్పష్టం చేశారు. పెన్షన్ల పంపిణీపై శనివారం ప్రకాశం భవనం నుంచి డి.ఎల్.డి.ఓ.లు, అన్ని మండలాల ఎం.పి.డి.ఓ.లు, మండల స్పెషల్ ఆఫీసర్లతో ఆమె వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. అక్టోబరు 2వ తేదీ మహాత్మా గాంధీజీ జయంతి అయినందున ప్రభుత్వ సెలవు దినము కావున 1వతేదీనే పెన్షన్ల పంపిణీ పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో 2, 88,144 పెన్షనర్లు ఉన్నందున వీరికోసం రూ.122.64 కోట్లను ఈ నెల 30వ తేదీనే బ్యాంకుల నుండి విత్ డ్రా చేసుకోవాలని ఆమె చెప్పారు. పెన్షన్ల పంపిణీ ప్రక్రియను పర్యవేక్షించడానికి ఎం.పి.డి.ఓ.ల కార్యాలయాలలో కంట్రోల్ రూము ఏర్పాటు చేసుకోవాలని కలెక్టర్ స్పష్టం చేశారు. స్వర్ణాంధ్ర - 2047 పై ప్రభుత్వం దృష్టి సారించినందున ఏయే రంగాలకు ప్రాధాన్యం ఇవ్వాలో ప్రజల నుంచి ప్రభుత్వం అభిప్రాయాలు తీసుకుంటున్నందున ఆది, సోమవారాలలో ఈ సర్వే విస్తృత స్థాయిలో చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. మండల స్థాయి అధికారులు తమ పరిధిలోని ఉద్యోగులందరూ కచ్చితంగా తమ అభిప్రాయాలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లేలా చూడాలన్నారు. అలాగే ప్రతి సచివాలయ ఉద్యోగితో కనీసం 100 మందిని సర్వే చేయించాలని అధికారులకు కలెక్టర్ దిశా నిర్దేశం చేశారు. ఈ సమావేశంలో డి.ఆర్.డి.ఏ. పి.డి. వసుంధర, జడ్.పి. సి.ఈ.ఓ. బి. చిరంజీవి, ఎల్.డి.ఎం.డి.రమేష్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

# గుడ్లూరు హైస్కూలులో త్రాగునీటి కోసం

# విద్యార్థులు విలవిల

**పాఠశాలలో 460 పైనే విద్యార్థులు.**

**3వ తరగతి నుండి ఇంటర్ వరకు విద్యాబోధన.**







**గుడ్లూరు, పెన్ పవర్, సెప్టెంబర్ 28:** మండల కేంద్రమైన గుడ్లూరలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు త్రాగునీరు లేక విలవిల లాడుతున్నారు. ప్రభుత్వం పాఠశాలల అభివృద్ధికి నిధులు వెచ్చిస్తున్నా, దాతల సహాయసహకారాలు అందిస్తున్నా విద్యార్థులకు త్రాగునీటి కష్టాలు వీడడం లేదు అనడానికి మండల కేంద్రంలో ఉన్న ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రత్యక్ష సాక్ష్యంగా కనిపిస్తుంది. ఇక్కడ మూడవ తరగతి నుండి ఇంటర్ మీడియట్ వరకు సుమారు 460 పైనే విద్యార్థినీ, విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు. స్థానిక విద్యార్థులే కాకుండా సమీప గ్రామాల నుండి కూడా పిల్లలు ఈ హైస్కూల్ కు వస్తుంటారు. గత నాలుగు రోజుల నుండి త్రాగునీరు పాఠశాలలో లేకపోవడంతో విద్యార్థులు రోడ్డు దాటి సమీపంలో ఉన్న బ్యాంకు వద్దకు మరియు పలు దుకాణాల వద్దకు వెళ్లి నీరుత్రాగి దాహం తీర్చుకుంటున్నారు. ముఖ్యంగా మధ్యాహ్నం భోజనం సమయంలో మంచినీరు లేకపోవడం విద్యార్థులకు తీవ్ర ఇబ్బందిగా మారినది. హైస్కూలులో త్రాగునీటికి అన్నీ వసతులు ఉన్నప్పటికీ చిన్నపాటి మోటార్ పనిచేయక మరమ్మత్తుకు గురికావడంతో ఈ సమస్య తలెత్తింది. సుమారు ఒక నెల నుండి మోటార్ రిపేరు చేయించడంలో ఎందుకనో పాఠశాల వారు నిర్లక్ష్యం వహిస్తూ పేద, మధ్యతరగతి విద్యార్థులతో ఆటలాడుకుంటున్నారు. కొన్ని రోజులపాటు ఓ దాత సాయంతో మంచినీరు క్యానులను బయట ప్లాంట్ నుండి తెప్పించి విద్యార్థులకు తాత్కాలికంగా త్రాగునీరు అందించారు. వారు కూడా వాటర్ క్యానులు ఆపివేయడంతో, గత నాలుగు రోజుల నుంచి విద్యార్థులు త్రాగునీటికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా పాఠశాల ప్రధానోపాధ్యాయులు, విద్యా కమిటీ చైర్మన్ దీనిపై దృష్టి పెట్టి విద్యార్థుల త్రాగునీటి సమస్యకు త్వరితగతిన పరిష్కారం చూపాలని విద్యార్థులు, వారి తల్లిదండ్రులు కోరుతున్నారు.

# ముఖ్యమంత్రి చంద్రబాబు

# చేసింది ఘోరపాపం

**ఏడు కోండలవాడు పాపత్ములను వదలడు,శిక్ష అనుభవించక తప్పదు**

**అవకాశవాద రాజకీయాల కోసం దేవుడిని వాడుకోవడం సబబు కాదు....తాటిపర్తి**

**స్టాఫ్ రిపోర్టర్ యర్రగొండపాలెం పెన్ పవర్ సెప్టంబర్ 28** సాక్షాత్తు ఓ రాష్ట్ర ముఖ్యమంత్రి అధికార దా హాంతో అవకాశవాద రాజకీయాలకోసం, కలియుగ దైవం వెంకటేశ్వర స్వామి సన్నిధిలో ఇచ్చే లడ్డుపైనే క్షుద్ర రాజకీయాలు చేయడం సిగ్గుచేటని, యావద్భార తదేశం ఈ ఘోర తప్పిద కుట్రను గమనిస్తుందని శాసనసభ్యులు తాటిపర్తి చంద్రశేఖర్ అన్నారు. సోమవారం పార్టి ఆదేశాలమేరకు ఆయన తిరుమ లలోని వెంకటేశ్వరస్వామిని దర్శించుకుని వెంకన్న స్వామిని వేడుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు రాష్ట్రంలో గతంలో ఎన్నడు చూడని విధంగా రాక్షస రాజ్యపాలన నడుస్తుందని,దైవ దర్శ నానికి వెళ్ళే పవిత్ర కార్యక్రమాన్ని కూడా అడ్డుకునే నీచ మనస్తత్వం ఉన్న వ్యక్తి ముఖ్యమంత్రిగా ఉండటం రాష్ట్ర ప్రజల దురదృష్టకరమని విమర్శించారు. తిరుమల పవిత్రత,వెంకన్న స్వామి వారి పవిత్ర విశిష్టతను,తిరుమల తిరుపతి దేవస్థానం పేరు ప్రఖ్యాతలను రాజకీయ లబ్దితో, జంతువుల కొవ్వుతొ లడ్డులను తయారు చేసినట్లుగా,ఆ కల్తి ప్రసాదాన్ని భక్తులు తిన్నట్లుగా ముఖ్యమంత్రి స్ధానంలో ఉన్న చంద్రబాబు అబద్దాల ప్రచారం చేయడం దుర్మార్గపు కుట్ర అని దుయ్యుపట్టారు. రాష్ట్రంలో ఓ ముఖ్యమంత్రి మత కల్లోలాలు చేయాలని కుట్రలు పన్నడం చూస్తుంటే రాబోయే రోజుల్లో ప్రజలు ఏ విధమైన ఇబ్బందులు పడతారో అర్ధమవుతుందని అన్నారు. చంద్రబాబు చేసిన ఈ ఘోర పాపానికి దేవుడే శిక్షిస్తాడని వెంకటేశ్వర స్వామి పేరిట పాప రాజకీయాలు చేసిన వారికి తప్పక శిక్షించాలని దేవుని వేడుకుంటున్నామని అన్నారు. మాజి ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ఏడుకొండల స్వామి సన్నిధికి చేరుకుని పూజలు నిర్వహించి పాపాత్ములను శిక్షించాలని వేడుకుంటున్నామని తెలిపారు.



## బంగారం పేరుతో కోటి యాబై లక్షలు మోసగించిన

# దేవరకొండ సుదీర్ పై చర్యలు తీసుకోవాలి

### బాధితురాలు కత్తుల వనజ ఆవేదన




**కావలి : పెన్ పవర్ న్యూస్ సెప్టెంబర్ 28** బంగారం తక్కువ రేటుకు ఇప్పిస్తానని కోటి యాభై లక్షల రూపాయలు తీసుకుని మోసగించిన దేవరకొండ సుదీర్ , అలియాస్ అజయ్ కుమార్ పై చర్యలు తీసుకొని న్యాయం చేయాలని బాధితరాలు కత్తుల వనజ తన ఆవేదంలో వ్యక్తం చేశారు. శనివారం పట్టణంలోని స్థానిక జర్నలిస్ట్ క్లబ్ నందు ఆమె మీడియా సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతూ 2012వ సంవత్సరంలో విజయవాడలో గౌరీ శంకర్ జ్యూవెలరీ పేరుతో బంగారు వ్యాపారం చేస్తున్న మమ్మల్ని తక్కువ రేటుకు బంగారం ఇస్తానని కోటి యాభై లక్షలు కావలికి చెందిన దేవరకొండ సుధీర్ తీసుకొని బంగారం ఇవ్వకుండా మోసగించారని ఆ తరువాత విజయవాడలో కేసు కూడా నమోదు చేసి ఎఫ్ ఐ ఆర్ చేయించామని తెలిపారు. అయితే ఎన్నిసార్లు అడిగినా డబ్బులు ఇవ్వకపోవడంతో అప్పటి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి న్యాయం చేస్తారని 2017 సంవత్సరంలో కలవడం జరిగిందన్నారు. ఆయన ఈ కేసు కు సంబంధించి వైసీపీ సీనియర్ నాయకులు ఏయంసీ మాజీ చైర్మన్ మన్నెమాల సుకుమార్ రెడ్డికి అప్పచెప్పారన్నారు. అనంతరం ఆయన డిఎస్పి కార్యాలయానికి మమ్మల్ని పిలిపించి ఆయన లోపలికి వెళ్లి వచ్చాక మమ్మల్ని అసభ్య పదజాలాలతో దూషించి వికలాంగుడైన మా భర్తను అనరాని మాటలతో దుర్భాషలాడి నాపై కూడా మిస్ బిహేవ్ చేశారని ఆమె ఆవేదన వ్యక్తం చేసింది. అనంతరం మేము తిరిగి విజయవాడకు వెళుతుండగా మా కారు వెనుక ఆయన మనుషులతో బెదిరించి మరొకసారి కావలికి వస్తే చంపేస్తామని బెదిరించారన్నారు. ఆ తర్వాత సుకుమార్ రెడ్డి అన్న మాటలకు నా భర్త రాజ రమేష్ మనోవేదనతో హార్ట్ టాక్ తో చనిపోయారన్నారు. అనంతరం ఏమి చేయలేక ఉండగా ఇప్పుడు కూటమి ప్రభుత్వం రావడంతో విజయవాడలోని జనసేన పార్టీ కార్యాలయంలో జనవాణి కార్యక్రమంలో నాకు జరిగిన అన్యాయాన్ని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కి తెలియజేయడం జరిగిందన్నారు. అనంతరం పవన్ కళ్యాణ్ ఆదేశాలతో కావలి జనసేన పార్టీ ఇంచార్జ్ అలహరి సుధాకర్ ను, కావలి ఎమ్మెల్యే దగ్గుమాటి వెంకటకృష్ణారెడ్డిని కలసి విషయం తెలియజేయడం జరిగిందన్నారు. అయితే దేవరకొండ సుధీర్ కు మన్నెమాల సుకుమార్ రెడ్డికి సంబంధం ఏంటో తెలియటం లేదన్నారు. నా డబ్బులు రాకపోవడానికి కారణం కుమార్ రెడ్డి అన్నారు. అలానే నా భర్త చావుకు కూడా ఆయనే కారణమని తెలియజేశారు. ఈ విషయం పై కావలి డిఎస్పీని కలవడానికి ప్రయత్నించగా ఆయన ఆఫీస్ లో లేరని బయట డ్యూటీ లో ఉన్నారని తెలిసిందన్నారు. మరలా కలిసి ఫిర్యాదు చేస్తామని తెలిపారు. కూటమి ప్రభుత్వంపై మాకు నమ్మకం ఉందని ఉన్నతాధికారులు నా కేసును పరిశీలించి నాకు న్యాయం చేయాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో ఆమె కుటుంబ సభ్యులు వెంకటేష్ పాల్గొన్నారు.

# నూకసాని బాలాజీని కలసిన దేశం నాయకులు




**పొదిలి, పెన్ పవర్ సెప్టెంబర్ 29**

రాష్ట్ర టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గా నియమితులైన డాక్టర్ నూకసాని బాలాజీని శనివారం నాడు మండల తెలుగుదేశం నాయకులు పలువురు మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు ఒంగోలు పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నూకసాని బాలాజీని కలసిన మండల దేశం నాయకులు శాలువా, పూలదండతో ఘనంగా సత్క రించి, తమ శుభాకాంక్షలు తెలియజేశారు నూకసాని బాలాజీని కలసిన వారిలో మాజీ జెడ్పిటిసి కాటూరి వెంకట నారాయణ బాబు, తెలుగుదేశం పార్టీ జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ రసూల్ మహమ్మద్, జిల్లా ప్రధాన కార్యదర్శి వై వెంకటేశ్వర రెడ్డి, మాజీ శివాలయం కమిటీ అధ్యక్షులు సామంతపూడి నాగేశ్వరరావు, టీఎన్ఎస్ఎఫ్ మాజీ అధ్యక్షులు ఎం వెంకటేశ్వర్లు, దేశం నాయకులు తానికొండ వెంకట్రావు, ముని శ్రీను, తలమల్ల వెంకట్రావు తదితరులు ఉన్నారు.

# పొదిలిలో అంగన్వాడి కార్యకర్తల పోషణ మాసోత్సవ ప్రదర్శన





**పొదిలి, పెన్ పవర్ సెప్టెంబర్ 29**

పొదిలిలో శనివారం నాడు అంగన్వాడి కార్యకర్తలు పోషణ మాసోత్సవ ప్రదర్శన జరిపారు పట్టణంలోని నేత పాలెం సెంటర్ లో అంగన్వాడి కార్యకర్తలు పోషణ మాసోత్సవ ర్యాలీ నిర్వహించారు ఈ సందర్భంగా బాలామృతం పట్ల ప్రదర్శన ద్వారా మహిళలకు అవగాహన కలిగించారు ఈ కార్యక్రమంలో పట్టణంలోని తూర్పు పాలెం, దాసరి వీధి, రథం సెంటర్, ఓబుల శెట్టి వారి వీధి సెంటర్లకు చెందిన అంగన్వాడి కార్యకర్తలు శోభారాణి, నాగమణి, అరుణ, పద్మ, షమ్మీ తదితరులు పాల్గొన్నారు.

# పొదిలి విద్యుత్ ఏడిగా హరిబాబు



**పొదిలి, పెన్ పవర్ సెప్టెంబర్ 29**

పొదిలి విద్యుత్ శాఖ అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ గా డి హరిబాబు నియమితులయ్యారు ఈ మేరకు ఆయన తన ఉద్యోగ బాధ్యతలను చేపట్టారు ఈ సందర్భంగా మండల తెలుగుదేశం నాయ పలువురు ఏడిఈ హరి బాబును శనివారం నాడు ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు అలాగే ఏ డి ఈ హరిబాబును పూలమాలతో సత్కరించి, తమ శుభాకాంక్షలు తెలియజేశారు ఏ డి ఈ హరిబాబును కలసిన వారిలో మండల తెలుగుదేశం నాయకులు మీగడ ఓబుల్ రెడ్డి, ముల్లా కుద్దూస్, ఎండి గౌస్ బాషా, ముల్లా గౌస్ తదితరునున్నారు.

# ప్రభుత్వ గృహాల లబ్ధిదారులు వెంటనే నిర్మాణాలు పూర్తి చేయాలి

### మండల హౌసింగ్ ఏఈ వెంకటరెడ్డి

**పొదిలి, పెన్ పవర్ సెప్టెంబర్ 29**

ప్రభుత్వ పక్కా గృహాలు మంజూరైన లబ్ధిదారు లు త్వరత గతిన తమ ఇండ్ల నిర్మాణాలను పూర్తి చేయాలని మండల గృహ నిర్మాణ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ వెంకటరెడ్డి కోరారు శనివారం నాడు పొదిలిలో మన ఇల్లు-మన గౌరవం లబ్ధిదారులకు అవగాహన సదస్సు జరిగింది ఈ సందర్భంగా మండల హౌసింగ్ ఏఈ వెంకటరెడ్డి మాట్లాడుతూ మంజూరు చేసిన గృహాల లబ్ధిదారులు ప్రభుత్వ పథకాన్ని సద్వినియోగపరుచుకోవాలన్నారు లబ్ధిదారులు గృహాల నిర్మాణ విషయంలో ఎటువంటి సమస్య లున్నా, ఎటువంటి ఇబ్బందులు ఎదురవుతున్న వాటిని తమ దృష్టికి తీసుకొని రావాలని ఏ ఈ వెంకటరెడ్డి సూచించారు ఈ కార్యక్రమంలో మునిసిపల్ కమిషనర్ పి శ్రీనివాసులు, శానిటరీ ఇన్స్పెక్టర్ మారుతి రావు, మండల దేశం నాయకులు ముల్లా కుద్దూస్, కాటూరి శ్రీను, ఎండి గౌస్ బాషా, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ముమ్మరంగా మురుగునీటి కాలువ పూడికతీత పనులు

### పరిసరాల పరిశుభ్రతకు ప్రజలు సహకరించండి -సర్పంచ్ పాలకీర్తి శంకర్

**గుడ్లూరు, పెన్ పవర్, సెప్టెంబర్ 28**

మండల కేంద్రమైన గుడ్లూరులో ప్రధాన రహదారికి ఇరువైపులా మురుగునీటి కాలువల్లో ముమ్మరంగా పూడికతీత పనులు చేపట్టారు. ఈ డ్రైనేజీ పూడికతీత పనులను స్థానిక సర్పంచ్ పాలకీర్తి శంకర్ తో పాటు టీడీపీ నాయకులు దగ్గర ఉండి పర్యవేక్షించారు. మురుగు కాలువలు అధ్వానంగా మారి, వ్యర్థాలు పేరుకుపోయి దిగువకు నీరు పారడం ఇబ్బందిగా మారడమే కాకుండా దుర్వాసన వెదజల్లుతూ ఉండటం, దానికి తోడు సైడు కాలువలో నీటి ప్రవాహం లేక చిన్నపాటి వానకే ఆ నీరు రోడ్లపై ప్రవహిస్తూ ఉండటం, మురుగునీరు నిల్వ ఉండి, దోమలు వ్యాప్తిచెంది సీజనల్ వ్యాధులు ప్రభలే అవకాశాలు వుండటంతో ముందు జాగ్రత్తగా పూడికతీత పనులకు శ్రీకారం చుట్టారు. మురికి కాలువపై అధికభాగం ఆక్రమణలకు గురై ఉండటంతో పూడికతీత పనులు కొంచెం నెమ్మదిగా జరుగుతున్నాయి. పారిశుద్ధ్య కార్మికులు దాదాపు మురికి కాలువ నుండి చెత్త వ్యర్థాలను, పూడికను తీస్తుండగా, వీలుకాని చోట జేసీబీ సహాయంతో పనులు చేయిస్తున్నారు. కాలువ నుండి తీసిన మురికిచెత్త అక్కడే వేయడం వలన దుర్వాసన వస్తున్నదని, ఆ మురికి



చెత్తను కాలువ పక్కనుండి తీసివేయాలని సమీప దుకానదారులు, గృహాలవారు కోరుతున్నారు. చెత్తా చెదారాలను, ప్లాస్టిక్ వ్యర్థాలను మురికి కాలువలో వేయకుండా పరిసరాల పరిశుభ్రతకు ప్రజలు సహకరించాలని సర్పంచ్ శంకర్ కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తో పాటు టీడీపీ నాయకులు దామా వెంకటేశ్వర్లు, రావూరి వేణు, పువ్వాడి శ్రీను, చెన్నారెడ్డి మహేష్, పాలకీర్తి బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు.



# భగత్ సింగ్ దేశభక్తిని విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలి

### భగత్ సింగ్ 117 వ జయంతి సభలో జవహర్ భారతి మాజీ ప్రిన్సిపల్ టీ పోతురాజు పిలుపు






**కావలి : పెన్ పవర్ న్యూస్ సెప్టెంబర్ 28**

షాహిద్ భగత్ సింగ్ 117 వ జయంతి సందర్భంగా పి.డి.ఎస్.యు ఆధ్వర్యంలో ఉదయగిరి రోడ్డులోని విశ్వదయ స్కూల్ వద్ద ఉన్న భగత్ సింగ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా జవహర్ భారతి మాజీ ప్రిన్సిపాల్ టీ పోతురాజు మాట్లాడుతూ భారత దేశ స్వాతంత్రం కోసం తమ ప్రాణాల సైతం లెక్కచేయక ఉరికంబాన్ని సైతం లెక్క చేయక చిరునవ్వుతో ముద్దాడిన భగత్ సింగ్ దేశభక్తిని నేటి తరం విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. దేశం కోసం పోరాడిన అల్లూరి, సుభాష్ చంద్రబోస్, ఆజాద్ చంద్రశేఖర ప్రసాద్, హర్షకులా ఖాన్, రాంప్రసాద్ బిస్మిల్లా వంటి అమరులను స్ఫూర్తిగా తీసుకోవాలని అన్నారు.పి డి ఎస్ యు రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు కరవది భాస్కర్ మాట్లాడుతూ పి డి ఎస్ యు ఏర్పడి ఈ 50 సంవత్సరాలు అవుతున్న తరుణంలో విద్యార్థి అమరవీరులను నేటి విద్యార్థి లోకానికి మరింతగా పరిచయం చేయాలని, వారి స్ఫూర్తిని విద్యార్థులకు అందించేలా కార్యక్రమాలు తీసుకున్నట్లు తెలిపారు. క్రికెట్ స్టార్లు సినిమా స్టార్లు యువతరానికి ఆదర్శం కాదని దేశభక్తితో పోరాడిన అమరుల జీవితాలే ఆదర్శం అని అన్నారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ రామ్ సెంటర్ కోఆర్డినేటర్ దొడ్ల మనోహర్ రెడ్డి, తాత్ రెడ్డి, మాలకొండ రెడ్డి, విజేత కాలేజీ ప్రిన్సిపల్ రహమతుల్లా, ఐ కేర్ స్వచ్ఛంద సంస్థ నాయకులు ఆ మంచి సుబ్బు, విద్యార్థి నాయకులు రసూల్, సురేష్, ప్రభు, హఫీజ్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా వాలీబాల్ టీంకు నిర్మలా కాన్వెంట్ విద్యార్థుల ఎంపిక



**పొదిలి, పెన్ పవర్ సెప్టెంబర్ 29**

పొదిలి పట్టణంలో నిర్మలా కాన్వెంట్ కు చెందిన విద్యార్థులు జిల్లా వాలీబాల్ జట్టుకు ఎంపికయ్యారు ఈనెల 25న మార్కాపురం లో జరిగిన నియోజకవర్గ స్థాయి స్కూల్ గేమ్స్ టోర్నమెంట్లో వాలీబాల్ పోటీల్లో పాల్గొన్న నిర్మలా కాన్వెంట్ కు చెందిన విద్యార్థులు తమ ప్రతిభను చాటి జిల్లా వాలీబాల్ టీంకు ఎంపికయ్యారు నిర్మలా కాన్వెంట్ కు చెందిన పి చరణ్, డి హర్షవర్ధన్, పి బ్రహ్మ చరణ్ లు అండర్ 17 విభాగంలో, అదేవిధంగా ఏ సాత్విక్, జీవన్, చందు లు అండర్ 14 విభాగంలో ఎంపికయ్యారు విద్యార్థు లు తమ క్రీడా నైపుణ్యాన్ని ప్రదర్శించి, జిల్లా వాలీ బాల్ జట్టుకు ఎంపిక అయ్యేవిధంగా కృషిచేసిన నిర్మలా కాన్వెంట్ వ్యాయామ ఉపాధ్యాయులు కె స్టీఫెన్ ను పాఠశాల కరస్పాండెంట్ సిస్టర్ రూబీ, ప్రధానోపాధ్యా యురాలు, ఉపాధ్యాయులు ప్రత్యేకంగా అభినందించారు.

# ఆపద్బాంధవ మధుకి మహానుభావ జాతీయ పురస్కారం



**కావలి, పెన్ పవర్ సెప్టెంబర్ 28**

కావలి పట్టణానికి చెందిన గ్రామీణ వైద్యులు, ఆపద్బాంధవ సేవ ట్రస్ట్ చైర్మన్ దామ మధుసూదన రావు కి శనివారం చిలకలూరిపేట లోని దత్త సాయి సన్నిధి యందు శ్రీ షిర్డీ సాయిబాబా 189 వ జన్మదినం సందర్భంగా జయ జయ సాయి ట్రస్ట్ చైర్మన్ పూసపాటి బాలాజీ ఆధ్వర్యంలో ముఖ్య అతిథి చిలకలూరిపేట శాసన సభ్యులు పత్తిపాటి పుల్లారావు సమక్షంలో శ్రీసాయి మహానుభావా జాతీయ ఉత్తమ సేవ పురస్కారం అందుకోవడం జరిగింది. ఈ సందర్భంగా అవార్డు గ్రహీత దామ మధుసూదన రావు మాట్లాడుతూ మహానుభావా అవార్డుకు నన్ను ఎంపిక చేసి న పూసపాటి బాలాజీ కి కృతజ్ఞతలు తెలిపారు.ఈ అవార్డు రావడానికి ముఖ్య కారణం నిరంతరం తాను ప్రతితోజు నిరుపేదలకు, మతిస్థిమితం లేనివారికి, నిరాశ్రయులకు అన్నదానం చేస్తున్నందుకు, మెడికల్ క్యాంపులు నిర్వహిస్తునందుకు వచ్చింది అని తెలిపారు.

# హెల్మెట్ లేని ప్రయాణం అత్యంత ప్రమాదకరమని బాపట్ల డిఎస్పి రామాంజనేయులు అన్నారు





**పెన్ పవర్ స్టాఫ్ రిపోర్టర్ బాపట్ల సెప్టెంబర్ 28**

పిట్టలవానిపాలెం మండలం భవనం వారి పాలెం గ్రామంలో పల్లెనిద్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సచివాలయంలో గ్రామస్తులతో మాట్లాడారు గ్రామంలో కూడలి ప్రాంతాలు ప్రవేశ ద్వారము తదితర ప్రాంతాల్లో సీసీ కెమెరాలను ప్రభుత్వం ఏర్పాటు చేయనుందని తెలిపారు ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా నడుచుకోవాలని సూచించారు ప్రధానంగా యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని తెలిపారు కొందరు తల్లిదండ్రులు పిల్లలకు ద్విచక్ర వాహనాలు కొనిపిస్తూ హెల్మెట్ లేకుండా ప్రయాణం చేయడం వల్ల ప్రమాదాలకు గురైన సంఘటనలు అనేకం ఉన్నాయని అయితే పిల్లలకు వాహనాలను నడిపే విధంగా ప్రోత్సహించవద్దని తల్లిదండ్రులకు తెలిపారు యువతకు 25 ఏళ్ల ప్రయాణం వచ్చేవరకు తల్లిదండ్రులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని తద్వారా వారి భవిష్యత్తు ఉన్నత స్థానానికి చేరుకుంటుందని తెలిపారు ఈ కార్యక్రమంలో బాపట్ల రూరల్ సీఐ వెంకటకృష్ణ చందోలు ఎస్సై ఆర్ స్వామి శ్రీనివాస్ తెలుగుదేశం పార్టీ క్లస్టర్ ఇంచార్జి మోదుగుల శంకర్ రెడ్డి గ్రామ పెద్దలు మద్దికర ధన గోవిందరెడ్డి దొంతి రెడ్డి విజయభాస్కర్ రెడ్డి మోదుగుల రామకోటిరెడ్డి దొంతి రెడ్డి మాధవరెడ్డి కలకోట చక్రధర్ రెడ్డి అన్నపురెడ్డి సుబ్బారెడ్డి తదితరులు ఉన్నారు.

# రేబిస్ వ్యాధి నివారణ పై అవగాహన పెంచుకోవాలి

### ప్రభుత్వ పశు వైద్యశాల సహాయ సంచాలకులు డాక్టర్ కామేశ్వరరావు



కావలి : పెన్ పవర్ న్యూస్ సెప్టెంబర్ 28

సమాజంలో పిచ్చికుక్క కాటు వలన కలుగు వ్యాధిపై అవగాహన పెంచుకోవాలని కావలి పశువైద్యశాల ఏడి డాక్టర్ కామేశ్వరరావు తెలిపారు. శనివారం కావలి పశు వైద్యశాల ఆవరణంలో నిర్వహించిన ప్రపంచ రేబిస్ దినోత్సవం సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేబిస్ వ్యాధి ప్రాణాంతకమైనదని ఇది పిచ్చి కుక్క కాటు వలన రేబిస్ వైరస్ కలిగిన జంతువులు కరవడం లేదా గాయాలపై నాకడం వలన వాటి లాలాజలం లో ఉండే రేబిస్ వైరస్ షోకి రేబిస్ వ్యాధి సంభవిస్తుందని తెలిపారు. ఈ వ్యాధి పిచ్చి కుక్క కరిచిన ప్రదేశాన్ని బట్టి రెండు వారాల నుండి ఎప్పుడైనా సోకవచ్చు అన్నారు.పిచ్చి కుక్క కరిచిన వెంటనే గాయాన్ని సబ్బుతో కడిగి వైద్యుని సంప్రదించాలన్నారు. తర్వాత యాంటీ రేబిస్ టీకాలు తప్పనిసరిగా వేయించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పశు వైద్యశాల అభివృద్ధి కమిటీ సభ్యులు వై మాలకొండ రెడ్డి, సిబ్బంది విజయకుమార్, కోటేశ్వరరావు, మరియు పెంపుడు జంతువుల యజమానులు పాల్గొన్నారు.

# తిరుపతి లడ్డులో ఎలాంటి కల్తీ జరగలేదు -పరిటాల

**వలేటివారిపాలెం పెన్ పవర్ సెప్టెంబర్ 28**

వైసీపీ నియోజకవర్గ ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్ పిలుపు మేరకు వలేటిరిపాలెం వైఎస్ఆర్సిపి మండల పార్టీ అధ్యక్షుడు పరిటాల వీరస్వామి ఆధ్వర్యంలో శనివారం శివాలయంలో కొబ్బరికాయ కొట్టి పూజలు నిర్వహించారు. తిరుపతి లడ్డు విషయంలో ఎలాంటి కల్తీ జరగలేదని తెలుగుదేశం పార్టీ వందరోజు పరిపాలనలో చెప్పిన వాగ్దానాలు నెరవేర్చలేక తిరుపతి లడ్డుని తెరపై తెచ్చారని ఆయన ఎద్దేవా చేశారు. చంద్రబాబు నాయుడుకి దేవుడు మంచి బుద్ధి ప్రసాదించి చెప్పిన ఎన్నిక వాగ్దానంలో చెప్పిన సూపర్ సిక్స్ పథకాలు అమలు చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో గుత్తా గోపి, పొట్టేల అంజయ్య ,గోళ్ళ సతీష్, ఇర్ల రామయ్య, గుత్తా ఆంజనేయులు, చప్పిడి రాధాకృష్ణ, పెయ్యల ఆంజనేయులు, నల్లగట్ల బ్రహ్మయ్య, ఓంకారం, పందిళ్ళ హరికృష్ణ,హరిబాబు కూచిపూడి రజిని, దుద్దకూర్ అనిల్ ,చల్లా బాలాజీ,పరంధామయ్య, కూచిపూడి బ్రహ్మయ్య, దాసరి శ్రీకాంత్ ,పిన్ని అంజయ్య, సిపి నాపి మల్లికార్జున, తదితరులు పాల్గొన్నారు.



# షెడ్యూల్ తెగల సమస్యలను పరిష్కరిస్తా







**బ్యూరో పెన్ పవర్, ప్రకాశం సెప్టెంబర్ 28:**
జాతీయ షెడ్యూల్డ్ తెగల కమీషన్ సభ్యులు జాతోతు హుస్సేన్ ప్రకాశం జిల్లా పర్యటనలో భాగంగా శనివారం ఒంగోలు నగర పరిధిలోని కొప్పోలు, చింతల గ్రామాల మధ్య గల నక్కల కాలనీని సందర్శించి నివాసం ఉంటున్న నక్కలవాసులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా , మాకు 2008 సంవత్సరంలో 55 కుటుంబాలకు పట్టాలు ఇవ్వడం జరిగిందే కానీ మాకు పక్కా ఇళ్లు నిర్మించి ఇవ్వలేదని, మేము షెడ్లు వేసుకొని జీవనం సాగిస్తుంటే, కొద్ది పాటి వర్షం కురిసినా మా నివాసాలకు 4,5 అడుగుల మేర వర్షం నీరు వచ్చి చేరడంతో మేము ఈ ప్రాంతంలో జీవనం సాగించడం కష్టంగా ఉండి ఒంగోలు నగరంలో వీధుల వెంబడి మా జీవనం సాగిస్తున్నామని, వర్షం నీరు రాకుండా రివిట్మెంట్ కట్టి భూమి లేవలింగ్ చేసి మాకు పక్కా ఇళ్లు నిర్మించి ఇవ్వాలని నక్కల వాసులు కమీషన్ సభ్యులు దృష్టికి తీసుకురావడం రావడం జరిగింది. అలాగే మాకు వితంతు పెన్షన్లు, వృద్ధాప్య పింఛన్లు మంజూరు చేయాలని కోరారు. ఈ సందర్భంగా కమీషన్ సభ్యులు జాతోతు హుస్సేన్ స్పందిస్తూ, ఎన్ని కుటుంబాలు వున్నాయి, వారికి రావల్సిన సంక్షేమ పథకాలు, వారు కోరుతున్న అభ్యర్థనలు, వారు ఎదుర్కొంటున్న సమస్యలపై పూర్తి స్థాయిలో నివేదిక తయారు చేసి రెండు రోజుల్లో సమర్పించాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా సభ్యులు జాతోతు హుస్సేన్ మాట్లాడుతూ, మీరుకూడా మీ జీవన శైలి మార్చుకోవడంతో పాటు మీ పిల్లలను స్కూల్ కు పంపాలని, కష్టించి పనిచేసేలా మారాలని, మీరు పని చేస్తామని ముందుకు వస్తే ఒంగోలు పురపాలక సంఘం పరిధిలో పారిశుద్ధ్య కార్మికులుగా పని కల్పించేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని నక్కల వాసులకు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గిరిజన, ఆదివాసీ బిడ్డలకు న్యాయం చేయాలన్న లక్ష్యంతో జాతీయ షెడ్యూల్డ్ తెగల కమీషన్ పనిచేస్తున్నదని, ఈ నక్కల వాసుల సమస్యలను తెలుసుకోవడం కోసం ఈ రోజు ఇక్కడకు రావడం జరిగిందన్నారు. 55 కుటుంబాలకు పట్టాలు ఇవ్వడం జరిగిందే కానీ, వారికి పక్కా ఇళ్లు నిర్మించి ఇవ్వలేదని, అలాగే సుమారు 20 మంది పిల్లలు ఉన్నారని, వీరు బడికి వెళ్ళకుండా వున్నారని, మాకు వితంతు, వృద్ధాప్య పింఛన్లు ఇవ్వలేదని వీరు తెల్పడం జరిగిందని, వీరి సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు ఆర్డిఓ సుబ్బారెడ్డి, ఒంగోలు మున్సిపల్ కమిషనర్ వేంకటేశ్వర రావు, జిల్లా ట్రైబల్ వెల్ఫేర్ అధికారి జగన్నాథ రావు, ఒంగోలు, కొత్త పట్నం తహసీల్దార్లు, గిరిజన సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రొఫెసర్లుగా పదోన్నతి పొందిన ఏ.కే.యూ.సహా ఆచార్యులు

### అభినందనలు తెలిపిన వి.సి, రిజిస్ట్రార్ తదితరులు



**బ్యూరో పెన్ పవర్, ప్రకాశం సెప్టెంబర్ 28:**
స్థానిక ఆంధ్ర కేసరి యూనివర్శిటీలో అసోసియేట్ ప్రొఫెసర్లుగా పని చేస్తున్న ఇద్దరు సహా ఆచార్యులకు ప్రొఫెసర్లుగా పదోన్నతిని కల్పిస్తూ ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ప్రొఫెసర్ జి.సింహాచలం ఉత్తర్వులను ఇచ్చారు. వివరాలలోకి వెళితే.... ఒకటిన్నర సంవత్సరం క్రితం ఒంగోలులో ఏర్పాటు చేయబడిన ఆంధ్ర కేసరి యూనివర్శిటీ ఒకప్పుడు ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం స్నాతకోత్తర కేంద్రంగా ఉంది. సదరు కేంద్రంలో అసోసియేట్ ప్రొఫెసర్లు గా పని చేస్తున్న వారిలో ఏ.కే.యూ.వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్.నిర్మలా మణి, డీన్ సిడిసి డాక్టర్ జి. సోమ శేఖర తదితరులకు ఏ.ఎన్.యూ.ప్రమోషన్ ప్యానెల్ కమిటీ ప్రొఫెసర్లు గా ఎంపిక చేయడం జరిగింది. దీంతో ఇప్పటి వరకూ అసోసియేట్ ప్రొఫెసర్లుగా ఉన్నటువంటి డాక్టర్ నిర్మలా మణి, డాక్టర్ సోమ శేఖర తదితరులు ప్రొఫెసర్లుగా పదోన్నతి పొందారు. ఎకనామిక్స్ డిపార్టుమెంటు లో 30 సంవత్సరాల వరకు ప్రొఫెసర్ నిర్మలా మణికి అనుభవం ఉన్న విషయం తెలిసిందే. అదే విధంగా ప్రొఫెసర్ సోమ శేఖరకు హిస్టరీ డిపార్టుమెంటు లో 25 సంవత్సరాలకు పైగా అనుభవం ఉంది. ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం ద్వారా ప్రొఫెసర్లుగా పదోన్నతి పొంది, ప్రస్తుతం ఆంధ్ర కేసరి యూనివర్శిటీ వివిధ స్థాయిలలో పని చేస్తున్న ప్రొఫెసర్ ఎన్.నిర్మలా మణి, ప్రొఫెసర్ జి.సోమ శేఖర తదితరులను ఆంధ్ర కేసరి యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ డి.వి.ఆర్.మూర్తి, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ బి. హరిబాబు తదితరులు హృదయ పూర్వకంగా అభినందించారు. వీరిరువురూ భవిష్యత్ లో ఇంకా అత్యున్నత మైన స్థాయిలకు చేరు కోవాలని వి.సి,రిజిస్ట్రార్ తదితరులు ఆకాంక్షించారు. ఆంధ్ర కేసరి యూనివర్శిటీ నందు వివిధ విభాగాలలో పని చేస్తూ, ఆచార్య నాగార్జున విశ్వ విద్యాలయం ద్వారా ప్రొఫెసర్లుగా పదోన్నతులను పొందిన ప్రొఫెసర్ ఎన్.నిర్మలా మణి, ప్రొఫెసర్ జి.సోమ శేఖర తదితరులను ఆంధ్ర కేసరి యూనివర్శిటీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జి. రాజ మోహన రావు, ఏ.సి.ఈ. డాక్టర్ బి.పద్మజ, డీన్ అకడమిక్స్ డాక్టర్ కే. గంగాధర్, హిస్టరీ డిపార్టుమెంటు అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ డి.వేంకటేశ్వర రెడ్డి, ఏ.కే.యూ. ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగం డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ ఐ.దేవీ వరప్రసాద్,ఏ.కే.యూ. ఎన్.ఎస్.ఎస్.కో ఆర్డినేటర్ డాక్టర్ మండే.హర్ష ప్రీతం దేవ్ కుమార్, కామర్స్ అండ్ బిజినెస్ అడ్మినిస్ట్రేషన్ విభాగం సహాయ ఆచార్యులు డాక్టర్ కే.శివాజీ, డాక్టర్ వనిత, సోషల్ వర్క్ విభాగం హెచ్.ఓ.డి.డాక్టర్ పిల్లి.వెంకటరావు, ఇంజనీరింగ్ విభాగం ఇన్చార్జి డాక్టర్ ఆర్.శ్రీనివాస్, పలువురు బోధన, బోధనేతర సిబ్బందితో బాటు పదోన్నతి పొందిన ప్రొఫెసర్ల బంధు మిత్రులు, శ్రేయోభిలాషులు, పూర్వ విద్యార్థులు హృదయ పూర్వక అభినందనలు తెలిపారు.

## జనార్ధన స్వామి గుడిలో వైకాపా నేతలు ప్రత్యేక పూజలు





**కందుకూరు పెన్ పవర్, సెప్టెంబర్ 28**
మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు కందుకూరు నియోజకవర్గం ఇన్చార్జి బుర్ర మధుసూదన్ యాదవ్ ఆదేశాల మేరకు స్కందపురి జనార్దన్ స్వామి గుడిలో వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ తిరుమల పవిత్రతను, స్వామివారి ప్రసాదం విశిష్టతను, వెంకటేశ్వరస్వామి వైభవాన్ని, టీటీడీ పేరు ప్రఖ్యాతులను, వేంకటేశ్వరస్వామి ప్రసాదమైన లడ్డూ పవిత్రతను, రాజకీయ దుర్బుద్ధితో, కావాలని అబద్ధాలాడి, జంతువుల కొవ్వుతో కల్తీ జరగనిది జరిగినట్టుగా, ఆ కల్తీ ప్రసాదాన్ని భక్తులు తిన్నట్టుగా, అసత్య ప్రచారంతో ముఖ్యమంత్రి హోదాలో ఉన్న చంద్రబాబు తిరుమలను, తిరుమల లడ్డూను, వేంకటేశ్వరస్వామి విశిష్టతను అపవిత్రం చేసినందుకు, చంద్రబాబు చేసిన ఈ పాపాన్ని ప్రక్షాళన చేసేందుకు పూజలు నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జాషువా అలుపెరగని పోరాటం అందరికీ ఆదర్శం



**బ్యూరో పెన్ పవర్, ప్రకాశం సెప్టెంబర్ 28**
కులవివక్ష, సామాజిక అసమానతలపై గుర్రం జాషువా చేసిన అలుపెరుగని పోరాటం మనందరికీ స్ఫూర్తిదాయకమని జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా అన్నారు. జాషువా 129వ జయంతిని పురస్కరించుకొని గుర్రం జాషువా సాహిత్య, సాంస్కృతిక సేవా సమితి ఆధ్వర్యంలో శనివారం ప్రకాశం భవనంలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో ఎస్.పి. ఏ.ఆర్. దామోదర్ తో కలిసి ఆమె పాల్గొన్నారు. జాషువా విగ్రహానికి వారు పూలమాలలు వేసి పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సంఘ సంస్కరణ కోసం సాహిత్యాన్ని ఆయుధంగా వాడుకొని జాషువా ఎన్నో గొప్ప రచనలు చేశారని కొనియాడారు. కవిగా, స్వాతంత్ర్య పోరాట యోధునిగా, సంఘ సంస్కర్తగా విశేష కృషి చేసిన బహుముఖ ప్రజ్ఞాశాలి అయిన జాషువాను స్మరించుకోవడం గొప్ప విషయమన్నారు. ఎస్.పి. మాట్లాడుతూ కవిగా, మానవతావాదిగా సామాజిక అభ్యున్నతికి గుర్రం జాషువా చేసిన కృషి ఎంతో విలువైనదని పేర్కొన్నారు. ఐ.ఏ.ఎస్., ఐ.పి.ఎస్. వంటి సివిల్ సర్వీసులకు సన్నద్ధమయ్యే అభ్యర్థులకు కూడా జాషువా రచనలు పాఠ్యాంశాలుగా ఉన్నాయని, సామాజిక సంస్కర్తగా ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని ఎస్.పి. కొనియాడారు. అనంతరం జరిగిన సభలో జాయింట్ కలెక్టర్ ఆర్. గోపాలకృష్ణ ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. తెలుగు సాహిత్య రంగంపై గుర్రం జాషువా తనదైన ముద్ర వేశారని ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి లక్ష్మానాయక్, డి.ఎం. హెచ్.ఓ .సురేష్ కుమార్. గుర్రం జాషువా సాహిత్య సాంస్కృతిక సేవా సమితి అధ్యక్షులు ఉసురుపాటి బ్రహ్మయ్య, కార్యదర్శి ఎండ్లూరి రవికుమార్, ఎం.ఆర్.పి.ఎస్. రాష్ట్ర కో-కన్వీనర్ పానుగంటి షాలేమురాజు, ప్రకాశం జిల్లా అధ్యక్షులు రావినూతల కోటి, ఎం.ఎస్.పి.ఎస్. అధ్యక్షులు కొమ్ము సుజన్, కవులు కత్తి కళ్యాణ్, గంగవరపు సునీత, సామాజిక ఉద్యమకారులు సుధాకరబాబు, అంగలకుర్తి ప్రసాద్, శ్రీరామ్ కౌచ్ సాగర్, నేదరపల్లి జయరాజు, రేనమాల మాధవ, శరత్, చంద్రబోసు, గరటయ్య, తదితరులు పాల్గొన్నారు.



# గిరిజనులు ఆదివాసీల సంక్షేమానికి జాతీయ షెడ్యూల్ తెగల కమిషన్ కృషి













**బ్యూరో పెన్ పవర్,ప్రకాశం సెప్టెంబర్ 28:**
గిరిజనులు, ఆదివాసీల సంక్షేమానికి జాతీయ షెడ్యూల్డ్ తెగల కమిషన్ కృషి చేస్తున్నదని జాతీయ షెడ్యూల్డ్ తెగల కమిషన్ సభ్యులు జాతోతు హుస్సేన్ పేర్కొన్నారు. శనివారం ఉదయం చీమకుర్తి మండల కేంద్రంలోని గరికమిట్ట లోని ప్రభుత్వ గిరిజన సంక్షేమ గురుకుల బాలుర పాఠశాలను జాతీయ షెడ్యూల్డ్ తెగల కమిషన్ సభ్యులు జాతోతు హుస్సేన్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గురుకుల పాఠశాలలో విద్యార్థుల సంఖ్య, అందిస్తున్న భోజనం మెనూ వివరాలు, వసతి సౌకర్యాలను హెచ్.యం ప్రవీణ్ కుమార్‌ను అడిగి తెలుసుకున్నారు. సిబ్బంది హాజరు పట్టిక, పలు రిజిష్టర్లను పరిశీలించారు. ఈ సందర్భంగా వంట గది, మరుగుదొడ్లు, స్టోర్ రూమ్, విద్యార్థుల నివాస గదులు, తరగతి గదులను సభ్యులు హుస్సేన్ పరిశీలించారు. విద్యార్థులతో మమేకమైన సభ్యులు జాతోతు హుస్సేన్, వారి అభ్యసన సామర్థ్యాలను పరీక్షించారు. అలాగే రెసిడెన్షియల్ పాఠశాలలో అందుతున్న వసతులు, భోజన వసతులు, అందిస్తున్న విద్య తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. నేటి పరిస్థితిలో చిన్న పాటి ఉపాధి కలగాలన్న చదువు అవసరమని, ముఖ్యంగా ఆంగ్ల విద్య వచ్చి వుండాలని, విద్యార్థులు తెలుగు భాషతో పాటు ఆంగ్లం, హింది భాషలపై పట్టు సాధించాలని ఈ సందర్భంగా కమీషన్ సభ్యులు హుస్సేన్, విద్యార్థులకు సూచించారు. విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు కల్పించి నాణ్యమైన విద్యను అందించేందుకు కృషి చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. రోజువారి సిలబస్తో పాటు విద్యార్థులకు కనీస విషయ పరిజ్ఞానం ఉండేలా ఆంగ్ల బోధన పై విద్యార్థులు నైపుణ్యం సాధించేలా ప్రత్యేకంగా స్టడీ అవర్స్ నిర్వహించాలని ఉపాధ్యాయులకు సూచించారు. ముఖ్యంగా విద్యార్థులకు ఆంగ్ల బోధన పటిష్టంగా అమలు చేసేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు. ఈ సందర్భంగా ఇదే ప్రాంగణంలో నూతనంగా నిర్మిస్తున్న భవనాన్ని పరిశీలించారు. 2016 సంవత్సరంలో వసతి గృహాన్ని రెసిడెన్షియల్ పాఠశాలుగా మారుస్తూ నూతన భవనాన్ని ప్రభుత్వం మంజూరు చేయడం జరిగిందని, నిధులు పూర్తి స్థాయిలో మంజూరు కాకపోవడంతో కొన్ని పనులు అసంపూర్తిగా మిగిలి పోయాయని, ఈ పాఠశాలలో 3వ తరగతి నుండి 10 వ తరగతి వరకు తరగతి 40 మంది విద్యార్థులతో మొత్తం 320 మంది విద్యార్థులను మంజూరు చేయగా, ప్రస్తుతం అన్నీ తరగతుల్లో కలిపి 134 మంది విద్యార్థులు ఈ పాఠశాలలో వున్నారని, అలాగే శాశ్వత ప్రాతిపదికన ఉపాధ్యాయుల నియామకం జరగలేదని, ఆరు మంది ఔట్ సోర్సింగ్ ఉపాధ్యాయులతో విద్యను అందించడం జరుగు చున్నదని పాఠశాల ప్రిన్సిపాల్ ప్రవీణ్ కుమార్, కమీషన్ సభ్యులకు వివరించారు. ఈ సందర్భంగా కమీషన్ సభ్యులు జాతోతు హుస్సేన్ మాట్లాడుతూ, పుట్టిన ప్రతి బిడ్డకు చదువు అవసరమని, అలాగే జబ్బు వస్తే వైద్యం అవసరమని, సమాజంలో వెనుకబడిన గిరిజనులు,ఆదివాసీలకు విద్య, వైద్యం అందించాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందన్నారు. క్షేత్ర స్థాయిలో గిరిజన పాఠశాలల్లో గిరిజన విద్యార్థులకు అందుతున్న విద్య, కల్పిస్తున్న వసతులను పరిశీలించేందుకు అలాగే గ్రామ స్థాయిలో వున్న యానాది కాలనీల్లో గిరిజనులకు అందుతున్న సంక్షేమ కార్యక్రమాల అమలును పరిశీలించేందుకు, వారు ఎదుర్కొంటున్న ఇబ్బందులను, సమస్యలను తెలుసుకోవడానికి ఈ రోజు ప్రకాశం జిల్లాకు రావడం జరిగిందన్నారు. ఇప్పటివరకు 12 రాష్ట్రాల్లో పర్యటించడం జరిగిందని, రాష్ట్రంలో 9 జిల్లాల్లో క్షేత్ర స్థాయిలో పర్యటించి గిరిజనుల సమస్యలను తెలుకొని వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయడానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. సభ్యులు వెంట కమీషన్ డైరెక్టర్ పి. కళ్యాణ్ రెడ్డి, జిల్లా ట్రైబల్ వెల్ఫేర్ అధికారి జగన్నాథ రావు పాల్గొన్నారు.

## అన్న క్యాంటీన్ కు విరాళమిచ్చిన టీడీపీ నేతలు





తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే ముత్తముల అశోక్ రెడ్డి ని శనివారం మర్యాదపూర్వకంగా కలిసి అన్న కాంటీన్ కు విరాళం అందజేశారు బెస్తవారిపేట మండలం, గలిజేరుగుళ్ళ గ్రామ సర్పంచ్ చింతా దేవభూషణం, గురువయ్య, కొండా కాశిరెడ్డి లు, రూ. 10,000 - నగదును,, కంభం పట్టణానికి చెందిన ఎన్నారై టి డి పి సభ్యులు సయ్యద్ రఫీ, దీనావలి, మహబూబ్ బాషా, ఉస్మాన్ భేగ్ లు రూ. 20,000-లను చెక్కు ద్వారా ఎమ్మెల్యే కు అందజేశారు ఈ సందర్భంగా వారందరిని ఎమ్మెల్యే అశోక్ రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో బెస్తవారిపేట మండల అధ్యక్షులు సొరెడ్డి మోహన్ రెడ్డి పాల్గొన్నారు.

## అప్పుల బాధతో మోక్షగుండం గ్రామానికి చెందిన వ్యక్తి మృతి

### ఆలస్యంగా వెలుగులోనికి వచ్చిన వైనం



**బేస్తవారిపేట, పెన్ పవర్ సెప్టెంబర్ 28:** అప్పుల వారి బాధ ఎక్కువ కావడంతో ఓ వ్యక్తి మోక్షగుండం జగనన్న కాలనీలో పురుగుల మందు తాగి మృతి చెందిన సంఘటన ఆలస్యంగా వెలుగులోనికి వచ్చింది. మోక్ష గుండం గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం మోక్షగుండం గ్రామానికి చెందిన మోక్షగుండం సత్యనారాయణ (32) అనే వ్యక్తి మృతి చెందాడు. మృతుడు సత్యనారాయణ బెస్తవారిపేట పట్టణంలో సెలూన్ షాపు నిర్వహిస్తూ జీవనం సాగిస్తున్నాడు. అప్పులు ఎక్కువ కావడంతో గత మూడు రోజుల క్రితం మోక్షగుండం సమీపంలోని జగనన్న కాలనీలో పురుగుల మందు తాగి మృతి చెందినట్లు స్థానికులు శనివారం గుర్తించారు. సత్యనారాయణ మృతి చెంది మూడు రోజులు కావడంతో మృతదేహం గుర్తుపట్టలేని విధంగా ఉంది. మోక్షగుండం విఆర్వో ఫిర్యాదు మేరకు బేస్తవారిపేట పోలీసులు కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కంభం ప్రభుత్వ వైద్యశాల తరలించారు. మృతునికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నట్లు గ్రామస్తులు తెలిపారు.

## జాషువా రచనలతో బడుగు బలహీన వర్గాల పురోగతి

### వైస్ ప్రిన్సిపాల్ షణ్ముగం స్పష్టం





**పలమనేరు సెప్టెంబరు 28,(పెన్ పవర్):** జాషువా రచనలతో బడుగు బలహీన వర్గాల పురోగతి జరిగిందని వర్ర చెన్నారెడ్డి ప్రభుత్వ డిగ్రీకళాశాల వైస్ ప్రిన్సిపాల్ షణ్ముగం స్పష్టం చేశారు. శనివారం గుర్రం జాషువా జయంతిని పురస్కరించుకుని కళాశాలలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ..20వ శతాబ్దం ప్రారంభంలో నిమ్న కులాలు పడిన కష్టాలు,సమాజంలో అంటరానితనం,కులవ్యవస్థతో ప్రజలు పడిన కష్టాలను తన కలం ద్వారా అందులో గబ్బిలం లాంటి రచనలతో ప్రజలందరూ సమానం అనే భావనను ప్రచారం చేసాడని ఆయన అన్నారు.తెలుగు విభాగాధిపతి డాక్టర్ వాసు మాట్లాడుతూ..నవయుగ చక్రవర్తిగా పేరొందిన జాషువా తన రచనలతో బడుగు బలహీన వర్గాల పురోగతి మరియు ఆవర్గాలు పడే కష్టాలనే కాకుండా కష్టపడి పనిచేస్తున్నా పెళ్లిళ్లు,పూజలు చేయడానికి ఎంతో ఖర్చుపెట్టే జనం ఆకలితో అలమటించిన స్థితిని చక్కగా వర్ణించారన్నారు. అలాంటి పేదల దీన స్థితిని తన రచనలతో రూపు మాపాడని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డా.కె.వి.చిదంబరం, సుబ్బయ్య నాయుడు, కిరణ్ బాబు ఇతర అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# పేద ప్రజలకు అన్నీ విధాలుగా ఆదుకుంటాం

### లబ్ధిదారులకు మేలు చేకూర్చటమే ఎన్డీయే లక్ష్యం -గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల







**గిద్దలూరు పెన్ పవర్ సెప్టెంబర్ 28**

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆదేశాల మేరకు గృహానిర్మాణ శాఖ , నగర పంచాయతీ కమిషనర్ ఆధ్వర్యంలో గిద్దలూరు పట్టణంలోని రాజానగర్ లో నిర్వహించిన "మన ఇళ్ళు - మన గౌరవం" కార్యక్రమంలో భాగంగా రాజానగర్ లో గృహ నిర్మాణాలు చేపట్టిన లబ్ధిదారులతో నిర్వహించిన అవగాహన సదస్సులో గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ నాడు వైసీపీ పాలనలో ముఖ్యమంత్రిగా ఉన్న జగన్మోహన్ రెడ్డి పేద ప్రజలకు తానే ఇళ్ళు కట్టిస్తానని చెప్పిన మాటను పక్కన పెట్టి కేవలం పేద ప్రజలకు లక్ష ఎనబై వేలు మాత్రమే ఇచ్చి చేతులు దులుపుకున్నరన్నారు.. తాను ఏర్పాటు చేసిన కాలనీల్లో కనీసం మౌలిక వసతులు కూడా ఏర్పాటు చేయలేదన్నారు. నాడు తెలుగుదేశం హయాంలో పేద ప్రజల కోసం నిర్మించిన టిడ్కో గృహాలను జగన్ రెడ్డి పేద ప్రజల పై అక్కసుతో వాటిని లబ్ధిదారులకు అందకుండా నిలిపివేశారన్నారు. చంద్రబాబు కు ఎక్కడ మంచి పేరు వస్తుందో యని టిడ్కో ఇండ్ల ను లబ్ధిదారులకు పంపిణీ చేయలేదన్నారు. కానీ 2024 లో అధికారంలోకి వచ్చిన చంద్రన్న కూటమి ప్రభుత్వం లబ్దిదారుల గృహల పై ఎటువంటి పక్షపాతం లేకుండా, గృహాలు నిర్మించుకున్న కాలనీల్లో మౌలిక వసతులు, త్రాగునీరు, రోడ్డు నిర్మాణాలు, విద్యుత్ దీపాలు వంటి వసతులను కల్పిస్తుందన్నారు. ప్రభుత్వ లే అవుట్ లలో లబ్ధిదారులు తమ గృహా నిర్మాణాలను డిసెంబర్ నాటికీ పూర్తి చేసుకోవాలని, పేదలకు ఎన్డీయే ప్రభుత్వం అన్నీ విధాలుగా సహకారం అందిస్తుందన్నారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే అశోక్ రెడ్డి లబ్ధిదారుల సమస్యలను అడిగి తెలుసుకుని వాటిని పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నగర పంచాయతీ చైర్మన్ పాముల వెంకట సుబ్బయ్య, స్థానిక కౌన్సిలర్ బూనబోయిన చంద్రశేఖర్ యాదవ్, నగర పంచాయతీ కమిషనర్ వెంకటదాసు, హోసింగ్ ఈఈ శర్మ, డిఈ ఖదీర్ బాషా, ఎమ్మార్వో ఆంజనేయ రెడ్డి, పట్టణ టీడీపీ అధ్యక్షులు సయ్యద్ శానేశావలి, కౌన్సిలర్లు బిల్లా రమేష్, పాలుగుళ్ల చిన్న శ్రీనివాసరెడ్డి, లోక్కు రమేష్, దేమా శ్రీరాములు, గడ్డం భాస్కర్ రెడ్డి, షేక్షావలి, దుత్తా బాలఈశ్వరయ్య, బొంతా లక్ష్మిదేవి, బీజేపీ నాయకులు పిడతల రమేష్ రెడ్డి మరియు టీడీపీ నాయకులు సచివాలయ సిబ్బంది, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## నాయకుని గుడిగా పిలవబడే అభయాంజనేయ స్వామి సన్నిధిలో దారపనేని, గుత్తి రాజా





**పెన్ పవర్ పామూరు సెప్టెంబర్ 28**

పామూరు పరిసర ప్రాంత ప్రజలు ఎంతో భక్తి పారవశ్యంతో కొలిచే నాయకుని దేవస్థానం శ్రీ అభయాంజనేయ స్వామి సన్నిధిలో శనివారం కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్, పామూరు బాలాజీ జువెలర్స్ అధినేత గుత్తి వెంకటరాజా ప్రత్యేక పూజలు నిర్వహించారు. కోరిన కోరికలు తీర్చి వరములను ప్రసాదించే అభయాంజనేయ స్వామి దర్శనము ఎంతో పుణ్యాత్మకమని, దేవస్థానం ప్రధాన అర్చకులు విరపు కుమారస్వామి తెలిపారు. దేవస్థానంలో గుత్తి వెంకటరాజా ధర్మపత్ని బుజ్జమ్మ దంపతులు భక్తులకు ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమాన్ని కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ ప్రారంభించారు. నరసింగు సాంబశివరావు, బండ్ల నారాయణ, గద్దె సుబ్బయ్య, మిరియం సుబ్బరాయుడు, మట్లి రాహుల్ యాదవ్ , స్వామి వారిని దర్శించుకున్న వారిలో ఉన్నారు.

## తోడతరలోని వెంకటేశ్వర స్వామి గుడిలో పూజాలు నిర్వహించిన వైఎస్సార్ పార్టీ నాయకులు



**తవణంపల్లి, సెప్టెంబర్ 28. పెన్ పవర్**

పూతలపట్టు నియోజకవర్గం, తవణంపల్లి మండలంలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులందరూ గత కొన్ని రోజులుగా తిరుపతి - తిరుమల దేవస్థానం యొక్క లడ్డు విషయంలో కల్తీ జరగని లడ్డులో జరిగినట్టు తప్పుడు ప్రచారం చేసిన కూటమి ప్రభుత్వంలోని నాయకులు, అలాగే కొంతమంది హైందవ పెద్దలు యొక్క పాప ప్రక్షాళన నిమిత్తం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ఈరోజు శనివారం తోడతర నందు వెంకటేశ్వర స్వామి గుడిలో పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు.

### అసత్య ఆరోపణలు చేస్తున్న చంద్రబాబు

## పొన్నూరు వైసీపీ నేత అంబటి మురళీకృష్ణ



**పొన్నూరు పెన్ పవర్ సెప్టెంబర్ 28**

శ్రీ వెంకటేశ్వర స్వామి పవిత్ర లడ్డుపై అసత్య ఆరోపణలు, అధినేత జగన్మోహన్ రెడ్డిని అప్రతిష్ట పాలు చేస్తున్న కూటమి శ్రేణులను క్షమించి వారికి పశ్చాతాప విముక్తి చేయాలని పొన్నూరు నియోజకవర్గం వైసిపి సమన్వయకర్త అంబటి మురళీకృష్ణ అన్నారు. పార్టీ పిలుపుమేరకు శనివారం పొన్నూరు శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో పార్టీ శ్రేణులతో కలిసి పూజలు చేశారు. వారి పాపాలు పండే రోజు దగ్గరలోనే ఉందన్నారు. కార్యక్రమంలో మైనారిటీ కమిషన్ సభ్యులు సైపుల్లా, ఎంపీపీ పద్మలీల, నాయకులు ఆకుల వెంకటేశ్వరరావు, షేక్ నాజర్, అంబటి వెంకటేశ్వరరావు, గేరా సంజీవ్, ఎందేటి వెంకటసుబ్బయ్య, తదితరులు పాల్గొన్నారు.

# మల్లవరం వెంకటేశ్వర స్వామి గుడిలో పూజలు నిర్వహించిన మాజీ మంత్రివర్యులు మేరుగ నాగార్జున







**మద్దిపాడు మండలం మల్లవరం పెన్ పవర్ సెప్టెంబర్ 28**

ఈరోజు మన ప్రియతమ నాయకులు మాజీ ముఖ్యమంత్రివర్యులు, వైఎస్ఆర్సిపి రాష్ట్ర అధ్యక్షులు శ్రీ వైయస్ జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన పిలుపుమేరకు,..తిరుమల తిరుపతి దేవస్థానం పవిత్రతను శ్రీ వేంకటేశ్వర స్వామివారి లడ్డూ ప్రసాదం యొక్క విశిష్టతను వైభవాన్ని టీటీడీ పేరు ప్రఖ్యాతలను, రాజకీయ దుర్బుద్ధితో, జంతువుల కొవ్వుతో కల్తీ జరగనిది జరిగినట్టుగా, ఆ కల్తీ ప్రసాదాన్ని భక్తులు తిన్నట్టుగా, అసత్య ప్రచారంతో ముఖ్యమంత్రి హోదాలో ఉన్న చంద్రబాబు నాయుడు చేసిన అసత్య ప్రచారాన్ని ప్రక్షాళన చేసేందుకు.. ఈ రోజు మద్దిపాడు మండలం మల్లవరం గ్రామంలో వేంచేసియున్న శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి దేవస్థానం నందు ప్రత్యేక పూజలు నిర్వహించిన రాష్ట్ర మాజీ మంత్రివర్యులు సంతనూతలపాడు నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ మెరుగు నాగార్జున ఈ కార్యక్రమంలో సంతనూతలపాడు నియోజకవర్గంలోని ఇనగంటి పిచ్చిరెడ్డి మారెళ్ళ బంగారు బాబు మండవ అప్పారావు దుంప చెంచిరెడ్డి పమిడి వెంకటేశ్వర్లు క్రిష్టిపాటి శేఖర్ రెడ్డి నల్లమలుపు కృష్ణారెడ్డి వాక అరుణ కోటిరెడ్డి యద్దనపూడి శ్రీనివాసరావు వేమా శ్రీనివాసరావు గోపిరెడ్డి ఓబుల్ రెడ్డి కుమ్మారి సుధాకర్ రావు దుంప ఎలమందరెడ్డి పోలినేని కోటేశ్వరరావు కంచర్ల సుధాకర్ ఎనగంటి రమణారెడ్డి తేల పుల్లారావు మూరబోయిన సంజీవరావు గుడ్డ పోతుల రవి సత్యనారాయణ రెడ్డి పైడిపాటి వెంకట్రావు బత్తుల ప్రసన్నకుమార్ మాదాసు రాంబాబు స్థానిక సర్పంచి సుబ్బారెడ్డి జక్కుల చంద్రశేఖర్ నాదెండ్ల మహేష్ బాబు మరియు వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి చంద్రబాబు చేస్తున్న దుశ్ప్రచారాన్ని ప్రజలందరూ ఖండించాలన్న బూచేపల్లి వెంకాయమ్మ





**దర్శి: పెన్ పవర్ సెప్టెంబర్ 28**

తిరుపతి లడ్డు ప్రసాదం పై ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు దుష్ప్రచారం చేయడాన్ని నిరసిస్తూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో దర్శి మండలం చలివేంద్రం గ్రామంలోని వెంకటేశ్వర స్వామి గుడిలో జిల్లా పరిషత్ చైర్ పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ పూజ నిర్వహించి చంద్రబాబు చేస్తున్న దుష్ప్రచారాన్ని ప్రజలు తీవ్రంగా ఖండించాలని కోరారు తిరుమల తిరుపతి దేవస్థానం లడ్డు చాలా పవిత్రమైందని ప్రజలు సమస్యలు పరిష్కరించమని అడుగుతున్నారనే చంద్రబాబు డైవర్ట్ చేయడం కోసం తిరుమల లడ్డు వ్యవహారాన్ని తెరమీద తెచ్చారని అన్నారు . కేవలం మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి గారి మీద నింద వేయడం కోసమే చంద్రబాబు కుటిల రాజకీయాలకు తెరలేపారని అన్నారు కావున ప్రజలందరూ తిరుపతి లడ్డు మీద జరుగుతున్న దుష్ప్రచారాన్ని ఎండగట్టి చంద్రబాబుకు బుద్ధి చెప్పాలని కోరారు ఈ కార్యక్రమంలో దర్శి మండల పార్టీ అధ్యక్షులు వెన్నపూస వెంకటరెడ్డి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కుమ్మెత్త అంజిరెడ్డి సర్పంచుల సంఘం అధ్యక్షులు కేసరి రాంభూపాల్ రెడ్డి వైస్ ఎంపీపీ సోము దుర్గారెడ్డి ఎంపిటిసిల సంఘం జిల్లా అధ్యక్షులు బండి గోపాల్ రెడ్డి కౌన్సిలర్ లు మేడగం మోహన్ రెడ్డి ,బాబు, మోహన్ బాబు మాజీ సర్పంచ్ చంద్రగిరి గురవారెడ్డి సర్పంచులు రాము, శ్రీను ,విజయ్ మాజీ ఎంపీపీ ఇత్తడి దేవదానం ,ఇరుగుల శ్రీనివాస రెడ్డి ,కొల్లా భాస్కర్,పానుగంటి కోటేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

## విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షులుగా రవీంద్రనాద రెడ్డి ఏకగ్రీవం





**గిద్దలూరు పెన్ పవర్ సెప్టెంబర్ 28**

గిద్దలూరు విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షులు గా గోటికే రవీంద్రనాథ రెడ్డి నాల్గవ సారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు . కార్యవర్గం సభ్యులు ప్రధాన కార్యదర్శి గా ఎం బి. భాస్కర్ రెడ్డి, సహా ధ్యక్షులుగా జి శ్రీనివాసులు, ఎస్ పి సత్తార్, కోశాధికారిగా ఎన్ ఏ రంగయ్యలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కాకుండా నలుగురు ఉపాధ్యక్షులు ,నలుగురు జాయింట్ సెక్రటరీలు ఎన్నికయ్యారు అనంతరం ఎన్నికైన వారిచే ప్రమాణస్వీకారం చేయించారు ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో అధ్యక్షులు గాఎన్నికైన గోటికే రవీంద్రనాథ రెడ్డి మాట్లాడుతూ తనను నాల్గవ పర్యాయం ఎన్నిక చేసిన సభ్యులకు కృతజ్ఞతలు తెలుపుతూ విశ్రాంత ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి నిరంతరం పనిచేస్తానని పేర్కొన్నారు ఈ సందర్భంగా నూతన అధ్యక్షున్నీ సంఘ సభ్యులు ఘనంగా సన్మానించారు.

## వసతులు కల్పించేందుకు కృషి కమిషనర్ రమేష్ బాబు



**పొన్నూరు పెన్ పవర్ సెప్టెంబర్ 28**

ప్రభుత్వం పేదలకు ఇచ్చిన కాలనీలో ఇళ్ల నిర్మాణానికి, జీవనానికి కావలసిన అన్ని మౌలిక వసతులు కల్పించేందుకు కృషి చేస్తామని పొన్నూరు మున్సిపల్ కమిషనర్ రమేష్ బాబు అన్నారు. శనివారం టిట్కో గృహాల వద్ద ఏర్పాటుచేసిన 'మన ఇల్లు మన గౌరవం' గ్రామ సభలో మాట్లాడారు. అమృత పథకం లబ్ధిదారులు మార్చి 31 లోగా గృహ నిర్మాణాలు పూర్తి చేసుకోవాలని ఆయన సూచించారు. కూటమి శ్రేణులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఆర్డీవో మనోజ్ రెడ్డి ఆధ్వర్యంలో అంగన్వాడీలకు ఇంటర్వ్యూలు

**పలమనేరు సెప్టెంబరు 28,(పెన్ పవర్):**

పలమనేరు,పుంగనూరు,బంగారుపాలెం ప్రాజెక్టులకు సంబంధించిన అంగన్వాడి వర్కర్స్ హెల్పర్ మినీ వర్కర్స్ ల ఇంటర్వ్యూలను పలమనేరు రెవిన్యూ డివిజన్ అధికారి మనోజ్ రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక ఆర్డీవో కార్యాలయం నందు శనివారం నిర్వహించారు.ఈ మేరకు అంగన్వాడి మినీ అంగన్వాడి వర్కర్స్ అంగన్వాడి హెల్పర్ల ఇంటర్వ్యూలను సంబంధిత పలమనేరు పుంగనూరు బంగారుపాలెం ప్రాజెక్టుల నుండి దరాఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు ఇంటర్వ్యూలను ఆర్డిఓ ఆధ్వర్యంలో నిర్వహించగా, ఇందులో పలమనేరు ప్రాజెక్టు నుండి ఇద్దరు హెల్పర్ పోస్టులకు, బంగారుపాళ్యం నుండీ ఒక పోస్టుకు అంగన్వా డి వర్కర్లు ముగ్గురు అంగన్వాడి హెల్పర్ పోస్టులకు సంబంధించి 12 మంది పాల్గొన్నారు. పుంగనూరు ప్రాజెక్టు నుండి 2అంగన్వాడి హెల్పర్ల పోస్టులకు నలుగురు అభ్యర్థులు మొత్తంగా ఒక మినీ వర్కర్ పోస్టుకు.7 అంగన్వాడి హెల్పర్ల పోస్టులకు 21మంది హాజరు కావడం జరిగింది.ఈ ఇంటర్వ్యూలను డి.ఎం.అండ్.హెచ్.ఓ చిత్తూరు ప్రాజెక్ట్ డైరెక్టర్ మరియు సంబంధిత



చిత్తూరు ప్రధాన అధికారులతో పాటు ముగ్గురు ప్రాజెక్టుల సిడిపిఓలు ఆధ్వర్యంలో నిర్వహించారు. కాగా పలమనేరు ప్రాజెక్టుకు సంబంధించి సీడీపీఓ ఇందిరా ప్రియదర్శిని నేతృత్వంలో అంగన్వాడీ హెల్పర్ పోస్టులకు ఇద్దరికు సంబంధించి ఐదు మంది పాల్గొన్నారు. పుంగనూరు కు సంబంధించి అంగన్వాడి హెల్పర్ ఒక పోస్టుకు మినీ అంగన్వాడి వర్కర్ల ఒక పోస్టుకు గాను కలిపి నలుగురు హాజరయ్యారు.

## షిరిడి సాయిబాబా పురస్కారం ఎమ్మెల్యే పుల్లారావు గారి చేతుల మీదుగా అవార్డు అందుకున్న తిరుమల శెట్టి



**పొన్నూరు పెన్ పవర్ సెప్టెంబర్28**

అంతర్జాతీయ గుర్తింపు పొందిన సంస్థ జయ జయ సాయి ట్రస్ట్ వారి శ్రీ షిరిడి సాయిబాబా గారి 184వ పుట్టినరోజు సందర్భంగా చిలకలూరిపేటలో స్థానిక ఎమ్మెల్యే పత్తిపాటి పుల్లారావు చేతుల మీదగా శ్రీ సాయి మహానుభావా జాతీయ ఉత్తమ సేవా పురస్కారం అందుకున్న మన పొన్నూరు బ్లడ్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు తిరుమల శెట్టి ఉమాశంకర్ ఈ కార్యక్రమంలో ఉమాశంకర్ మాట్లాడుతూ జయ జయ సాయి ట్రస్ట్ చైర్మన్ బాలాజీ అన్న కి ఎమ్మెల్యే పత్తిపాటి పుల్లారావు గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు ఈ అవార్డు మాకు సహకరిస్తున్న రక్తదాతలకు అన్నదానం చేయుటకు సహకరిస్తున్న దాతలకు మా సంస్థ టీం సభ్యులకి అంకితం అని అన్నారు

## అదుపుతప్పి ట్రాలీ లారీ బోల్తా

**కొమరోలు మండలం కత్తులవాని పల్లె సమీపంలో సంఘటన.**

**స్వల్ప గాయాలతో బయటపడ్డ లారీ డ్రైవర్ క్లీనర్.**

**కీలక మలుపును అధిగమించే ప్రయత్నంలో అదుపుతప్పిన లారీ.**

**సంఘటనను సందర్శించిన కొమరోలు ఎస్సై వెంకటేశ్వర్లు నాయక్**



**కొమరోలు పెన్ పవర్ సెప్టెంబరు 27**

కర్ణాటక నుంచి ఒరిస్సా కు వాటర్ పైపుల లోడుతో వెళుతున్న ట్రాలీ లారీ శనివారం ఉదయం కొమరోలు మండలం కత్తుల వానిపల్లె గ్రామ సమీపంలోని రోడ్డు మలుపులో అదుపుతప్పి బోల్తా పడిన సంఘటన జరిగింది. వాటర్ పైపులతో వెళుతున్న 16 టైర్ల ట్రాలీ లారీ వేగంగా వెళుతూ కత్తులవాని పల్లె గ్రామ సమీపంలో గల కీలక మలుపును అధిగమించే ప్రయత్నంలో అదుపుతప్పింది. దీనితో లారీ రోడ్డు మార్జిన్లో బోల్తా పడింది .ఆ సంఘటనలో లారీ డ్రైవర్ ,క్లీనర్ స్వల్ప గాయాలతో బయటపడ్డారు .వారిని స్థానికులు కొమరోలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. కీలక మలుపును అధిగమించే ప్రయత్నం చేస్తుండగా లారీ బోల్తా పడిందని లారీ డ్రైవర్ తెలిపారు. లారీ బోల్తా పడిన సంఘటనను కొమరోలు ఎస్సై వెంకటేశ్వర్లు నాయక్ సందర్శించి, పైపులు అపహరణకు గురి కాకుండా ఏర్పాటు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## వైసిపి ఆధ్వర్యంలో దేవాలయంలో ప్రత్యేక పూజలు



**భట్టిప్రోలు,పెన్ పవర్ సెప్టెంబర్ 28**

మండల కేంద్రమైన భట్టిప్రోలు శివారు అద్దేపల్లి గ్రామంలో వైసీపీ గ్రామ పార్టీ అధ్యక్షులు కుందేటి రమేష్ ఆధ్వర్యంలో ఎంపీపీ దావూరి వెంకట లలితకుమారి అధ్యక్షతన శనివారం దేవాలయాల్లో ప్రత్యేక పూజలు జరిగాయి. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ రాజకీయ దుర్బుద్ధితో అబద్ధాలతో ముఖ్యమంత్రి అయిన నారా చంద్రబాబు నాయుడు చేసిన అసత్య ప్రచారాన్ని ఖండిస్తూ కలియుగ దైవం వెంకటేశ్వర స్వామి వారి ప్రసాదమైన లడ్డూ లో జంతువుల కొవ్వుతో కూడిన ఆయిల్ కలిసి నట్టుగా,వెంకటేశ్వర స్వామి విశిష్టతను అపవిత్రత చేసినందుకు చంద్రబాబు నాయుడు చేసిన ఆరోపణల నేపథ్యంలో,ఈపాపాన్ని ప్రక్షాళన చేసేందుకుగాను,మన మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు, వేమూరు నియోజకవర్గ వైసిపి ఇన్చార్జి వరికూటి అశోకబాబు పిలుపు మేరకు అద్దెపల్లి గ్రామంలో ని వేణుగోపాల స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు,అభిషేకాలు జరిపించామన్నా రు.ఈ కార్యక్రమంలో మండల వైసీపీ పార్టీ అధ్యక్షులు ఎం శ్రీనివాసరావు, వేల్పూరు బాలసుబ్రమణ్యం(చిన్నారి)తలకోల యలమంద కౌతరపు ప్రసాద్,కౌతరపు శ్రీనివాసరావు,దాసరి కిరణ్,కరీంశెట్టి బాలు ఎంపీటీసీ డి.ప్రకాష్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## చంద్రబాబు మాటలు ప్రక్షాలన చేయాలి

### వెంకటేశ్వర స్వామి దేవాలయంలో వైసిపి పూజలు





**స్టాఫ్ రిపోర్టర్ యర్రగొండపాలెం పెన్ పవర్ సెప్టంబర్ 28**

తిరుపతి వెంకటేశ్వరస్వామి పవిత్ర ప్రసాదమైన తిరుపతి లడ్డు పై, చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని ప్రభుత్వం దుష్ప్రచారం చేయడం మంచి పద్దతి కాదని,ముఖ్యమంత్రి చంద్రబాబు మాటలను ప్రక్షాలన చేయాలని వైసిపి నాయకులు అన్నారు.శనివారం రచ్చబండ వద్ద గల వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ఆ పార్టి నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్వార్ధ రాజకీయ లబ్దికోసం పవిత్ర తిరుపతిలో వెలిసిన వెంకటేశ్వర స్వామిని,పవిత్ర దేవస్దానాన్ని అప్రతిష్టపాలు చేయడం ప్రజలు క్షమించరని అన్నారు.తిరుపతి లడ్డు ఎంతో పవిత్రమైనదిగా దేశ,విదేశాల ప్రజలు భావించే స్దితుల్లో ,లడ్డులో జంతువుల కోవ్వు వాడారని,ఆ నిందను మాజి ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిపై మాయని మచ్చగా నింద వేయడం దిగజారుడు రాజకీయమని అన్నారు.చంద్రబాబు చేస్తున్న లడ్డు రాజకీయంపై వెంకటేశ్వరస్వామి తప్పక శిక్షించాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి సీనియర్ నాయకులు ఒంగోలు మూర్తిరెడ్డి,జడ్ పిటిసి చేదూరి విజయబాస్కర్ ,సర్పంచ్ అరుణాబాయి,వెంకటేశ్వరరెడ్డి,ఏకుల ముసలారెడ్డి, ఒంగోలు సుబ్బారెడ్డి,రామరావు,చెన్నయ్య,తదితరులు పాల్గోన్నారు.

## భగత్ సింగ్,గుర్రం జాషువాల జయంతి వేడుక



**భట్టిప్రోలు,పెన్ పవర్ సెప్టెంబర్ 28:**

ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో అద్దేపల్లి లోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో భగత్ సింగ్,గుర్రం జాషువా ల జయంతి ని పురస్కరించుకుని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ప్రశాంతి,పాఠశాల పేరెంట్స్ కమిటీ వైస్ చైర్మన్ అమ్రేష్ లు, భగత్ సింగ్,జాషువాల చిత్రపటాలకు పూలమాలవేసిఘనంగా నివాళు లర్పించారు.ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ బాపట్ల జిల్లా ఉపాధ్యక్షులు పి. మనోజ్ కుమార్ మాట్లాడుతూ దేశ స్వాతంత్రం కోసం భగత్ సింగ్ 23 సంవత్సరాల వయసులోనే దేశం కోసం ప్రాణ త్యాగం చేశాడన్నారు.అ టువంటి వారి స్ఫూర్తిని విద్యార్థులు గుర్తించి దేశం కోసం, సమాజ హితవు కోసం పనిచేసేవారిని స్మరించుకోవడం అందరి బాధ్యత అన్నారు.జలియన్ వాలాభాగ్ సంఘటన జరిగినప్పుడు దానిని చూసి చలించిపోయి బ్రిటిష్ వారి మీద కోపం తెచ్చుకొని బ్రిటిష్ వారిని దేశం నుండి తరిమి వేసి స్వాతంత్రం సాధించుకోవాలని సహాయ నిరాకరణ ఉద్యమంలో పాల్గొని, తనకు ఉరి వేసే ముందు వరకు కూడా ప్రపంచ వ్యాప్తంగా జరుగుతున్న ఉద్యమాలను పరిశీలిస్తూ,పుస్తకాలు చదువుతూ ఉండేవారన్నారు. భారతదేశానికి స్వాతంత్రం ఎందుకు అవసరమో కోర్టులో వాదించి దేశ ప్రజలలో చైతన్యం నింపిన గొప్ప విప్లవకారుడన్నారు. అటువంటి వారిని స్ఫూర్తిగా తీసుకుని చదువుకుంటూ జ్ఞానాన్ని సంపాదిస్తూ భగత్ సింగ్ కలలు గన్న సమ సమాజ స్థాపన కొరకు విద్యార్థులు ముందుకు సాగాలని కోరారు.

## వేంకటేశ్వరస్వామి దేవాలయాల్లో వైసిపి నేతల పూజలు

**చీరాల, సెప్టెంబర్ 28,పెన్ పవర్**

మాజీ ముఖ్యమంత్రి, వైసిపి అధినేత వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశానుసారం, చీరాల వైఎస్ఆర్సీపీ ఇన్చార్జి కరణం వెంకటేష్ బాబు సూచ నల మేరకు, చీరాల 20వ వా ర్డు లక్ష్మి థియేటర్ రోడ్డు లోని, వెంకటేశ్వరస్వామి ఆలయం లో, జరిగిన పూజా కార్యక్రమా లలో, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.తిరు మల పవిత్రతను, స్వామివారి ప్రసాదం విశిష్టతను, వెంకటేశ్వ రస్వామి వైభవాన్ని, టీటీడీ పే రు ప్రఖ్యాతులను, వేంకటేశ్వర స్వామి ప్రసాదమైన లడ్డూ పవి త్రతను, ప్రక్షాళన చేసేందుకు, వైసిపి నాయకులు చీరాల ని యోజకవర్గ పరిధిలోని ఆల యాల్లో పూజలు చేశారు. ఆ యా పూజా కార్యక్రమాలలో మున్సిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు, మాజీ ఎంపీపీ గవిని శ్రీనివాసరావు, వైస్ చై ర్మన్ బొనిగల జైసన్ బాబు, వేటపాలెం మండల పార్టీ అధ్య క్షులు బొడ్డు సుబ్బారావు, కౌ న్సిలర్లు బత్తుల అనిల్, గోలి జగదీష్, కంపా అరుణ్, మా మిడాల సుబ్బారావు, బక్కా అద్దంకి రెడ్డి, ముచ్చు దేవేంద్ర, గోలి గిరిధర్, శిఖా సురేష్, శిఖా కొల్లి వెంకటేశ్వర్లు, వాసిమళ్ల బ్రదర్స్, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఛందోలు నిజామ్ సేవలకు గులాం అవుతున్న పేద ప్రజలు

### పేదలకు ఆపద అంటే అక్కడ నిజామ్ అభయ హస్తం



**పెన్ పవర్ స్టాఫ్ రిపోర్టర్ బాపట్ల సెప్టెంబర్ 28:**

గత పాలనలో కూడా పేదలకు అండగా ఎన్నో సేవా కార్యక్రమాలు కులాలు, మతాలు చూడకుండా సేవే పరమావధి గా ముందుకు సాగుతున్న వైనం పూర్వ కాలంలో నిజామ్ అనే రాజు ఉండే వాడు అని మనం చరిత్ర చదువుకున్నాం. అంటే రాజా పాలనలో ఎందరో పేదలకు సాయం చేసి వారు చరిత్ర పుటల్లో నిలిచారు. ఇదే కోవలో ఛందోలు గ్రామ వాసి టీడీపీ నాయకులు నిజామ్ తన ఉదారతను పేదల పక్షాన చూపుతూ ప్రజల మన్ననలు పొందుతున్నారు. గత ప్రభుత్వం దుల్హన్ పథకం కు చరమ గీతం పాడటం తో ఎందరో పేద ముస్లిం లు పెళ్లిళ్లు చేసుకోవటానికి ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారు. వీరి సమస్య ను తెలుసుకున్న నిజామ్ పేదలకు అండగా ఉండాలి అని ఉద్దేశ్యంతో తన రాజకీయ గురువు బాపట్ల శాసన సభ్యులు వేగేసిన నరేంద్ర వర్మ అడుగుజాడల్లో నడుస్తూ అందరికి సాయం చేస్తూ ముందుకు సాగుతున్నారు. ఈ క్రమంలో ఛందోలు గ్రామంలో అక్టోబర్ 6 వ తేదీన జరగబోవు వివాహానికి సంబంధించి శనివారం నిజామ్20000ఆర్థిక సాయం చేసి పేదలకు అండగా నేనుంటా అని నిరూపించుకున్నారు. ఇదే కాకుండా గతంలో ఎందరికో వివాహ కార్యక్రమాలకు, రంజాన్ తోఫా, క్రిస్మస్ తోఫా తదితర సేవ కార్యక్రమాలు చేసి తాను నమ్మిన.పార్టీ ని ప్రజల్లో కి తీసుకువెళ్లారు. అటు తాను నమ్మిన సిద్ధాంతానికి కట్టుబడి, తాను నమ్మిన పార్టీ లో పదవులు ఆశించకుండా ఒక సైనికునిల పని చేస్తూ అందరి మన్ననలు పొందారు. గ్రామంలో ఎన్ని అవాంతరాలు ఎదురైన ఎదురొడ్డి పేదవారికి నేనున్నాను అనే భరోసా కలిపించారు. ప్రతి కార్యక్రమంలో పార్టీ నేతలు ని కలువుకొని ముందుకు సాగుతూ అందరి ప్రశంసలు పొందుతున్నారు.ఈ కార్యక్రమంలో అన్వర్, ఆరిఫ్, సలీం, అమీరా, మీరా తదితరులు పాల్గొన్నారు.

## మాలకొండ ఆదాయం రూ 7,04,120

**వలేటివారిపాలెం పెన్ పవర్ సెప్టెంబర్ 28**

అయ్యవారి పల్లి పంచాయతీ పరిధిలోని మాలకొండ లో వెలిసియున్న శ్రీ మాల్యాద్రి లక్ష్మీనరసింహస్వామి వారికి శనివారం భక్తుల నుండి వివిధ రూపాల ద్వారా రూ 7,04,120 ఆదాయం వచ్చినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి కే వి సాగర్ బాబు ఓ ప్రకటనలో తెలిపారు. ఆలయ అర్చకులు గౌరి శంకర్, నృసింహ చార్యులు స్వామివారిని అలంకరణ చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## ఎంపీడీవో బాధ్యతలు చేపట్టిన శ్రీదేవి



**దొనకొండ సెప్టెంబర్ 28 పెన్ పవర్**

స్థానిక మండలంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా శనివారం ఎం శ్రీదేవి బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేస్తున్న వి వసంతరావు నాయక్ బదిలీపై వెళ్లారు. బాధ్యతలు స్వీకరించిన శ్రీదేవి మాట్లాడుతూ మండలాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తారని ఆమె అన్నారు. ప్రజలకు ప్రభుత్వం నుండి వచ్చే ఫలాలను చట్టపరంగా అర్హులైన వారందరికీ అందజేస్తానని, ఎవరికి ఎలాంటి సమస్య వచ్చిన నా దృష్టికి తీసుకొస్తే పరిష్కరిస్తారని అన్నారు. బాధ్యతలు చేపట్టిన మండల అభివృద్ధి అధికారి శ్రీదేవికి కార్యాలయ ఏవో ఎస్ ఎండి దావూద్ మరియు కార్యాలయ సిబ్బంది ఘన స్వాగతం పలికారు.

## గిద్దలూరుకి చెందిన ఒద్దెపోగు విజయకుమారికి డాక్టరేట్ ప్రధానం



**గిద్దలూరు పెన్ పవర్ సెప్టెంబర్ 28**

గిద్దలూరు పట్టణానికి చెందిన ఒద్దెపోగు విజయకుమారి కి శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ తిరుపతి జియాలజీ విభాగం పరిశోధక విద్యార్థి ఒద్దెపోగు విజయ కుమారి కి డాక్టరేట్ ప్రధానం చేసినట్లు వర్సిటీ పరీక్షల నియంత్రణ అధికారి దామ్లా నాయక్ తెలిపారు. విభాగ ఆచార్యులు టి.మధు మార్గదర్శకత్వంలో ఇంటిగ్రేటెడ్ హైడ్రోజియోలాజి కల్ అండ్ జియోఫిజికల్ స్టడీస్ ఆఫ్ పెద్దవంక వాటర్ షెడ్ ఏరియా గద్వాల జిల్లా, తెలంగాణ రాష్ట్రం, ఇండియా అనే అంశంపై పరిశోధన సమర్పించినందుకు ఒద్దెపోగు విజయ కుమారి కి వర్సిటీ డాక్టరేట్ ప్రధానం చేసింది. కుటుంభ సభ్యులు, స్నేహితులు అందరూ ఒద్దెపోగు విజయ కుమారి కి శుభాకాంక్షలు తెలియజేశారు.

## శ్రీ స్వామి వారి నిత్య అన్నదానం ట్రస్ట్ విరాళం -1,00,116/- రూపాయలు విరాళం





**కాణిపాకం, సెప్టెంబర్ 28 పెన్ పవర్**

స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి దేవస్థానం కాణిపాకంశ్రీ స్వామి వారి నిత్య అన్నదానం ట్రస్ట్ విరాళం -1,00,116/- రూపాయలు దాతలు రాజేంద్రప్రసాద్ , హైదరాబాద్ వాస్తవ్యులు, వీరికి స్వామివారి దర్శనం ఏర్పాట్లు చేసి తీర్థ ప్రసాదాలను అందజేసిన టెంపుల్ ఇన్స్పెక్టర్ చిట్టిబాబు, తదితరులు ఉన్నారు.

## స్వామి వారి ఆలయంలో శ్రీ లక్ష్మీ గణపతి హోమం నిర్వహించిన 45 మంది విదేశీ భక్తులు





చిత్తూరు జిల్లా, పూతలపట్టు నియోజకవర్గం, ఐరాల మండలం, కాణిపాకం లో వెలిసిన స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయక స్వామి ఆలయంలో శ్రీ లక్ష్మీ గణపతి హోమం నిర్వహించిన 45 మంది విదేశీ భక్తులు. హోమంలో పాల్గొని మంత్రాలు పట్టించిన విదేశీ భక్తులు. పలు దేశాలు విదేశీ భక్తులు రష్యా దేశాలకు చెందిన 45 మంది భక్తులు కాణిపాకం శ్రీ వినాయక స్వామి వారిని భక్తిశ్రద్ధలతో దర్శించుకున్నారు. వీరందరికీ ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేసిన ఆలయ అధికారులు. ఇండియాకి రావడమే గొప్ప అదృష్టంగా భావిస్తున్నాము. అందులో ఇండియాలో గొప్ప గొప్ప విభిన్నమైన సంస్కృతి సంప్రదాయాలు కలిగి ఉన్నది. అందులో ఈ దేవాలయానికి రావడం ఒక ప్రత్యేకత. ఈ దేవాలయంలో ఒక అతీత శక్తి ఉన్నది. అందుకే ఈ దేవాలయానికి రావడం జరిగింది. విదేశీ భక్తురాలు తెలిపారు.

# బ్యాంకు లావాదేవీలు ,సైబర్ నేరాలు పట్ల విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలి

**రోజురోజుకు పెరిగిపోతున్న ఆర్థిక నేరస్తులు ఆగడాలు - ఆర్థిక నేరస్తులు మాయ మాటలు నమ్మి మోసపోవద్దు.**

**విద్యార్థులు పోటీతత్వం అలవర్చుకొని, విద్యతోపాటు సమాజ సేవను, దేశభక్తిని అలవర్చుకోవాలి.**

**కొమరోలు యూనియన్ బ్యాంక్ మేనేజర్ షేక్ అబ్దుల్ ఫరూక్.**

**కొమరోలు లోని ఎస్ బి ఎన్ ఆర్ ఎం ఎయిడెడ్ పాఠశాలలో యూనియన్ బ్యాంక్ విజిలెన్స్ వారోత్సవాలు నిర్వహణ.**

**విద్యార్థులకు వ్యాసరచన వకృత్వ పోటీలు నిర్వహించి బహుమతులు అందించిన బ్యాంకు మేనేజర్ ఫారూఖ్.**









**కొమరోలు పెన్ పవర్ సెప్టెంబర్ 28**

విద్యార్థులు సైబర్ నేరాలు, బ్యాంకుల లావాదేవీలు, ఆన్లైన్ ట్రాన్సాక్షన్ తదితర అంశాలపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని కొమరోలు యూనియన్ బ్యాంక్ మేనేజర్ షేక్ అబ్దుల్ ఫరూఖ్ పేర్కొన్నారు .యూనియన్ బ్యాంక్ విజిలెన్స్ వారోత్సవాలను పురస్కరించుకొని శనివారం కొమరోలు లోని ఎస్ బి ఎన్ ఆర్ ఎం ఎయిడెడ్ పాఠశాలలో విజిలెన్స్ వారోత్సవాలను నిర్వహించారు .ఆ సందర్భంగా ఆ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు వ్యాసరచన ,వకృత్వ పోటీలు నిర్వహించి బ్యాంకు మేనేజర్ స్వయంగా పర్యవేక్షించారు. అనంతరం బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమానికి ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు బివి సుబ్బారెడ్డి అధ్యక్ష వహించగా, యూనియన్ బ్యాంక్ మేనేజర్ ఫరూక్ ,ఆ పాఠశాల కరస్పాండెంట్ బంధుగుల నారాయణరెడ్డి, యస్ బి ఎన్ ఆర్ ఎం ఇంగ్లీష్ మీడియం పాఠశాల ప్రిన్సిపాల్ ఏరువ రేవతి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఆ సందర్భంగా బ్యాంకు మేనేజర్ ఫారూఖ్ మాట్లాడుతూ సమాజంలో రోజురోజుకు సైబర్ నేరాలు పెరిగిపోతున్నాయని, ఆర్థిక నేరస్తులు మాయమాటలు చెప్పి ప్రజలను మోసగిస్తున్నారని, అందువల్ల విద్యార్థులు వాటిపట్ల సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని ఆయన తెలిపారు. ఆన్లైన్ గేమ్స్ ఆడవద్దని అది కేవలం యువతను మోసం చేసేందుకే జరుగుతున్నాయనే వాస్తవాన్ని గుర్తించాలన్నారు. ఆన్లైన్ గేమ్ల బారినపడి అనేక మంది యువకులు యువతులు, వారి కుటుంబాలు ఆర్థికంగా తీవ్రంగా నష్టపోవడమే కాకుండా కొందరు మానసిక ఒత్తిడి గురై ప్రాణాలు కూడా తీసుకుంటున్న సంఘటనలు జరుగుతున్నాయన్నారు. విద్యార్థులు విద్యుత్ తో పాటు సమాజసేవ దేశభక్తిని అలవర్చుకుంటూ ,సమాజంలో జరుగుతున్న మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని ,అంతేకాక సైబర్ నేరాలు, ఆర్థిక నేరస్తులు అవలంబిస్తున్న పలు రకాల నేరాల పట్ల తల్లిదండ్రులకు ,ఇరుగుపొరుగు వారికి విద్యార్థులు అవగాహన కల్పించాలన్నారు .బ్యాంకు లావాదేవీల పట్ల కూడా విద్యార్థులు చిన్నతనం నుంచే అవగాహన పెంచుకోవాలన్నారు. ఎట్టి పరిస్థితిలో కూడా బ్యాంక్ అధికారులు ఖాతాదారుల నుంచి ఓటిపి నెంబర్లు ,ఏటీఎం పిన్ నెంబర్లు, బ్యాంకు ఖాతా నెంబర్లు తదితర వాటిని అడగరని ,అలా అడిగారంటే వారు కేవలం మోసగాళ్లేనని గుర్తించాలన్నారు. అలాంటి సందర్భాలలో పోలీసులకు సమాచారం అందించాలన్నారు. అనంతరం వకృత ,వ్యాసరచన పోటీలలో విజేతలుగా నిలిచిన విద్యార్థిని విద్యార్థులకు బ్యాంకు మేనేజర్ ఫారుక్ ,హెడ్మాస్టర్ సుబ్బారెడ్డి, ప్రిన్సిపాల్ రేవతి తదితరులు బహుమతులు అందించి అభినందించారు. తమ పాఠశాలలో యూనియన్ బ్యాంక్ విజిలెన్స్ వారోత్సవాలను నిర్వహించడం అభినందనీయమని , బ్యాంకు మేనేజర్ ఫరూక్ కు కరస్పాండెంట్ నారాయణరెడ్డి, హెడ్మాస్టర్ సుబ్బారెడ్డి ,ప్రిన్సిపాల్ రేవతి ధన్యవాదాలు తెలుపుతూ ఘనంగా సన్మానించారు. ఆ కార్యక్రమంలో ఆ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయిని ,ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## మతాలను రెచ్చగొడుతున్న ముఖ్యమంత్రి చంద్రబాబు

*చంద్రబాబుకు సుబుద్ధి ప్రసాదించాలని కోరుతూ ఆంజనేయ స్వామి దేవాలయంలో పూజలు నిర్వహించి వైసీపీ నాయకులు*



**పుల్లల చెరువు పెన్ పవర్ సెప్టెంబర్ 28**

తిరుపతి లడ్డులో కల్తీ నెయ్యి వాడకం జరిగిందంటూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కులమతాల మధ్య చిచ్చు రేపుతున్నాడని పుల్లల చెరువు వైసీపీ నాయకులు అన్నారు. శనివారం పుల్లల చెరువు మండల కేంద్రంలో అభయాంజనేయ స్వామి దేవాలయంలో చంద్రబాబుకు సుబుద్ధి ప్రసాదించాలని కోరుతూ పుల్లల చెరువు మండల నాయకులు పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత పది రోజులుగా దేవుడిని రాజకీయాల్లోకి లాగారని ఆవేదన వ్యక్తం చేశారు. తిరుమల తిరుపతి దేవస్థానం పంపిణీ చేసే ప్రసాదం లడ్డూలో కల్తీ జరిగిందని ఆరోపిస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కులమతాల మధ్య చిచ్చు పెడుతున్నాడని ఆరోపించారు. చంద్రబాబు అధికారంలోకి వచ్చిన తర్వాత జూన్ 12వ తేదీన నెయ్యి సప్లై చేయడం మొదలు పెట్టారని తెలిపారు. తిరుమల తిరుపతి దేవస్థానం ప్రత్యేక నిబంధన ప్రకారం నెయ్యి ట్యాంకర్లను తనిఖీలు చేసి లడ్డులో వినియోగిస్తారని తెలిపారు. జులై 12వ తేదీన నాలుగు ట్యాంకర్లు లో కల్తీ జరిగినట్లు నిర్ధారణ కావడంతో వాటిని వెనక్కి పంపారని తెలిపారు. జూలై 17న టెస్టులకు పంపితే జూలై 23 న కల్తీ జరిగినట్లు రిపోర్టులు వచ్చాయి అప్పుడు వాటిపై ఎందుకు చర్యలు తీసుకోలేదని ప్రశ్నించారు. నిజంగానే కల్తీ జరిగితే జులై 24వ తేదీన సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలి కదా అని ప్రశ్నించారు. మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి టీటీడీకి సప్లై చేసే నెయ్యి టెండర్లు 6 నెలలకు ఒకసారి కాల్ ఫర్ చేస్తారని వివరించారు. చంద్రబాబు అధికారంలోకి వచ్చిన తర్వాత 15 సార్లు నెయ్యి రిజెక్ట్ అయిందని, అలాగే జగన్ పాలనలో కూడా 18 సార్లు నెయ్యి కల్తీ చేసిన వాటిని రిజెక్ట్ చేశారని తెలిపారు. కుల మతాల మధ్య చిచ్చు రేపేందుకే కుట్రచేసి తిరుపతి ప్రసాదంలో కల్తీ జరిగినట్లు ఆరోపిస్తున్నారని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 100 రోజుల పాలన పై ప్రజలలో అసంతృప్తి ఉందని దానిని కప్పిపుచ్చుకునేందుకు తిరుపతి లడ్డు వివాదం తెరపైకి తీసుకొచ్చారని అన్నారు. మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాదయాత్రలో తిరుమల తిరుపతి దేవస్థానం సందర్శించారని, అలాగే సీఎంగా బ్రహ్మోత్సవాల సమయంలో స్వామివారికి పట్టు వస్త్రాల సమర్పించినప్పుడు లేని డిక్లరేషన్ ఇప్పుడు ఎందుకు సమర్పించాలని ప్రశ్నించారు. దేవుడిని రాజకీయాల్లోకి తీసుకువచ్చి కులమతాల మధ్య చిచ్చు రేపి మత ఘర్షణ సృష్టించడం తగదని అన్నారు. టీటీడీ లడ్డు కల్తీ వ్యవహారంపై సి.బి.ఐ ఎంక్వైరీ మరియు జ్యూడిషియల్ ఎంక్వయిరీ వెయ్యాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల వైసీపీ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## నేతాజీ సేవాసమితి ఆధ్వర్యంలో అక్టోబర్ 2న ఉచిత టెట్ నమూనా పరీక్ష....!

**చీరాల, సెప్టెంబర్ 28,పెన్ పవర్**



చీరాలలో గాంధీ జయంతి రోజు, నేతాజీ సేవా సమితి, పేరాల వారి ఆధ్వర్యంలో, తేల ప్రోలు వీరయ్య, వెంకాయమ్మ ఆర్య వైశ్య కల్యాణ మండపం వారి సహకారంతో,ఉచిత టెట్ నమూనా పరీక్ష నిర్వహిస్తున్నట్లు, నేతాజీ సేవా సమితి అధ్య క్షులు చుండూరి కృష్ణ మూర్తి, ప్రధాన కార్యదర్శి పవని భాను చంద్రమూర్తి లు తెలిపారు.సైకా లజి మాల్యాద్రిరెడ్డి పర్యవేక్షణ లో, కనిగిరి టీచర్స్ అకాడమి వారి, ఉచిత టెట్ నమూనా పరీక్షలు, పేరాల స్టార్ స్టూడి యో పక్కవీధిలోని, తేలప్రోలు వీరయ్య, వెంకాయమ్మ ఆర్య వైశ్య కల్యాణ మండపంలో జరుగుతాయన్నారు. గ్రాండ్ టెస్ట్ - ఆఫ్ లైన్ లో జరుగుతుం దని, ప్రశ్నాపత్రం తెలుగు అం డ్ ఇంగ్లీష్ మీడియంలో ఇవ్వబడుతుందన్నారు. పేపర్ - 1 (ఎస్.జి.టి.), పేపర్ -2(మ్యా థ్స్ అండ్ సైన్స్ ), పేపర్ - 2 (సోషల్ స్టడీస్ )ల నమూనా పరీక్షలు నిర్వహిస్తున్నామన్నా రు. నమూనా పరీక్షలు అక్టోబ ర్ 2వ తేది ఉదయం10 గంట ల నుండి ప్రారంభించబడతా యన్నారు. ఉద్యోగార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పూర్తి వివరాలకి 8121445688 నంబర్ లో సంప్రదించాలన్నా రు. టెట్ - డిఎస్సీ ఆన్లైన్లో ఎగ్జా మ్స్ వ్రాయాలనుకునేవారు, గూగుల్ ప్లేస్టోర్ నుండి, టీచర్స్ అకాడమీ కనిగిరి యాప్ ను, డౌన్లోడ్ చేసుకుని రాయవచ్చని తెలిపారు.

## చీరాల సెయింట్ ఆన్స్‌లో జెన్ ఏఐ పై విజయవంతంగా ముగి సిన వర్క్ షాప్

**చీరాల, సెప్టెంబర్ 28,పెన్ పవర్**

చీరాల సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీలో, జెనరేటివ్ ఎఐ పై మూడు రోజుల వర్క్ షాప్ ను, విజయవంతంగా నిర్వహించినట్లు కళాశాల సెక్రటరీ వనమా రామకృష్ణారావు, కర స్పాండెంట్ శ్రీమంతుల లక్ష్మణ రావు లు తెలిపారు. జెనరేటివ్ ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ అం డ్ అప్లికేషన్స్ పై,మూడు రోజు ల వర్క్ షాప్ ను, ఆర్టిఫిషియ ల్ ఇంటలిజెన్స్ అండ్ మెషీన్ లెర్నింగ్(ఎ.ఐ.యం.ఎల్) విభాగంలో, రెండవ, మూడవ సంవ త్సరం చదువుతున్న విద్యార్థు లకు, డాటా వ్యాలి సంస్థ వారి ఆధ్వర్యంలో నిర్వహించినట్లు, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె. జగదీష్ బాబు తెలిపారు. ఈ వర్క్ షాప్ లో డాటా వ్యాలికు చెందిన సౌజన్య, జాహ్నవి, చక్రవర్తి వారి టీమ్ పాల్గొన్నట్లు తెలిపారు. ఈ వర్క్ షాప్ లో బి.టెక్, ఎ.ఐ.యం.ఎల్ విద్యా ర్థులు 140 మంది పాల్గొన్నార న్నారు. కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ, ఈ వర్క్ షాప్ లో జెనరేటివ్ ఎఐను, ఆధునిక సాఫ్ట్వేర్ అప్లికేషన్స్తో, ఎలా ఉపయోగిస్తారో, విద్యార్థులకు అవగాహన కల్పించారని తెలి పారు.విద్యార్థులకు జనరేటివ్ ఎఐ,యల్.యల్.యమ్ మోడ ల్స్ పై అవగాహనకల్పించి, వా టిపై ప్రయోగాలను నిర్వహిం చారని (ఎ.ఐ.యం.ఎల్) విభా గాధిపతి డాక్టర్ సిహెచ్.కిషన్ పేర్కొన్నారు. విద్యార్థులకు మెషీన్ లెర్నింగ్, డీప్ లెర్నింగ్,



మోడల్స్ పై అవగాహన కల్పిం చి, చాట్ జి.పి.టి, జెమిని ఎ. ఐ, వీటి అనుసంధానం తో, ఇండస్ట్రీలకు అవసరమైన ప్రయోగాలను నిర్వహించినట్లు తెలిపారు. జెనరేటివ్ ఎఐ పై అవగాహన పెంపొందించుకుని, నేర్చుకోవటం వలన డెసి షన్ మేకింగ్ ను, సమర్ధవంతం గా నిర్వహించి, సరియైన సూ చనలను, చర్యలను చేపట్టిన ట్లైతే, సాఫ్ట్వేర్లను సమర్ధవం తంగా నిర్వహించవచ్చునని తెలిపారు. తద్వారా వారి ఉద్యోగ అవకాశాలు పెరుగు తాయని, ఆధునిక పరిజ్ఞానా న్ని ఉపయోగించుకొని, కొత్త సాఫ్ట్ వేర్లను అభివృద్ధి చేయ వచ్చున్నారు. బి.టెక్ విద్యార్థు లు ఈ వర్క్ షాప్ కు హాజర వ్వటం ఎంతో ఉపయోగకర మని, వారి ఉద్యోగ అవకాశా లు మెరుగు పడటానికి, ఈ వర్క్ షాప్ దోహద పడుతుం దని, ఆర్టిఫిషియల్ ఇంటలిజె న్స్ అండ్ మెషీన్ లెర్నింగ్ విభాగాధిపతి తెలిపారు. వర్క్ షాప్ లో అత్యుత్తమ ప్రతిభ కనబరచిన విద్యార్థులకు, ప్రోత్సాహక బహుమతులను అందజేశారు. ఈ వర్క్ షాప్ కు డాక్టర్ పి.యస్ నవీన్ కు మార్, సిహెచ్. సురేష్ కుమార్ లు కన్వీనర్లుగా వ్యవహరిం చారు.

*On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, Published at D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS, D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Editor: G.APPARAO, (Responsible for selection of news under the PRB Act ) RNI : APTEL/2014/58046 e-mail:penpower9@gmail.com*

# స్వయం ఉపాధికి కొండంత అండగా కేంద్ర పథకాలు

### విజయవాడ వరద బాధితుల సహాయార్థం మోటార్ వెహికల్ అసోసియేషన్ విరాళం

### ప్రత్తిపాటి పుల్లారావుకు రూ.లక్ష చెక్కు అందించిన అసోసియేషన్ సభ్యులు: ప్రత్తిపాటి





**చిలకలూరిపేట పెన్ పవర్ ప్రతినిధి సెప్టెంబర్ 28 :**

పేదల స్వయం ఉపాధి, ఆర్థిక స్వావలంబనకు కొండంత అండగా కేంద్ర ప్రభుత్వం ఎన్నో పథకాలు అందిస్తోందని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు మాజీమంత్రి, తెలుగుదేశం పార్టీ చిలకలూరిపేట ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు. ప్రధానమంత్రి ఉపాధి కల్పన కార్యక్రమం – పీఎంఈజీపీనే ద్వారానే చిన్నచిన్న వ్యాపారాలను నుంచి సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల స్థాయి వరకు లబ్ది పొందే అవకాశం ఉందన్నారు. కాస్త అవగాహనతో వాటిని ఉపయోగించుకోగలిగితే ముఖ్యమంత్రి చంద్రబాబు కోరుకుంటున్న పేదరికం లేని ఆంధ్రప్రదేశ్ స్వప్నాన్ని త్వరలోనే చూస్తామన్నారు. విజయవాడ వరద బాధితులకు అండగా నిలుస్తూ చిలకలూరిపేట మోటార్ వెహికల్ అసోసియేషన్ సభ్యులు సీఎం సహాయ నిధికి రూ.లక్ష విరాళం అందించారు. శనివారం స్థానిక కేబీ రోడ్‌లో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో విరాళానికి సంబంధించిన చెక్కును ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావుకు అందజేశారు. వరద బాధితుల సహాయార్థం వచ్చిన రూ.లక్ష చెక్కును ముఖ్యమంత్రి సహాయ నిధికి పంపుతున్నట్లు ప్రత్తిపాటి తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఎమ్మెల్యే ప్రత్తిపాటి మోటార్ వెహికల్ అసోసియేషన్‌కు చెందిన కార్మికులు వారి కష్టాన్ని విరాళంగా అందించారని, వారు అందించింది కోట్లాది రూపాయలకు సమానమని తెలిపారు. ఇలాంటి ఎంతోమంది సహృదయంతో చేస్తున్న సాయం కారణంగానే స్వల్ప వ్యవధిలో సీఎం సహాయనిధికి 400కోట్లకు పైగా విరాళాలు సేకరించి కొత్త చరిత్ర సృష్టించగలిగామన్నారు. మోటార్ కార్మికులకు సంబంధించి స్థానికంగా ఆటోనగర్‌లో ధర తగ్గించి ఎంఎస్ఎంఈ వసతులన్నీ కల్పి స్తామని హామీ ఇచ్చారు. అవకాశం ఉన్నంతవరకు బ్యాంకు రుణాలు కూడా ఇప్పించి కేబీ రోడ్‌లో ఉన్న ఆటోకార్మికుల్లో ఆసక్తి ఉన్న అందరిని ఆటోనగర్‌కు మార్చే ప్రయత్నం చేస్తామన్నారు. కేబీ రోడ్‌లో ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా కొంత వెనక్కి జరగమని చెప్పామని, ఎవరిని నష్టపోమని చెప్పలేదని, ఎవరైనా నష్టపోయినట్లు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని చెప్పారు. ప్రజలు సహకరించడం వల్లనే పట్టణంలో ఒక చుక్కనీరు కూడా నిలబడకుండా చేశామన్నారు. ఒకరికి నష్టపరిస్తే వచ్చేది ఏమీలేదని, అందరు కష్టపడి తనను గెలిపించారన్నారు. ప్రధానమంత్రి ఉపాధి కల్పన కార్యక్రమం లాంటివి ఎన్నో పథకాలు ఉన్నాయని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వ్యాపారాలు చేసుకునే అందరికీ ఆ పథకం అందుబాటులో ఉంటుందన్నారు. బ్యాంకుల్లో సహకరించకపోతే తనతో పాటు ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు కలెక్టర్‌తో మాట్లాడి రుణ సదుపాయం కల్పించేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. ఏడో తరగతి చదివిన తర్వాతనే బ్యాంకు రుణాలు ఇచ్చే అవకాశాలు ఉన్నాయన్నారు. ఇలాంటి వాటిని సద్వినియోగం చేసుకుంటే ఆర్థికంగా ఎదిగేందుకు అవకాశం ఉంటుందన్నారు. నెల రోజుల తర్వాత బ్యాంకర్లతో ముఖ్యమంత్రి సమీక్షించిన తర్వాత లబ్ధిదారులకు టిడ్కో ఇళ్లను కేటాయిస్తామని, ఎవరైతే అక్కడికి వెళ్లి చేరతారో వారికే అందిస్తామన్నారు. మొత్తం 5,520 టిడ్కో ఇళ్లు ఉన్నాయని, ఇప్పుడు 2 వేలమంది ఉంటున్నారని, మిగిలిన వారు ఎవరు చేరతామంటే వారికే ఇల్లు ఇస్తామని స్పష్టం చేశారు. 300 అడుగుల ఇల్లు అయితే పూర్తిగా ఉచితమని, రూపాయి కూడా కట్టేపని లేదని, 365, 430 అడుగుల ఇంటికి మాత్రమే డబ్బులు కట్టాలని తెలిపారు. ఎన్ని వాయిదాల్లో డబ్బులు చెల్లించాలో బ్యాంకర్లతో సీఎం మాట్లాడుతున్నారని, దానిపై స్పష్టత వచ్చిన తర్వాత ఎవరు చేరితే వారికే ఇల్లు ఇస్తామన్నారు. తాము తీసుకున్నాం, అద్దెకు ఇచ్చుకుంటాం, అమ్ముకుంటామంటే కుదరదని, చేరేవారికి ఇస్తామని, అక్కడ అన్ని వసతులు కల్పిస్తున్నామని వెల్లడించారు. అక్కడే పాఠశాల, ఆస్పత్రి, షాపింగ్ కాంప్లెక్స్, కమ్యూనిటీ హాల్, చర్చి, మసీదు, దేవాలయం, మినరల్ వాటర్ సహా అన్నీ సౌకర్యాలు ఉండేలా చేయబోతున్నామని వివరించారు. చేతివృత్తుల వారికి అక్కడే గదులు కూడా కట్టించి ఇవ్వబోతున్నామని తెలిపారు. అక్కడ ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు జరిగినా ఒప్పుకోబోమని, పోలీస్ అవుట్ పోస్ట్ పెడుతున్నామని, రెండు లైన్ల రహదారి వేస్తున్నామన్నారు. రెండు లైన్ల రహదారి నిర్మాణం పూర్తయిన తర్వాత చెరువుకు, టిడ్కో గృహ సముదాయానికి మధ్య వాకింగ్ ట్రాక్ కూడా పెడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ షేక్ రఫాని పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు పఠాన్ సమాద్ ఖాన్, పట్టణ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి మద్దు మాల రవి.రాష్ట్ర తెలుగుదేశం పార్టీ నాయకులు మద్ది బోయిన శివ, టీడీపి నాయకులు పఠాన్ షెంషర్ ఖాన్, ముల్లా కరిముల్లా,ఖాదర్ వలీ,మొహియుద్దీన్, కౌన్సిలర్ మౌలాలి,మోటార్ వెహికల్ యూనియన్ సభ్యులు.అంజుమాన్ కమిటీ అధ్యక్షుడు జాన్ పిరా తదితరులు పాల్గొన్నారు.

## రోహన్ కుమార్ చిత్రపటానికి ఇంటూరి రాజేష్ నివాళులు





**కందుకూరు పెన్ పవర్, సెప్టెంబర్ 28**

కందుకూరు పట్టణంలోని మాజీ మున్సిపాలిటీ చైర్మన్ దివి లింగయ్య నాయుడు సోదరడు దివి రోహిణి కుమార్ దశ దిన కార్యక్రమం లో తెలుగుదేశం పార్టీ నెల్లూరు పార్లమెంట్ ఉపాధ్యక్షులు ఇంటూరి రాజేష్ పాల్గొని నివాళులర్పించారు.

## పెట్రెగిపోతున్న విధి కుక్కల స్వైర విహారం

### భయాందోళన లో ప్రజలు...

**చిలకలూరిపేట పెన్ పవర్ ప్రతినిధి సెప్టెంబర్ 28 :**

పట్టణంలో రోజు రోజుకి విధి కుక్కల బెడద తీవ్ర రూపం దాలుస్తుంది.ప్రధాన విధులలో 10ల సంఖ్యలో గుంపులు గుంపులుగా విధి కుక్కలు దర్శనమిస్తున్నాయి. రోడ్లపై వెళ్లే బైకులను, పాదచారులను, పాఠశాలకు వెళ్లే విద్యార్థులను వెంటపడుతూ భయాందోళనకు గురి చేస్తున్నాయి, బైకులు కార్లు సైతం వెంటపడుతూ ఇబ్బంది పెడుతూ ఉన్నాయి. చీరాల రోడ్డులో శనివారం నాడు పాఠశాలకు వెళ్లి నడిచి వస్తున్న 11 ఏళ్ల బాలికను విధి కుక్కలు అకస్మాత్తుగా వెంబడించటంతో ఆ బాలిక తప్పించుకుందామని పరిగెత్తి క్రిందపడి మోకాళ్ళకు , చేతులకు పాదాలకు స్వల్ప గాయాలయ్యాయి, ఈ ఘటనలో ఎటువంటి ప్రమాదం లేకపోవడం తో ఆ బాలిక తల్లి దండ్రులు ఊపిరి పీల్చుకున్నారు. గడచిన 5 సంవత్సరాలుగా వీధి కుక్కలు రోజు రోజుకు వార్డుల పరిధిలో తన సంతతిని పెంచుకుంటూ వందలాది గా తయారవుతున్నాయి. ఎట్లా తయారయ్యాయి అంటే వేళ పాళ లేదు గుంపులు గుంపులుగా తిరుగుతూ ఆహారం కోసం తలుపులు వేయనీ ఇళ్లలో సైతం వెళ్లి భయభ్రాంతుల గురి చేస్తున్నాయి. అధికారులు ఎవరు వీటిపై ఎలాంటి చర్యలకు ఉపక్రమించక పోవడంతో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నామని ఆవేదన చెందుతున్నారు. ఇప్పటికైనా విధి కుక్కల బారి నుండి ఏదో ఒకటి చేసి కాపాడాలని పుర ప్రజలు అధికారులను వేడుకుంటున్నారు.



# హిందూ దర్మం పట్ల జగన్‌కుగౌరవం లేదు..!

### రాష్ట్రంలో అలజడులు సృష్టించేందుకు జగన్ కుట్రలు

### డిక్లరేషన్ మీద సంతకం చేసి తిరుమల వెళ్ళడానికి జగన్ కు వచ్చిన ఇబ్బంది ఏమిటి..?

### జనసేన పార్టీ సెంట్రల్ ఆంధ్ర కో-కన్వనర్ పెంటేల బాలాజి

**చిలకలూరిపేట పెన్ పవర్ ప్రతినిధి సెప్టెంబర్ 28**



శాంతియుతంగా ఉన్న రాష్ట్రంలో అలజడులు సృష్టించేందుకు జగన్ కుట్ర చేస్తున్నారని జనసేన పార్టీ సెంట్రల్ ఆంధ్ర కో–కన్వనర్ పెంటేల బాలాజి ఆరోపించారు. శనివారం ఆయన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో బాలాజి మాట్లాడుతూ కలియుగ ప్రత్యక్ష దైవం వేంకటేశ్వరస్వామిపై విశ్వాసం ఉందని డిక్లరేషన్ ఇచ్చి దర్శనానికి వెళ్లడం వైపీపీ జగన్‌కు ఏ మాత్రం ఇష్టం లేదని, అందుకే ఆయన తిరుమల ప్రయాణం రద్దు చేసుకున్నారని చెప్పారు. తిరుమల వెళ్లకుండా సాకులు వెతుక్కుంటూ, కావాలని కూటమి ప్రభుత్వంపై బురద జల్లే ప్రయత్నం చేస్తున్నారని వెల్లడించారు. హిందూ ధర్మాన్ని గౌరవించలేని వారు, సంప్రదాయాలను పాటించలేని వారు, ఆచార వ్యవహారాలకు విలువ ఇవ్వలేని వారు కేవలం తమ రాజకీయ ప్రయోజనాల కోసమే ఇటువంటి మత విద్వేషాలు రెచ్చకొట్టే యాత్రలకు శ్రీకారం చుడతారని మండిపడ్డారు.


**జగన్‌కు హిందూ దర్మం పట్ల గౌరవం లేదు..**

అన్య మతస్తులు తిరుమల శ్రీవారి దర్శనానికి వెళ్ళాలి అనుకుంటే వారు ఖచ్చితంగా తమకు ఆ దేవ దేవుడు వెంకటేశ్వర స్వామి మీద పూర్తి నమ్మకం ఉంది అంటూ ఒక డిక్లరేషన్ ఫామ్ మీద సంతకం చెయ్యవలసి ఉంటుందన్నారు. . అయితే గత ఐదేళ్లుగా జగన్ ముఖ్యమంత్రిగా ఎన్ని సార్లు తిరుమలకు వెళ్లిన ఈ సంప్రదాయాన్ని కాలరాస్తూ యథేచ్ఛగా తిరుమల శ్రీవారి దర్శనానికి వెళ్లారని గుర్తు చేశారు. . ఇప్పుడు కూడా అదే ఆనవాయితీని కొనసాగించాలి అని వైసీపీ నేతలు భావించినా, ఇప్పుడున్న పరిస్థితులలో డిక్లరేషన్ లేకుండా తిరుమల దర్శనం అంటే అది సాధ్యమయ్యే పనికాదని ముందుగానే గ్రహించిన మాజీ ముఖ్య మంత్రి తోకముడిచి తన తిరుమల పర్యటనను రద్దు చేసుకున్నారని వివరించారు. తిరుమల సంప్రదాయాన్ని పాటిస్తూ తిరుమల స్వామి వారి దర్శనం పూర్తి చేసుకోవాలని మాత్రమే ప్రభుత్వ పెద్దలు ప్రకటించారని వెల్లడించారు. అసలు తిరుమల సంప్రదాయం ప్రకారం డిక్లరేషన్ మీద సంతకం చేసి తిరుమల వెళ్ళడానికి జగన్ కు వచ్చిన ఇబ్బంది ఏమిటి.? అని ప్రశ్నించారు. గతంలో తిరుమలలో సోనియాగాంధీ, ఏపీజే అబ్దుల్ కలాం డిక్లరేషన్‌పై సంతకం చేసి స్వామి వారిని దర్శించుకున్నారని గుర్తు చేశారు. జగన్‌కు హిందూ దర్మం పట్ల గౌరవం లేదన్న విషయం ఈ సంఘటనతో తేలిపోయిందన్నారు.

# వసతి గృహాల తనిఖీ చేసిన ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఏ. ఓంకార్







**గిద్దలూరు పెన్ పవర్ సెప్టెంబర్ 28**

ఆంధ్రప్రదేశ్ స్టేట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ అమరావతి ఆదేశాలను మేరకు గిద్దలూరు మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో గిద్దలూరు లోని ఏపీ ట్రైబల్ వెల్ఫేర్ బాలికల స్కూలు హాస్టల్ , సోషల్ వెల్ఫేర్ ఎస్సీ బాలికల వసతి గృహం ఒకటి , సోషల్ వెల్ఫేర్ ఎస్సీ కాలేజీ బాలికల వసతి గృహమును గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఏ. ఓంకార్ ఆకస్మికముగా తనిఖీ చేశారు .హాస్టల్లోని సౌకర్యముల పట్ల, అపరిశుభ్రత పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. కిటికీలకు బాత్రూములకు తలుపులు లేకపోవడం పట్ల విచారం వ్యక్తం చేశారు . సీసీ కెమెరాలు తప్పనిసరిగా ఉండాలని, లేనిచో భద్రత ఉండదని తెలియజేశారు సరైన రక్షణ గల కాంపౌండ్ వాల్ లేకపోవడం విచారకరమన్నారు. మంచి గాలి, వెలుతురు గల రూములు , వాన నీరు కురవకుండా సరైన వసతులు కల్పించాలని ఆదేశించారు. త్రాగునీటికై తప్పనిసరిగా ఆర్వో ప్లాంట్ గాని మినరల్ వాటర్ గాని అందజేయాలన్నారు. తెలుగు , లెక్కల టీచర్స్ లేని చోట త్వరగా వారిని నియమించు కోవాలని ఆదేశించారు. విద్యార్థులకు మంచి ఆహారం, మంచినీరు మొదలగు సరైన వసతులను కల్పించాలని తెలియజేశారు .వారి ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలన్నారు. తదుపరి జరిగిన న్యాయ విజ్ఞాన సదస్సులో రైట్ టు ఎడ్యుకేషన్, లీగల్ సర్వీసెస్ అథారిటీ యాక్ట్, ఉచిత లీగల్ ఎయిడ్ గురించి ,టోల్ ఫ్రీ నెంబర్ 15100 గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు .ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కె .రామ్ నాయక్ వార్డెన్ బి జయమ్మ లక్ష్మీపూర్ణిమ ,బేబీ , విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం సబ్ జైలును అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి బి .మేరీ సారా దానమ్మ ఆకస్మికంగా తనిఖీ చేశారు. విచారణ ఖైదీలకు అందుతున్న సౌకర్యములను పరిశీలించారు .విచారణ ఖైదీలకు బెయిల్ వేసుకునే హక్కు ఉందన్నారు .ఆర్థిక స్తోమత లేని వారికి ఉచితంగా న్యాయవాదిని ఏర్పాటు చేస్తామని, మండల న్యాయ సేవాధికార సంస్థ వారికి సబ్ జైల్ ద్వారా అర్జీ పంపుకోవాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో సబ్ జైల్ సూపరెండేంట్ యూ. లింగారెడ్డి.పారా లీగల్ వాలంటీర్ అద్దంకి మధుసూధనరావు మరియు జైలు సిబ్బంది పాల్గొన్నారు.

## మంచి చేసే వారికి సాయి ఆశీస్సులు ఎప్పుడూ ఉంటాయి : ప్రత్తిపాటి

### షిర్డీ సాయిబాబా జయంతి సందర్భంగా శ్రీ దత్తసాయి సన్నిధిలో ప్రత్తిపాటి పూజలు



**చిలకలూరిపేట పెన్ పవర్ ప్రతినిధి సెప్టెంబర్ 28 :**

ప్రజలకు మంచి చేసేవారికి, అందరు మంచినీ కోరుకునే వారికి ఆ షిర్డీసాయి ఆశీస్సులు ఎల్లప్పు డూ ఉంటాయన్నారు మాజీమంత్రి, తెలుగుదేశం పార్టీ చిలకలూరిపేట ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లా రావు. ప్రతిఒక్కరూ సుఖ సంతోషాలతో అభివృద్ధి చెందుతూ మంచి ఆరోగ్యంతో ముందుకు నడవాలని, అందరికీ సాయి ఆశీస్సులు ఉండాలని ఆకాంక్షించారు. శనివారం చిలకలూరిపేట సుబ్బయ్యతోటలోని శ్రీ దత్తసాయి సన్నిధిని ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు దర్శించుకున్నారు. షిర్డీ సాయిబాబా 189వ జయంతి సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. బాబాకు ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ నిర్వాహకులు ఏర్పాటు చేసిన కేక్‌ను కట్ చేశారు. జయజయ సాయి ట్రస్టు ద్వారా సేవాగుణం కలిగిన పలువురికి శ్రీసాయి మహానుభావ ఉత్తమ సేవా పురస్కారాలను ఎమ్మెల్యే ప్రత్తిపాటి చేతుల మీదుగా అందించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన ప్రతిఒక్కరు ఆనందంగా ఉండాలని సాయిబాబాను వేడుకున్నా అన్నారు. తెలుగు రాష్ట్రాల్లోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన అందరికి అభినందనలు తెలిపారు.

## పరిసరాల శుభ్రతపై విద్యార్థుల్లో అవగాహన కల్పిస్తున్న డాక్టర్ గొట్టిపాటిలక్ష్మి





**దర్శి, పెన్ పవర్ సెప్టెంబర్ 28**

పరిసరాల పరిశుభ్రతపై విద్యార్థుల్లో అవగాహన కల్పించి ప్రజారాజ్యానికి పెద్దపీట వేయాలి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి స్వచ్ఛ సేవ 2024 కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రమైన దొనకొండ పాఠశాలలో శనివారం ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. విద్యార్థులు ఆరోగ్యం పట్ల అప్రమత్తతతో శుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. మన జాగ్రత్త మన ఆరోగ్యమన్నారు మరుగుదొడ్లను శుభ్రంగా ఉంచుకోవడం, చేతులు పలుసార్లు శుభ్రం చేసుకోవడం, మురికి నీరు ఉన్న ప్రాంతాలలో దూరంగా ఉండడం, దోమల కొట్టకుండా జాగ్రత్తలు తీసుకోవడం ఇలా పరిసరాల పరిశుభ్రత ద్వారా మన ఆరోగ్యాన్ని మంచి సమాజాన్ని నిర్మించవచ్చన్నారు. విద్యార్థులు చైతన్యంతో స్వచ్ఛతకు ప్రాధాన్యత ఇవ్వాలని తల్లిదండ్రుల్లో కూడా చైతన్యాన్ని కలిగించాలని ఆమె కోరారు మన ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు , ఉప ముఖ్యమంత్రివర్యులు పవన్ కళ్యాణ్ విద్య ఐటీ శాఖ మాత్యులు నారా లోకేష్ బాబు గారు పాఠశాలల పరిశుభ్రతపై అత్యంత ప్రాధాన్యతనిస్తున్నారని ఆమె వివరించారు. పర్యావరణ పరిరక్షణ పరిసరాల పరిశుభ్రత తోనే మంచి సమాజాన్ని నిర్మించవచ్చునని ఆమె వివరించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల, ఉపాధ్యాయులు, వారితో పాటు వివిద హోదాల్లో ఉన్న టిడిపి, జనసేన, బిజెపి నాయకులు ఉన్నారు.

## జిల్లాస్థాయి క్రీడలకు చుండి మోడల్ స్కూల్ విద్యార్థులు ఎంపిక

**వలేటివారిపాలెం పెన్ పవర్ సెప్టెంబర్ 28**

చుండి మోడల్ స్కూల్ విద్యార్థులు జిల్లా స్థాయి క్రీడలకు ఎంపికైనట్లు ప్రిన్సిపల్ పి. వెంకటేశ్వర్ తెలిపారు. కందుకూరులో జరిగిన ఆటల పోటీల్లో, యోగాలో జిల్లా స్థాయికి ఎంపిక కావడం జరిగిందన్నారు. చుండి మోడల్ స్కూల్ లో ఎనిమిదో తరగతి చదువుతున్న లక్ష్మీ ప్రసన్న, 7వ తరగతి చదువుతున్న లోకేష్, మణి వర్ధన్ యోగా కు ఎంపికైనట్లు తెలిపారు. అలాగే కబడ్డీ పోటీల్లో 10వ తరగతి చదువుతున్న సీనియర్స్ విభాగంలో మోక్షిత్ , జూనియర్ విభాగంలో 8వ తరగతి చదువుతున్న మహేష్ ఎంపికైనట్లు చెప్పారు . విద్యార్థులను పీఇటి మల్లికార్జున, యోగ ఉపాధ్యాయులు శ్రీలత, అనూష ను ప్రిన్సిపల్ వెంకటేశ్వర్లు అభినందించారు.



# తిరుమల లడ్డు వివాదంపై అసత్య ప్రచారాలు

# ఇకనైనా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మానుకోవాలి

## పూతలపట్టు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సునీల్ కుమార్





**బంగారుపాళ్యం, సెప్టెంబర్ 26 పెన్ పవర్**

చిత్తూరు జిల్లా, పూతలపట్టు నియోజకవర్గం, బంగారుపాళ్యం మండలంలో ని మొగిలి వెంకటగిరి రాములవారి ఆలయం నందు శనివారం ఉదయం జరిగిన పూజ కార్యక్రమాల్లో పూతలపట్టు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సునీల్ కుమార్ పాల్గొన్నారు. ప్రస్తుత ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తిరుమల లడ్డుపై వివాదాస్పద వ్యాఖ్యలు చేస్తుండడంతో, దీనిపై ఎటువంటి తప్పు జరగలేదని వైసిపి పార్టీ చెపుతున్న,.. కూటమి పార్టీ కలుసుకుని వైసీపీ పార్టీని దెబ్బ కొట్టాలని ఆలోచనలతో ఇలాంటి అరాచకాలకు కోరుకుంటున్నారని డాక్టర్ సునీల్ కుమార్ తెలిపారు. దీనిపై బంగారుపాళ్యం మండలంలోని వైయస్సార్సీపి నేతలు మొగిలి వెంకటగిరి శ్రీ రాముల వారి ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. తిరుమల వెంకన్న సన్నిధిలో తాము అధికారంలో ఉన్నప్పుడు గాని, దేవస్థానం చైర్మన్గా రెండుసార్లు ఉన్న తాము ఎటువంటి తప్పు చేయలేదు తిరుమల అఖిలాండమ్ వద్ద సత్య ప్రమాణం చేసిన మాజీ చైర్మన్ కరుణాకర్ రెడ్డి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పాలఏకరి సంఘు అధ్యక్షులు ఎం.బి.కుమార్ రాజా, బంగారు పాళ్యం మండల వైసీపీ కన్వీనర్ పాలేరు రామచంద్రారెడ్డి, మాజీ సమితి ఉపాధ్యక్షులు తులసి రామక్రిష్ణా రెడ్డి, మండల వైస్ ఎంపీపీ శిరీష్ రెడ్డి, జడ్పిటిసి సోమశేఖర్, ప్రకాష్ రెడ్డి, ప్రవీణ్ రెడ్డి, జిల్లా సేవాదళ్ అధ్యక్షులు కిషోర్ కుమార్ రెడ్డి, సర్దార్, మాజీ డైరెక్టర్ మోగిలీశ్వర్, అమర్నాథ్, పాలాక్షిరెడ్డి, ప్రసాద్ రెడ్డి, త్యాగరాజులు, శేఖర్ రెడ్డి, శ్రీనివాసులు, అరుణామల్ రెడ్డి,ర్ హేమచంద్ర,హరి, జగదీష్, మొగిలి గజేంద్ర, తగ్గువారిపల్లె జగదీష్, ప్రకాష్, శైలేష్, రఘుపతి రాజు, రఘు, జగదీష్ రెడ్డి, విజయ కుమార్, విజయ్, రమణా, ముబారక్, బిస్లరి కుమార్, కటాప్పగారి పల్లె కరుణాకర్, జిల్లేడు పల్లె భానుప్రకాష్ రెడ్డి, అశోక్ రెడ్డి, గోవిందస్వామి, గోవిందన్, షాకీర్, ఖాదర్, శివా, బాలాజి, కుట్టి. మండల కార్యకర్తలు, నాయకులు, యువత తదితరులు పాల్గొన్నారు.

## వర్షాలు నేపథ్యంలో అప్రమత్తంగా ఉండండి..

### కమిషనర్ పి.నరసింహ ప్రసాద్



**చిత్తూరు, సెప్టెంబర్ 28 పెన్ పవర్**

వర్షాలు నేపథ్యంలో నగరపాలక ప్రజారోగ్య విభాగం, ఇంజనీరింగ్ విభాగం అధికారులు అప్రమత్తంగా ఉండాలని, వర్షపు నీరు నిల్వచేరకుండా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలని నగర కమిషనర్ పి. నరసింహ ప్రసాద్ అధికారులను ఆదేశించారు. శనివారం ఉదయం కమిషనర్ నగరంలోని పలు ప్రాంతాల్లో పర్యటించారు. ఎమ్మెస్సార్ కూడలిలో డ్రైనేజీలను పరిశీలించారు. డ్రైనేజీలో వ్యర్థాలు లేకుండా ఎప్పటికప్పుడు తొలగించాలని, వర్షాలు పడిన సమయంలో నీటి ప్రవాహానికి అడ్డం లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. మామిడికాయల మార్కెట్ యార్డ్ వద్ద కల్వర్టర్ ను పరిశీలించారు. కల్వర్టర్ లో నీటి ప్రవాహానికి ఆటంకాలు లేకుండా ఎప్పటికప్పుడు పరిశీలించి వ్యర్థాలు తొలగించాలని అధికారులను ఆదేశించారు. వర్షాలు నేపథ్యంలో కాలువల్లో, లోతట్టు ప్రాంతాల వద్ద నీరు నిల్వచేరకుండా వేగంగా వెళ్లేలా కచ్చా కాలువలు తీయాలన్నారు. పారిశుద్ధ్య నిర్వహణ పక్కాగా జరగాలన్నారు. కమిషనర్ వెంట అధికారులు, వార్డు కార్యదర్శులు ఉన్నారు.

## శ్రీ స్వామి వారి మహా ప్రసాదం

# 21 కేజీల లడ్డును వేలం

*మహా ప్రసాదం 21 కేజీల లడ్డూను*

*4,25,000/- రూపాయలు*

**విజయం విద్యాసంస్థల అధినేత**

**తేజొమూర్తి లడ్డును దక్కించుకున్నారు**



**చిత్తూరు, సెప్టెంబర్ 28 పెన్ పవర్ న్యూస్ :**

స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి దేవస్థానం కాణిపాకం శ్రీ స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో ఆఖరి రోజు తెప్పోత్సవం సందర్భంగా శ్రీ స్వామి వారి మహా ప్రసాదం 21 కేజీల లడ్డు ను వేలం వేయడం జరిగినది. వేలంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని, చిత్తూరు వాస్తవ్యులు విజయం విద్యాసంస్థల అధినేత తేజొమూర్తి శ్రీ స్వామి వారి మహా ప్రసాదం 21 కేజీల లడ్డూను 4,25,000/- రూపాయలు దక్కించుకున్నారు, ఈ కార్యక్రమంలో స్థానిక శాసనసభ్యులు డాక్టర్ కలికిరి మురళీమోహన్, దేవస్థానం ఈ.వో గురుప్రసాద్, ఏఈఓ రవీంద్రబాబు, దేవస్థానం అధికారులు స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## మరోసారి నెత్తురోడిన మొగిలి ఘాట్, లారీ కారు ఢీకొని మహిళ అక్కడికక్కడే మృతి





**బంగారుపాళ్యం, సెప్టెంబర్ 28 పెన్ పవర్**

చిత్తూరు జిల్లా, పూతలపట్టు నియోజకవర్గం, బంగారు పాళ్యం మండలం అటవీ పరిధి మొగిలి ఘాట్ నందు శనివారం ఉదయం ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన సమాచారం మేరకు, గూడ్స్ లారీ జెసిబి ని చిత్తూరు వైపు తరలిస్తుండగా కారును ఢీకొంది. ఈ ప్రమాదంలో ఓ మహిళ అక్కడికక్కడే మృతి చెందగా మరో వ్యక్తి తీవ్ర గాయాల పాలయ్యాడు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటన ప్రాంతానికి చేరుకుని దర్యాప్తు చేస్తున్నారు. పూర్తి వివరాలు పోలీసులు వెల్లడించాల్సి ఉంది.

### మద్యం తాగి వాహనాలు నడిపిన 17 మందికి 10,000 చొప్పున

# 1,70,000/- రూ. జరిమానా విధింపు



**చిత్తూరు, సెప్టెంబర్ 28 పెన్ పవర్**

జిల్లా ఎస్పీ వి.ఎన్ మణికంఠ చందోలు, ఐపీఎస్ ఆదేశాల మేరకు చిత్తూరు సబ్ డివిజన్ డి.ఎస్పీ టి.సాయినాథ్ ఆద్వర్యంలో చిత్తూరు ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ నిత్య బాబు నిన్నటి దినం వాహన తనిఖీ చేస్తున్న సమయంలో మద్యం సేవించి వాహనాలు నడుపుతూ 17 మంది పట్టుబడ్డారు. వీరిని ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ కోర్టులో ఈ రోజు ఉదయం ప్రవేశపెట్టగా జడ్జ్ శ్రీమతి ఉమా దేవి వాహనదారులకు ఒక్కొక్కరికి పదివేల రూపాయలు చొప్పున మొత్తం 1,70,000/- రూ.ల ఫైన్ విధించడం జరిగింది. ఈ 9 నెలల వ్యవధిలో చిత్తూరు ట్రాఫిక్ పోలీసులు మద్యం సేవించి వాహనాలు నడిపిన 339 మందికి సుమారు 28.7 లక్షల రూపాయల ఫైన్ విధించడం జరిగింది. రోడ్డు భద్రత నియమాలను పాటించడం ప్రతి ఒక్కరి బాధ్యతని, జిల్లా లోని ప్రతి ఒక్కరు రోడ్డు నియమాలను తప్పక పాటించాలని లేదా భారీ జరిమానాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ నిత్యబాబు తెలిపారు. మద్యం తాగి వాహనం నడపడం అత్యంత ప్రమాదకరం, ఇది మీ ప్రాణాలకు, ఇతరుల ప్రాణాలకు ప్రమాదం కలిగిస్తుంది. మద్యం సేవించిన వ్యక్తి డ్రైవింగ్ చేయడం పై సెక్షన్ 185 క్రింద మొదటి సారి నేరం చేస్తే రూ. 10,000/- జరిమానా, లేదా 6 నెలల జైలు శిక్ష, లేదా రెండును విధించవచ్చు, రెండవ సారి నేరం చేస్తే రూ.15,000/- లేదా 3 సం.ల జైలు శిక్ష, లేదా రెండును విధించవచ్చునని కావున వాహనం నడిపే సమయంలో వాహనదారులు రోడ్డు భద్రతా మరియు రహదారి నిభందనలు తప్పక పాటించి ప్రమాదాలు, జరిమానాలు, శిక్షలకు గురి కాకుండా ఉండాలని ఇన్స్పెక్టర్ గారు కోరారు.

## పలమనేరు నూతన సబ్ రిజిస్టార్‌గా బాధితులు స్వీకరించిన సుబ్రహ్మణ్యం




**పలమనేరు సెప్టెంబర్ 28,(పెన్ పవర్)**

పలమనేరు నూతన సబ్ రిజిస్ట్రార్ గా సుబ్రమణ్యం బాధ్యతలను శనివారం స్థానిక సబ్ రిజిస్టర్ కార్యాలయంలో స్వీకరించారు. అలాగే గతంలో పలమనేరు సబ్ రిజిస్టర్ గా ఉన్న పద్మశేఖర్ రెడ్డి బదిలీపై చిన్నగొట్టిగల్లు కు వెళ్లడం జరిగింది. ఈసందర్భంగా బాధ్యతలు స్వీకరించిన సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ.. భూములు,ఇతర ఆస్తుల రిజిస్ట్రేషన్ ప్రక్రియలో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా, నిజాయితీగా తన బాధ్యతలను నిర్వహిస్తామన్నారు. ఇందులో సిబ్బంది రవి మరియు ఇతర సిబ్బంది ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు.

## శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం నందు ఘనంగా పూజలు నిర్వహించిన వైఎస్సార్ పార్టీ నాయకులు



**పూతలపట్టు, సెప్టెంబర్ 28. పెన్ పవర్**

శ్రీవారి లడ్డు ప్రసాదాన్ని అపవిత్రం చేసిన నారా చంద్రబాబు నాయుడు పాపానికి ప్రక్షాళన కోరుతూ పూతలపట్టు మండల వైయస్ఆర్సీపీ నేతలు ఈరోజు శనివారం ఉదయం 8 గంటలకు పి.కొత్తకోట గ్రామంలో వెలసి యున్న కలియుగ శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం నందు ఘనంగా పూజలు నిర్వహించారు. ఈ పూజ కార్యక్రమానికి పూతలపట్టు మండల వైఎస్సార్ సీపీ కుటుంబ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మొగిలి ఘాట్ వద్ద ప్రమాదాల నివారణకు చేపట్టే చర్యలను వారంలోపు పూర్తి చేయండి

### మొగిలి ఘాట్ డేంజర్ జోన్‌గా వాహనదారులకు తెలిసేలా హోర్డింగ్‌లు ఏర్పాటు చేయండి: జిల్లా కలెక్టర్





**చిత్తూరు, సెప్టెంబర్ 28. పెన్ పవర్**

మొగిలి ఘాట్ నందు ప్రమాదాల నివారణకు చేపట్టే చర్యలను వచ్చే వారంలోపు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ జాతీయ రహదారులు మరియు రవాణా శాఖ అధికారులను ఆదేశించారు. శనివారం జిల్లా కలెక్టర్ మొగిలి ఘాట్ లో ప్రమాదాల నివారణకు తీసుకోవలసిన ముందస్తు చర్యలపై జాతీయ రహదారులు, రవాణా శాఖ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రమాదాల నివారణకు ముందస్తు చర్యలు చేపట్టడంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకొని చేపట్టే పనులను వారంలోపు పూర్తి చేయాలన్నారు. మొగిలి ఘాట్ వద్ద చెక్ పోస్ట్ ను ఏర్పాటు చేసి ఒక అంబులెన్స్, క్రేన్ ను అందుబాటులో ఉంచాలన్నారు. ఈ ప్రాంతం డేంజర్ జోన్ గా వాహన దారులకు తెలిసేందుకు 200 మీటర్లకు ఒకచోట వివిధ బాషలలో హోర్డింగ్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. దీనితోపాటు పెట్రోలింగ్ వెహికల్ ను అందుబాటులో ఉంచాలని పటిష్టంగా బ్యారికేడింగ్ వ్యవస్థ ఏర్పాటు చేయాలన్నారు. దీనితో పాటు సైన్ బోర్డుల ఏర్పాటు ముఖ్యమన్నారు. ధర్మ ప్లాస్టిక్, డ్రమ్స్ స్టిక్కర్స్, బీటీరంబ్లిక్ ఏర్పాటు చేయాలన్నారు. ప్రమాదాలు జరిగిన వెంటనే రెస్పాండ్ అయ్యేలా జాతీయ రహదారుల పక్కన అంబులెన్స్ అందుబాటులో ఉండాలన్నారు. అతి వేగం నియంత్రణ కు చర్యలు తీసుకోవాలని ట్రాన్స్పోర్ట్ అధికారులను ఆదేశించారు. ప్రధానంగా మొగిలిఘాట్ నందు తరచూ ప్రమాదాలు జరుగుతున్న విషయాన్ని స్పష్టంగా తెలిసేలా ప్రాణం యొక్క విలువ తెలిసేలా, అతివేగం అనర్థమనే విషయాల పై మరింత స్పష్టమైన అవగాహన కలిగించేలా హోర్డింగ్ లు ఏర్పాటు చేయవలసిన అవసరం ఉందన్నారు. చేపడుతున్న ముందస్తు పనులను వచ్చే వారంలోపు పూర్తి చేయాలని ఎన్ హెచ్ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో ఎన్ హెచ్ పి డి వెంకటేశ్వర్లు డిటిసి నిరంజన్ రెడ్డి, పిఆర్ ఎస్ ఈ శంకరనారాయణ ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## దురుద్దేశ పూరిత ఆరోపణలు సరికావు

### చిత్తూరు నియోజకవర్గ వైఎస్ఆర్సిపి ఇంచార్జ్ విజయానందరెడ్డి



**చిత్తూరు, సెప్టెంబర్ 28 పెన్ పవర్**

తిరుమల లడ్డు పవిత్రతపై రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దురుద్దేశ పూరిత ఆరోపణలు చేయడం సరికాదని చిత్తూరు నియోజకవర్గ వైఎస్ఆర్సిపి ఇన్చార్జ్ విజయాందరెడ్డి అన్నారు. శనివారం వైసిపి పార్టీ అధినేత జగన్మోహన్ రెడ్డి పిలుపుమేరకు కట్టమంచిలోని శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వరదరాజుల స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. గత కొన్ని రోజులుగా తిరుమల లడ్డు పవిత్రత కోల్పోయిందని, నాణ్యత లేదని, ల్యాబ్లో టెస్టుల మీద టెస్టులు చేయిస్తూ చంద్రబాబు హిందూ మనోభావాలు దెబ్బతీసే విధంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. దీనిపై జగన్మోహన్ రెడ్డి తిరుమల పర్యటన చేయాలని సంకల్పిస్తే, ఆలయ ప్రవేశం కోసం డిక్లరేషన్ ఇవ్వాలని అడ్డుపుల్ల వేయడం దారుణం అన్నారు. అంతటితో ఆగకుండా తిరుమల పరిసరాల్లోని నాలుగు జిల్లాలకు చెందిన వైఎస్ఆర్సిపి నాయకులకు నోటీసులు జారీ చేయడం దుర్మార్గమన్నారు. ఈ విధానాలను తీవ్రంగా ఖండిస్తున్నామని, తిరుమల లడ్డు విషయంలో నిందితులను భగవంతుడు కఠినంగా శిక్షించాలని కోరుకుంటున్నామన్నారు. అనంతరం చంద్రబాబునాయుడుకు మంచి బుద్ధిని ప్రసాదించాలని కోరుకుంటూ వరదరాజస్వామి ఆలయం ఎదుట 116 కొబ్బరికాయలను కొట్టారు. ఈ కార్యక్రమంలో చుడా మాజీ చైర్మన్ పురుషోత్తంరెడ్డి, చిత్తూరు నగర డిప్యూటీ మేయర్ ఆర్ చంద్రశేఖర్, మహిళా విభాగం జిల్లా ముఖ్య నాయకురాలు పీవీ గాయత్రీ దేవి, నగర కార్పొరేటర్లు హరిణిరెడ్డి, మధుసూదనరెడ్డి, పలువురు వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాణిపాకంలో ప్రత్యేక పూజలు చేసిన

# ఐరాల మండల వైయస్సార్ పార్టీ నాయకులు



**కాణిపాకం, సెప్టెంబర్ 28 పెన్ పవర్ న్యూస్ :**

కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి వారి లడ్డు పవిత్రతను చాటి చెబుతూ వైఎస్ఆర్సిపి అధినేత జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన పిలుపుమేరకు చిత్తూరు జిల్లా, పూతలపట్టు నియోజకవర్గం, ఐరాల మండలం, కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానకు అనుబంధం దేవాలయమైన వరదరాజస్వామి గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించి, కొబ్బరికాయలను కొట్టిన ఐరాల మండల వైఎస్సార్ సీపీ నాయకులు అలాగే మండలంలోని ప్రతి గ్రామంలో లడ్డు పవిత్రతను చాటిచెప్పుతూ పూజల నిర్వహించడం జరిగింది.

# చిత్తూరు జిల్లా సబ్ జైలు నందు జిల్లా జైలు భద్రతా సమీక్షా సమావేశం నిర్వహించి జైలును క్షుణ్ణంగా పరిశీలించిన జిల్లా ఎస్పీ





**చిత్తూరు, సెప్టెంబర్ 28 పెన్ పవర్**

చిత్తూరు జిల్లా సబ్ జైలు నందు జిల్లా జైలు భద్రతా సమీక్ష నిర్వహించిన జిల్లా జైలు భద్రతా చైర్మన్, జిల్లా ఎస్పీ వి.ఎన్. మణికంఠ చందోలు, నేతృత్వంలో జరిగిన ఈ భద్రతా సమీక్షా సమావేశం జైలు సిబ్బంది, అధికారుల మధ్య సమన్వయంతో సుశ్రుతంగా సాగింది. ఈ సమీక్షలో సబ్ జైలు భద్రత, ఖైదీల హక్కులు, జైలు సిబ్బంది పనితీరు, ఆర్థిక మరియు భద్రతా అంశాలపై సమీక్ష జరిగింది. సమావేశంలో జిల్లా ఎస్పీ జైలు భద్రత ప్రాముఖ్యతను వివరించారు. జైలు వ్యవస్థ ప్రజాస్వామ్య వ్యవస్థలో ఒక ముఖ్యమైన భాగమని, ఖైదీల భద్రతకు సంబంధించి ప్రభుత్వం, పోలీస్ శాఖ, జైలు సిబ్బంది ఎంతటి కట్టుబాటు ఉందో వివరించారు. ఖైదీలకు సురక్షితమైన మరియు నైతిక పరిరక్షణను కల్పించడంలో జైలు అధికారులు, సిబ్బంది సమర్థవంతంగా పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. జైలులో ఉన్న సీసీటీవీ కెమెరాలు, గార్డులు చేపడుతున్న పర్యవేక్షణ, రాత్రి వేళల రక్షణా చర్యలపై విస్తృతంగా చర్చించారు. జైలులో గార్డులు మరియు సిబ్బంది విధి నిర్వహణలో మరింత శ్రద్ధ చూపి, జైలు వ్యవస్థను మరింత మెరుగుపరిచేందుకు మార్గదర్శకాలు అందించారు. ఈ సమీక్షలో ఖైదీల మనోభావాలు, వారి సమస్యలు, ఆరోగ్య పరిస్థితులు గురించి కూడా తెలుసుకున్నారు. ఎస్పీ ఖైదీల ఆరోగ్య సేవలు, సైకలాజికల్ కౌన్సిలింగ్, పునరావాసం వంటి విషయాలను ప్రాముఖ్యతగా చర్చించారు. జైలు సిబ్బంది కూడా ఖైదీల పట్ల సానుకూల దృక్పథంతో వ్యవహరించాలని, ఖైదీల పునరావాసం కోసం వారికి అందుబాటులో ఉన్న అవకాశాలను వివరించడానికి ప్రయత్నించాలని సూచించారు. ఖైదీల ప్రవర్తనను మార్పిడి చేయడంలో తోడ్పడాలని ఎస్పీ తెలియజేసారు. దీనిలో భాగంగా, ఖైదీల నైపుణ్యాభివృద్ధి కోసం ప్రత్యేక శిక్షణా కార్యక్రమాలు, వారి మానసిక శాంతి కోసం యోగ మరియు ధ్యానం వంటి కార్యక్రమాలు నిర్వహించాలని, ఖైదీలు తమ జీవితాలను మార్పు చేసుకోవడం, సత్సమాజానికి దారితీయడం కోసం ఈ శిక్షణా కార్యక్రమాలు ఎంతగానో ఉపయోగాపడుతాయని తెలిపారు. ఈ సమీక్షా సమావేశంలో జిల్లా జైలు సూపరింటెండెంట్ వేణుగోపాల్ రెడ్డి, జైలర్లు శంకర రావు, అప్పలనారాయణ, కుమార స్వామి మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## రౌడీషీటర్లకు సీఐ కౌన్సిలింగ్



**వేటపాలెం ,పెన్ పవర్ ,సెప్టెంబర్ 28**

చీరాల రూరల్ సీఐ శేషగిరిరావు వేటపాలెం పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగాఎస్సై ఎం. వెంకటేశ్వర్లతో కలిసి పోలీస్ స్టేషన్ పరిధిలోని రౌడీ షీటర్లకు శనివారం కౌన్సెలింగ్ నిర్వహించారు.నేర ప్రవృత్తిని వదులుకొని ప్రశాంత జీవనం కొనసాగించాలని, పద్ధతి మార్చుకోకుంటే చర్యలు తప్పవని హెచ్చరించారు.

## తీరప్రాంత వాసుల, తీరనున్న చిరకాల వాంఛ

**భట్టిప్రోలు,పెన్ పవర్ సెప్టెంబర్ 28**



దశాబ్దాలుగా తీర ప్రాంతం మరియు దివిసీమ ప్రజలు ఎదురుచూస్తున్న మచిలీపట్నం-రేపల్లె రైల్వే లైన్ నిర్మాణం ముందడుగు వేయనున్నదని ఉమ్మడి గుంటూరు జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి సోమరౌతు అనురాధ ఆశాభావం వ్యక్తం జేశారు. శనివారం భట్టిప్రోలు విలేకరులతో ఆమె మాట్లాడుతూ మచిలీపట్నం-రేపల్లె లైన్ ఆవశ్యకతపై బందరు పార్లమెంట్ సభ్యులు వల్లపనేని బాలశౌరి వివరణతో, కేంద్ర రైల్వే మంత్రి అశ్విన్ వైష్ణవ్ సానుకూలంగా స్పందించారని ఆమె పేర్కొన్నారు.ప్రస్తుతం మచిలీపట్నం నుండి గుడివాడ,విజయవాడ మీదుగా తెనాలి చేరుకోవాలంటే 113 కిలోమీటర్ల ప్రయాణించాల్సి వస్తుందని,ప్రస్తుతం కొత్త లైన్ పూర్తయితే తిరుపతి,చెన్నై పట్టణాలకు వెళ్లేందుకు ప్రయాణం సులువుగా ఉంటుందని,సరుకు రవాణాకు కూడా ఎంతగానో దోహదపడుతుందని ఆమె ఆశాభావం వ్యక్తపరిచారు. ఈ సమావేశంలో పలువురు జనసేన, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సాహితీ లోకానికే దిగ్గజం గుర్రం జాషువా

**జిల్లా మాదిగ జర్నలిస్టుల ఫోరం అధ్యక్షులు బాబురావు మాదిగ**

**పొదిలి, పెన్ పవర్ సెప్టెంబర్ 29**

తెలుగు సాహితీ లోకానికే దిగ్గజం లాంటి మహోన్నత వ్యక్తి గుర్రం జాషువా గా జిల్లా మాదిగ జర్నలిస్టుల ఫోరం అధ్యక్షులు, ఎమ్మార్పీఎస్ నాయకులు గురిజాల బాబురావు మాదిగ కొనియాడారు శనివారం నాడు మండల కేంద్రమైన మర్రిపూడి గ్రామంలోని ఎస్సీ కాలనీ పాఠశాల ఆవరణలో జరిగిన గుర్రం జాషువా 129వ జయంతి సభకు ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేశారు సభకు మండల ఎంఆర్ పిఎస్ అధ్యక్షులు ఎం బసవయ్య మాదిగ అధ్యక్షత వహించారు ఈ సందర్భంగా బాబురావు మాదిగ మాట్లాడుతూ గుర్రం జాషువా తన కవిత్వంతో సమాజాన్ని మేల్కొల్పిన మహనీయుడుగా అభివర్ణించారు తన అపారమైన జ్ఞానంతో కుల వివక్షత రూపుమాపేందుకు తన కవితల ద్వారా అహర్నిశలు కృషిచేసిన జాషువా అందరికీ ఆదర్శప్రాయులని బాబురావు మాదిగ కొనియాడారు 18 95 వ సంవత్సరంలో సెప్టెంబర్ 28న పల్నాడు జిల్లా వినుకొండలో జన్మించిన గుర్రం జాషువా తన కవితలతో కుల వివక్షత రూపుమాపేందుకు గట్టి కృషి చేశారని, 1971 వ సంవత్సరంలో జూలై 24న జాషువా తనువు చాలించారని బాబురావు మాదిగ చెప్పారు అటువంటి మహనీయుని ఆశయాల సాధన కోసం అందరూ గట్టి కృషి చేయాలని బాబురావు మాదిగ కోరారు ఈ కార్యక్రమంలో ఎం ఆర్ పి ఎస్ నాయకులు జి రాజేష్, కొండ్రు అశోక్, కే జాన్, జి రత్తయ్య, కె ఇస్సాకు, కే ప్రేమ్ కుమార్, జి ప్రేమయ్య, జి పెద్దయ్య, జి జల్లయ్య తదితరులు పాల్గొన్నారు ముందుగా గుర్రం జాషువా చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.



## తిరుమల లడ్డూను కల్తీ చేసి అపచారానికి వడికట్టారు

### డబ్బు కోసం ఏదైనా చేసే సిద్ధహస్తుడు జగన్ మోహన్ రెడ్డి

**కావలి పెన్ పవర్ సెప్టెంబర్ 28**

పరమ పవిత్రమైన తిరుమల, తిరుపతి వెంకటేశ్వర స్వామి లడ్డూను కల్తీ చేసి గత ప్రభుత్వం అపచారానికి వడికట్టిందని కావలి పట్టణ తెలుగుదేశం, బిజెపి, జనసేన నాయకులు ఆరోపించారు.. శనివారం కావలి పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో టిడిపి కావలి పట్టణ అధ్యక్షుడు గుత్తికొండ కిషోర్, ప్రధాన కార్యదర్శి జ్యోతి బాబురావు, టీడీపీ సీనియర్ నాయకులు తిరువీధి ప్రసాద్, జనసేన పట్టణ అధ్యక్షులు పొబ్బా సాయి విఠల్, బిజెపి పట్టణ అధ్యక్షులు కుట్టుబోయిన బ్రహ్మానందం మాట్లాడారు.. డబ్బు కోసం ఏదైనా చేసే సిద్ధహస్తుడు మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని, ఎవరు అడ్డు వచ్చినా చూడడని తల్లి, తండ్రి, దేవుడు అని చూడకుండా డబ్బు సంపాదించడమే జగన్ లక్ష్యమని మండిపడ్డారు. తిరుమలలో జరిగినది ఘోర తప్పిదమని, నాణ్యతలేని ఆహారంతో అన్నదానం జరుగుతున్నదని మండిపడ్డారు. నెయ్యి కల్తీ జరిగినది బయట పెడితే హిందువులను ఇబ్బంది పెట్టడం ఎలా అవుతుందని తప్పు కప్పి పెట్టమనటం ఎంతవరకు సమంజసం అన్నారు. ఏడుకొండలను రెండు కొండలు చేస్తా అన్న వ్యక్తి ఎక్కడున్నారో తెలుసని ఈ అపచారం చేసిన వారిని కూడా స్వామి తప్పక శిక్షిస్తారని అన్నారు. లడ్డులో జరిగిన తప్పిదాలను కప్పిపుచ్చుకోవడానికి వైసీపీ నాయకులు ఈరోజు గుడులు చుట్టూ తిరుగుతున్నారని అన్నారు. ఒక ముఖ్యమంత్రి స్థాయిలో ఉన్న వ్యక్తి పూర్తి ఆధారాలతో కల్తీ జరిగింది అని మాట్లాడటం జరిగిందన్నారు. భక్తుల విశ్వాసానికి ప్రతీక అయిన లడ్డు కల్తీని ప్రజలు జీర్ణించుకోలేకపోతున్నారని తెలిపారు. ప్రతి ఒక్కరూ వారి వారి మత విశ్వాసాలను గౌరవించాలని, అలాగే జగన్ మోహన్ రెడ్డి కూడా డిక్లరేషన్ పై సంతకం చేసి తిరుమల శ్రీవారిని దర్శించుకోవాలని అన్నారు. తిరుమల వెంకటేశ్వర స్వామిని దర్శించుకోకూడదని జగన్మోహన్ రెడ్డికి ఎలాంటి నోటీసు ఇవ్వలేదని, ఇచ్చారని జగన్ రెడ్డి, స్థానిక మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి చెప్పటం హాస్యాస్పదం అన్నారు. గత ఐదేళ్లలో రాష్ట్రంలోని ఎన్నో దేవాలయాల్లో అపచారాలు జరిగాయని, ఏనాడు సంప్రోక్షణ జరపలేదని అన్నారు. ఈరోజు గుడుల చుట్టూ వైసిపి నాయకులు తిరగటం విడ్డూరంగా ఉందన్నారు.ఇటీవల జరిగిన ప్రెస్ మీట్ లో స్థానిక మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి తిరుమల వెంకటేశ్వర స్వామికి,



కొండ బిట్రగుంట ప్రసన్న వెంకటేశ్వర స్వామికి తేడా తెలియకుండా మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. వంద రోజుల్లోనే చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం అభివృద్ధి దిశగా పరుగులు పెడుతుందన్నారు. పెన్షన్ మొత్తాన్ని ఒకేసారి వెయ్యి రూపాయలు పెంచి 4000గా అందించడం, అన్నా క్యాంటీన్ల ద్వారా పేదల కడుపు నింపటం, ప్రజల ఆస్తులను భక్షించే ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ను రద్దు చేయడం, నిరుద్యోగులకు మెగా డీఎస్సీని ప్రకటించడం వంటి వాటితో పాటు అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతున్నారన్నారు. విజయవాడలోని వరద ముంపు ప్రాంతాలను స్వయంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పరిశీలించి, 10 రోజుల పాటు వాళ్లకు అందుబాటులో ఉంటూ, ప్రతినిత్యం వారిని సంరక్షిస్తూ వారికి సహాయం చేస్తూ గడిపారని అన్నారు. హిందూ ధర్మం గురించి మాట్లాడే హక్కు జగన్మోహన్ రెడ్డికి లేదని, చేసిన తప్పును ఒప్పుకొని క్షమాపణ కోరాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు డాక్టర్ ఏగూరి చంద్రశేఖర్, అర్షియా బేగం, ఆత్మకూరి నాగరాజు, మంచాల ప్రసాద్, కోట వెంకట్, కావేటి చిన్నకోటయ్య, రఫీ అహ్మద్, ఏటూరి శివ కుమార్, టిఎన్ టియుసి శాంతి కుమార్, టిఎన్ఎస్ఎఫ్ శివ, కమ్మిశెట్టి రమణయ్య, వల్లేరి వెంకట కిరణ్, అక్కిల గుంట సూర్య ప్రకాష్, దేవరాల సురేష్, జనసేన నాయకులు మన్నేపల్లి రిషికేష్, తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ ఇన్చార్జి అశోక్ బాబు పై కో ఆప్షన్ సభ్యులు సలీం స్టేషన్లో ఫిర్యాదు



**భట్టిప్రోలు,పెన్ పవర్ సెప్టెంబర్ 28**

మండల కేంద్రమైన భట్టిప్రోలు గ్రామానికి చెందిన మండల కో ఆప్షన్ సభ్యులు మహమ్మద్ ఫిరోజ్(సలీం) భట్టిప్రోలు పోలీస్ స్టేషన్లో వేమూరు నియోజకవర్గ వైసిపి ఇన్చార్జి వరికూటి అశోకబాబు పై భట్టిప్రోలు పోలీస్ స్టేషన్లో శనివారం ఫిర్యాదు చేశారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ ప్రస్తుతం గుంటూరు ఎ.సి. కాలేజీ నందు లా కోర్సు అభ్యసించుచున్నాను. వేమూరు నియోజకవర్గ వై.సి.పి. ప్రచార కమిటీ కన్వీనర్ గ,భట్టిప్రోలు మండల పరిషత్ కో-ఆప్షన్ సభ్యుడుగావున్నానని తెలిపారు. ఈ నేపథ్యంలో గత 27 వ తేదీ అర్ధరాత్రి గం 2 లకు సెల్ నెం. 2500814999 నుండి తనకు ఫోను వచ్చిందన్నారు. ఫోను లిఫ్ట్ చేసి ఎవరు అని నేను అడుగగా, నేను వరికూటి అశోక బాబు మాట్లాడుతున్నాను అని చెప్పి,ఏమిట్రా వాట్సప్ లో పోస్టులు నువ్వు పెట్టేది,నీ సంగతి చూస్తాను.నువ్వు తెలుగుదేశం పార్టీకి గత ఎన్నికల్లో సపోర్టు చేసి,నా కొడకా మళ్ళీ ఇలాంటి పోస్టులు పెడతావా,నీ అడ్రసు చెప్పు నా కొడకా నీ సంగతి చూస్తాను అనే దుర్భాషలాడాలని తెలిపారు. నువ్వు ఎక్కడ వుంటావురా నా కొడకా అని పక్కనే ఉన్న కిరణ్ తో,వీడు ఎక్కడుంటాడో కావాలి రేపు పొద్దున కట్టేసి లాక్కురండి వీడి ఫ్యామిలీ కావాలి అంటూ దుర్భాషలాడుతూ నన్ను భయభ్రాంతులకు గురిచేశాడన్నారు . ఇంతలో అమృత లూరు మండలం, మోపర్రు గ్రామానికి చెందిన మోదుకూరి హరిబాబు ఫోను తీసుకొని ఆయన కూడా నన్ను దుర్భాషలాడుతూ నువ్వెంత,నీస్థాయి ఎంత నీ సంగతి తేలుస్తాను, నీ అంతు చూస్తాను అంటూ నన్ను భయభ్రాంతులకు గురిచేస్తూ దూషిస్తూ బెదిరించాడని పేర్కొన్నారు.కిరణ్ కూడా అదేవిధంగా నన్ను దూషిస్తూ, దుర్భాషలాడుతూ, బెదిరిస్తూ నువ్వు ఊర్లో ఎలా వుంటావో చూస్తాను అంటూ దుర్భాషలాడారు. వరికూటి అశోక్ బాబు కుమారుడు శ్రీతేజ కూడా ఈ లంజాకొడుకుని వదిలే ప్రసక్తే లేదు,వీడి అంతు చూడాలి అంటూ దుర్భాషలాడి బెదిరించాడు.నేను నా చదువు రీత్యా భట్టిప్రోలు నుండి గుంటూరు మరియు ఇతరత్రా పనుల కోసం ఒంటరిగా తిరుగుతూ వుంటానన్నారు. నా కుటుంబం భట్టిప్రోలు లో ఒంటరిగా వుంటుంది.వరికూటి అశోక్ బాబు అనే వ్యక్తి వేమూరు నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి అయినందున ఆయనకు పలుకుబడి, మంది,మార్బలము ఎక్కువగా వున్నందున నామీద కుట్ర పూరితముగా చంపాలి అని వారు ఆలోచిస్తున్నట్లు నాకు తెలియ వచ్చిందని సలీం తెలిపారు. కచ్చితంగా వారు నన్ను నా కుటుంబం మీద దాడి చేస్తారని ఇప్పటికే మనుషులను పెట్టి నాకోసం తిప్పుతున్నారని తెలియవచ్చిందని సలీం తెలిపారు. ఇలాంటి బెదిరింపులు పాల్పడి నన్ను నా కుటుంబాన్ని చంపుతానని నా నెంబర్ ఫోన్ చేసి మరీ సంకేతాలు పంపుతున్నారు నన్ను బెదిరిస్తున్న ఆడియో రికార్డును పెన్ డ్రైవ్ ద్వారా ఎస్ఐ గారికి రిపోర్టుతో సహా ఇవ్వటం జరిగిందని సలీం తెలిపారు.

## స్వామీ...! చంద్రబాబుకు మంచి బుద్ధి ప్రసాదించు!

### పొదిలి వెంకటేశ్వర ఆలయంలో వైసిపి నేతల ప్రత్యేక పూజలు



**పొదిలి, పెన్ పవర్ సెప్టెంబర్ 29**

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కు మంచి బుద్ధి ప్రసాదించాలని కోరుతూ శనివారం నాడు పొదిలిలో వైసీపీ నాయకులు ప్రత్యేక పూజలు జరిపారు తిరుమల లడ్డు ప్రసాదం పై తెలుగుదేశం పార్టీ నాయకులు రాజకీయం చేస్తూ, రాజకీయ ప్రయోజనాలు పొందేందుకు కుటిల ప్రయత్నాలు చేస్తున్నారని, ఆ పార్టీ అధినేత, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కు ఈ విషయంలో మంచి బుద్ధి ప్రసాదించేలా

కరుణించాలని కోరుతూ వైకాపా నాయకులు, మాజీ ఎమ్మెల్యే అన్నా రాంబాబు ఆధ్వర్యంలో పట్టణంలోని శ్రావణి ఎస్టేట్లో గల లక్ష్మీ పద్మావతి సమేత వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో మండల వైకాపా నాయకులు పాల్గొన్నారు

## సాహిత్య సామాజిక ఉద్యమకారుడు మహాకవి గుర్రం జాషువ





**కందుకూరు పెన్ పవర్, సెప్టెంబర్ 28:**

మహాకవి, కవికోకిల, విశ్వనరుడు గుర్రం జాషువా 129వ జయంతి సందర్భంగా కందుకూరు వైఎస్ఆర్సిపి పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో జాషువా సాహిత్య సాంస్కృతి సంస్థ అధ్యక్షులు ముప్పవరపు కిషోర్ మాట్లాడుతూ జాషువా పుట్టుకలోనే సామాజిక విప్లవం ఉంది. కుల కట్టుబాట్లను ఎదిరించి అసమానతలు, వివక్షతలపై సాహిత్య యుద్ధం సాగించిన యోధుడు మహాకవి గుర్రం జాషువా అని అన్నారు. నా జీవితం వడగాల్పు అయితే నా కవిత్వం వెన్నెల లాంటిది,కులం గీసిన కట్టుబాట్లకు కట్టు వడని విశ్వ నరుడు నేను అని మహాకవి సగౌరవంగా ప్రకటించుకున్నాడు అని అన్నారు. ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు రేణమాల అయ్యన్న మాట్లాడుతూ జాషువా సాహిత్యంలో జీవితానికి సంబంధించిన అనేక విషయాలు క్రోడీకరించబడి ఉన్నాయని సత్యహరిచంద్ర లాంటి పద్యాలు ప్రజలకు కంఠస్థం అయ్యాయని అన్నారు. సచివాలయం కన్వీనర్ షేక్ రహీం మాట్లాడుతూ జాషువా రచనలు గబ్బిలం, ఫిరదౌసీ,ముంతాజ్ మహల్, బాపూజీ లాంటి రచనలు ప్రసిద్ధమైనవి అని ఆ మహాకవిని తలచుకొనుట ఎంతో స్ఫూర్తిదాయకమని అన్నారు. ముందుగా మహాకవి చిత్రపటానికి పూలమాలలేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జనార్ధన స్వామి దేవాలయం చైర్మన్ రావులకొల్లు బ్రహ్మానందం, యువజన రాష్ట్ర నాయకులు గణేషం గంగిరెడ్డి,జిల్లా కార్యదర్శి చీమల వెంకట రాజా, సచివాలయం కన్వీనర్ జిల్లెల్లమూడి కోటేశ్వరరావు, దివ్యాంగుల జిల్లా కార్యదర్శి మల్లెబోయిన శివకుమార్,విజయ్,ప్రసన్న కుమార్,మహేష్, వెంకట్రావు, పివి రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక

**కొనకనమిట్ల పెన్ పవర్ సెప్టెంబర్ 28**

మండలంలోని గార్లదిన్నె పంచాయతీ పరిధిలోని వెలుగొండ డా. బి. ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల 10 వ తరగతి విద్యార్థులు పలువురు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపల్ సాతులూరి వెంకటేశ్వరరావు ఒక ప్రకటన ద్వారా శనివారం తెలియజేశారు. పోటీలకు ఎంపికైన విద్యార్థులు జశ్వంత్, మనోహర్, అభిలాష్, నందివర్ధన్, యువతేజ్, మహంతా రాష్ట్రస్థాయి హ్యాండ్ బాల్ మరియు రగ్బీ పోటీలకు ఎంపికైనట్లు తెలియజేశారు. అలాగే రాష్ట్రస్థాయి హాకీ పోటీలకు ఆదిత్య, రంగ శివ, సుశాంత్, శివ చైతన్య జిల్లా జట్టులో స్థానం సాధించినట్లు వెల్లడించారు. జశ్వంత్ హ్యాండ్ బాల్ పోటీలలో నేరుగా జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైనట్లు తెలియజేశారు. ఈ సందర్భంగా రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను మరియు పిడి ఖాదర్ బాషా, పిఈటి చంద్రశేఖర రావు ను కళాశాల ప్రిన్సిపల్ సాతులూరి వెంకటేశ్వరరావు ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ.. ఈనెల 27వ తేదీన కందుకూరు కాలేజీలో నిర్వహించిన జిల్లాస్థాయి హ్యాండ్ బాల్ మరియు రగ్బీ పోటీలలో ప్రతిభ కనపరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు తెలియజేశారు.



## శ్రీ కలిగిరి కొండపై ప్రత్యేక పూజలు



**పూతలపట్టు సెప్టెంబర్ 28 పెన్ పవర్**

పూతలపట్టు నియోజకవర్గం , పూతలపట్టు మండలం, శ్రీ కలిగిరి కొండపై వెలసిన శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో, తిరుమల పవిత్రతను, స్వామి వారి లడ్డూ ప్రసాదం విశిష్టతను, అసత్య ప్రచారంతో అపవిత్రం చేసినందుకు, ఈ పాపాన్ని ప్రక్షాళన చేసేందుకు వైఎస్ఆర్సీపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన పిలుపు మేరకు శ్రీ వెంకటేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించిన చిత్తూరు జిల్లా వైసీపీ పార్టీ మహిళా కార్య దర్శి శ్రీమతి పూతలపట్టు గౌహతి సుబ్బారెడ్డి.

## వైద్యశాల వద్ద కల్వర్టుకు శంకుస్థాపన చేసిన డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి...



**దర్శి పెన్ పవర్ అక్టోబర్ 28**

దర్శి ప్రభుత్వ వైద్యశాల వద్ద కాల్వర్ట్ కు శంఖుస్థాపన చేసిన దర్శి నియోజకవర్గం టిడిపి ఇంచార్జ్ డాబబ గొట్టిపాటి లక్ష్మీ . వారితో పాటు మాజీ శాసనసభ్యులు నారపుశెట్టి పాపారావు, దర్శి మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య గారు, మున్సిపల్ కమిషనర్ మహేష్, మున్సిపల్ అధికారులు, దర్శి మున్సిపల్ వైస్ చైర్మన్ లు, కౌన్సిలర్ లు, వివిద హోదాల్లో ఉన్న టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు , మరియు తదితరులు అభిమానులు పాల్గొన్నారు.

## కర్ణాటక మద్యం తరలిస్తున్న వ్యక్తి అరెస్ట్




**పలమనేరు సెప్టెంబరు 28,(పెన్ పవర్)**

కర్ణాటక మద్యాన్ని అక్రమంగా తరలిస్తున్న వ్యక్తిని అరెస్ట్ చేసినట్లు పెద్దపంజాని ఎస్సై సహదేవి తెలిపారు. శనివారం తమ పోలీసు సిబ్బందితో కలిసి ఆంధ్రా-కర్ణాటక సరిహద్దుల్లో తనిఖీలు నిర్వహిస్తుండగా.. మండలంలోని నిడిగుంట గ్రామానికి చెందిన మునిరత్నం కుమారుడు సుబ్రహ్మణ్యం(40) కర్ణాటక నుంచి అక్రమంగా 96మద్యం ప్యాకెట్లను తీసుకొస్తున్నట్లు గుర్తించి మద్యాన్ని సీజ్ చేసి నిందితున్ని అరెస్ట్ చేసినట్లు ఆమె తెలిపారు.

## నూకసాని బాలాజీ ని కలిసిన రాచర్ల టిడిపి అధ్యక్షులు కటికె

**గిద్దలూరు పెన్ పవర్ సెప్టెంబర్ 28**

ఆంధ్రప్రదేశ్ టూరిజం శాఖ చైర్మన్ గా నియమితులైన జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నూకసాని బాలాజీ ని శనివారం ఒంగోలు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో రాచర్ల మండలం టిడిపి అధ్యక్షుడు కటికె యోగానంద్ జిల్లా ప్రధాన కార్యదర్శి గోపిరెడ్డి, జీవనేశ్వర రెడ్డిలు కలిసి శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా రాచర్ల మండలంలోన సుప్రసిద్ధ పుణ్య క్షేత్రం నెమలిగుండ్ల రంగనాయక స్వామి టెంపుల్ ని పర్యాటక క్షేత్రం గా మార్చడానికి టూరిజం శాఖ తరపున తోడ్పాటు సహకారం అందించాలని ఈ సందర్భం కోరారు.



# ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు మంచి బుద్ధిని ప్రసాదించు స్వామి

**తిరుమల తిరుపతి దేవస్థానం ప్రతిష్టను ,పవిత్రమైన లడ్డును అపఖ్యాతి పాలు చేయడం చంద్రబాబు నాయుడు కు తగదు.**

**తన స్వార్థం కోసం తిరుమల తిరుపతి దేవస్థానాన్ని రాజకీయం చేయడం విచారకరం.**

**మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు శనివారం షిరిడి సాయిబాబా ఆలయంలో పూజలు చేసిన వైసీపీ శ్రేణులు.**

**రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కు మంచి బుద్ధిని, రాష్ట్ర అభివృద్ధి పట్ల అంకితభావంతో పని చేసే ఆలోచనలను కల్పించాలని కోరుతూ శనివారం కొమరోలు లోని శిరిడి సాయిబాబా ఆలయంలో పూజలు చేసిన వైసీపీ నేతలు, కొమరోలు జడ్పిటిసి సభ్యులు, ఎంపీటీసీలు.**

**కొమరోలు పెన్ పవర్ సెప్టెంబర్ 28**

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు మంచి బుద్ధిని ప్రసాదించాలని, రాష్ట్ర అభివృద్ధి సంక్షేమానికి పాటుపడే విధంగా మంచి ఆలోచనలు కల్పించాలని కోరుతూ ,కొమరోలు జెడ్పిటిసి సభ్యులు సారి వెంకట నాయుడు ఆధ్వర్యంలో పలువురు ఎంపీటీసీలు, పార్టీ శ్రేణులు శనివారం కొమరోలు లోని శిరిడి సాయిబాబా ఆలయంలో పూజలు చేశారు. రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా వైసిపి శ్రేణులు ప్రజాప్రతినిధులు శనివారం ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. ఆ మేరకు జగన్మోహన్ రెడ్డి పిలుపుమేరకు శనివారం కొమరోలు జడ్పిటిసి సభ్యులు సార్వెంకట నాయుడు, మండల వైసీపీ సీనియర్ నేత నాదెళ్ల వెంగయ్య చౌదరి ఆధ్వర్యంలో , కొమరోలు మండల పరిషత్ ఉపాధ్యక్షులు షేక్ మౌలాలి ,ఎంపీటీసీలు షేక్ సుభాని, ఎన్ తిరుపతి రాజు వైసీపీ నాయకులు గోల్కొండ అబ్దుల్ సుభాన్ ,తిరుమలయ్య తదితర కార్యకర్తలతో కొమరోలు లోని శిరిడి సాయిబాబా ఆలయానికి వెళ్లి ప్రత్యేక పూజలు చేశారు .ఆ సందర్భంగా జడ్పిటిసి వెంకట నాయుడు మాట్లాడుతూ, ఇటీవల తిరుమల తిరుపతి దేవస్థానం ప్రతిష్టను పలుచన చేస్తూ, పవిత్రమైన తిరుమల తిరుపతి లడ్డు నాణ్యత పై అనుచిత వ్యాఖ్యలు చేస్తూ, భక్తుల మనోభావాలను అగౌరవ విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యాఖ్యలు చేశారని తెలిపారు. గత దశాబ్దాల కాలంగా తిరుమల తిరుపతి లడ్డు పవిత్రత ,నాణ్యత కొనసాగుతూ వస్తున్నదని, అదేవిధంగా గత వైసిపి ప్రభుత్వం లో కూడా అదే నాణ్యత పవిత్రత కొనసాగిందని ఆయన తెలిపారు. అయితే నారా చంద్రబాబు నాయుడు తమ వందరోజుల పరిపాలనలో ప్రజల నుంచి తీవ్ర విమర్శలు ఎదుర్కొంటున్నారని ,ఆ విమర్శలనుంచి ప్రజల మనసులను తప్పుదారి పట్టించేందుకు నారా చంద్రబాబు నాయుడు తన స్వార్థం కోసం పవిత్రమైన తిరుమల తిరుపతి దేవస్థానాన్ని రాజకీయానికి వాడుకుంటూ



పవిత్రమైన లడ్డులో జంతువుల కొవ్వు కలిసిందని వ్యాఖ్యానించి విస్తృతంగా ప్రచారం చేశారని పేర్కొన్నారు. దీనితో కోట్లాదిమంది భక్తుల మనోభావాలు దెబ్బతిన్నాయని ఆయన తెలిపారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి ప్రజలలో వస్తున్న పేరు ప్రఖ్యాతలను ,ఆయన కార్యక్రమాలు తరలివస్తున్న అసంఖ్యాక ప్రజలను చూసి ఓర్వలేక జగన్మోహన్ రెడ్డి పేరు ప్రతిష్టలను దిగదర్చాలనే కుంచిత స్వభావం, కుటిల రాజకీయాలతో తన స్వార్ధ ప్రయోజనాల కోసం జగన్మోహన్ రెడ్డి పై అపనిందలు వేసి బురద చల్లేందుకు కృషి చేస్తున్నారని విమర్శించారు .ఒక మాజీ ముఖ్యమంత్రిగా, తిరుమల తిరుపతి వెంకటేశ్వర స్వామి భక్తునిగా వైఎస్ జగన్మోహన్ రెడ్డి తిరుమల తిరుపతి కు వెళ్లి వెంకటేశ్వర స్వామి దర్శించుకునేందుకు ఏర్పాటు చేసుకోగా, చంద్రబాబు నాయుడు ప్రభుత్వం జగన్మోహన్ రెడ్డిని అడ్డుకునేందుకు కుటిల ప్రయత్నాలు చేసి ఉమ్మడి తిరుపతి జిల్లాలలో పోలీసు 30 యాక్ట్ ను అమలులోకి తెచ్చారని విమర్శించారు. వైసీపీ నాయకులు శ్రేణులకు పోలీసులు నోటీసులు జారీ చేశారన్నారు .అంతేకాక కూటమినేతలు రాష్ట్రంలో మతాల మధ్య చిచ్చుపెట్టే విధంగా భక్తుల మనోభావాలను దెబ్బతీసే విధంగా, డెకరేషన్ తెరపైకి తెచ్చి ప్రవర్తిస్తున్నారని ,లౌకిక రాజ్యంలో మతాల మధ్య అంతరాలు సృష్టించడం సమంజసం కాదని పేర్కొన్నారు .రాష్ట్ర ప్రజల పరిస్థితిని శాంతిభద్రతల పరిస్థితిని అర్థం చేసుకున్న రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి తన తిరుమల తిరుపతి దేవస్థానం పర్యటనను రద్దు చేసుకుని రాష్ట్రంలో ప్రజలందరూ శాంతియుతంగా ఉండేందుకు చర్యలు తీసుకున్నారని తెలిపారు. కుటిల రాజకీయాలను, రాజకీయ స్వార్థాన్ని ప్రజలను భక్తుల మనోభావాలను దెబ్బతీస్తూ రాజకీయాలను నారా చంద్రబాబునాయుడు చేస్తున్న దుష్ప్రచారాన్ని అడ్డుకోవాలని ఆ మేరకు నారా చంద్రబాబు నాయుడుకు, ఆయన కుమారుడు నారా లోకేష్ కు జనసేన పార్టీ అధినేత రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు మంచి బుద్ధిని ప్రసాదించాలని , రాష్ట్ర ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని కోరుతూ రాష్ట్రవ్యాప్తంగా ఆలయాల్లో పూజలు నిర్వహించాలని వైయస్ జగన్మోహన్ రెడ్డి పిలుపు ఇచ్చారని తెలిపారు .ఆ మేరకు తాము శిరిడి సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు ఆయన మంత్రివర్గ సహచరులకు మంచి బుద్ధిని ప్రసాదించాలని ,కుటిల రాజకీయాలను విడనాడి రాష్ట్ర అభివృద్ధి సంక్షేమంపై ఆయన దృష్టి పెట్టే విధంగా ఆయనకు మంచి ఆలోచనలు కల్పించాలని తాము శిరిడి సాయిబాబాను ప్రార్థించినట్లుగా ఆయన తెలిపారు. ఆ కార్యక్రమంలో మండలంలోని పలు గ్రామాల నుంచి తరలివచ్చిన వైసీపీ నేతలు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# ఇల్లు ఖాళీచేయలేదన్న అక్కసుతో దౌర్జన్యంగా గుణపాలతో ధ్వంసం

### కూతురి కుటుంబాన్ని వీధిన పెట్టిన కన్నతండ్రి?








**పుంగనూరు సెప్టెంబరు 27,(పెన్ పవర్):**

ఇల్లు ఖాళీచేయలేదన్న అక్కసుతో దౌర్జన్యంగా గుణపాలతో ధ్వంసం చేసి కన్న కూతురినే ఓతండ్రి నిత్యం బెదిరిస్తున్న సంఘటన పుంగనూరు నియోజకవర్గ పరిధి చౌడేపల్లి మండలం పందిళ్లపల్లె పంచాయతీ,చుక్కావారిపల్లె గ్రామంలో జరిగింది.ఈమేరకు శనివారం బాధితులు సుజాత గంగులప్ప పలమనేరు ప్రెస్ క్లబ్ సభ్యులను రెండవ సారి ఆశ్రయించింది. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో బాధిత దంపతులు మాట్లాడుతూ...2006వ సంవత్సరంలో పలమనేరు నియోజకవర్గ పరిధి రాయలపేట మండలం, నాగిరెడ్డిపల్లె పంచాయతీ సూరకుంట్లపల్లె నందు గంగులప్పతో వివాహం జరిపించారు.కొంతకాలం తర్వాత కుటుంబ కలహాలు నేపథ్యంలో భర్త పిల్లలతో కలిసివచ్చి పుట్టినిల్లులో వచ్చి స్థిరపడ్డాము.ఈనేపథ్యంలో నా స్వంత డబ్బులు చెల్లించి పుట్టిన ఊరులో సుమారు రెండు లక్షల రూపాయలు వెచ్చించి,తమకు ఎటువంటి ధ్రువపత్రాలు లేకపోవడంతో 2006వ సంవత్సరంలో ఇంటిస్థలాన్ని తన తండ్రి ఈదల అక్కులప్ప పేరుపై పత్రం రాసి కొన్నామన్నారు. అలా నా తండ్రి పేరుతో కొన్న స్థలానికి 2016-17వ సంవత్సరం వరకూ నాపేరు (సుజాత)తో ఇంటి పన్ను చెల్లించామన్నారు. అయితే 2017 సంవత్సరం తరువాత కూడా ఇంటి పన్ను చెల్లించినా పంచాయతీ అధికారులు రసీదు ఇవ్వలేదు.ఇదేమని పంచాయతీ కార్యదర్శిని ప్రశ్నిస్తే .. ఈదల అక్కులప్ప కుమారుడు వాలంటీర్ ఈదల జగదీష్ తన తండ్రి పేరున మార్చివేశాడని అన్నారు. దాదాపు 20 సంవత్సరాల క్రితమే డబ్బులు చెల్లించి చిన్న ఇంటిని కట్టుకొని తనభర్త గంగులప్ప మరియు పిల్లలతో నివసిస్తున్న ఇంటిని ఖాళీ చేసి వెళ్లిపోవాలని తండ్రి అక్కులప్ప బెదిరింపులకు పాల్పడుతున్నాడని ఆమె వాపోయారు. వెంటనే ఇల్లు ఖాళీ చేయాలని గ్రామ పెద్దల ద్వారా తన తండ్రి ఒత్తిడి చేస్తున్నారన్నారు. తాను డబ్బులు చెల్లించి కొన్నఇల్లు ఖాళీచేయనన్న పాపానికే తన తండ్రి అక్కులప్ప,పుంగనూరు నగరి బ్రాంచ్ ముతూట్ ఫైనాన్స్ నందు మేనేజరుగా పనిచేస్తున్న అరుణ్ కుమార్,అతని బామ్మర్దులు దేవేంద్ర, మహేంద్ర శుక్రవారం రాత్రి దౌర్జన్యంగా గుణాపాలతో ఇంటి పైకప్పు ధ్వంసం చేశారన్నారు.ఇదే గొడవలపై జిల్లా కలెక్టర్ దృష్టికి, మండల తహసీల్దార్ దృష్టికి, గ్రామరెవెన్యూ అధికారి దృష్టికి,పంచాయతీ కార్యదర్శి దృష్టికి తీసుకుని వెళ్లినా ఎటువంటి స్పందన లేకపోవడంతో మీడియానుబ్ ఆశ్రయించామని బాధితులు వాపోయారు.తన కుటుంబ సబ్యులకు తన తండ్రితో బాటు ఆయన తరపు బంధువులతో ప్రాణహాని ఉందని,కావున అధికారులు తమకు న్యాయం చేయాలని భాదితులు కోరారు.

# సంఘసంస్కర్తలకు జాషువా ఆదర్శ పురుషుడు

### కారంచే డు ఉద్యమ నేత దుడ్డు భాస్క రరావు



**చీరాల, సెప్టెంబర్ 28,పెన్ పవర్**

సంఘ సంస్కర్తలకు జాషువా ఆదర్శ పురుషుడు అని, కారంచేడు ఉద్యమనేత దుడ్డు భాస్కర రావు అన్నారు. చీరాల మండలం విజయనగర కాలనీలో, కారంచేడు ఉద్యమ నాయకులు దుడ్డు భాస్కర రా వు అధ్యక్షతన, గుర్రం జాషువా 129 వ జయంతి ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భం గా వక్తలు మాట్లాడుతూ, ఆధు నిక తెలుగు కవులలో ప్రముఖ స్థానం పొందిన కవి గుఱ్ఱం జా షువా అని, సమకాలీన కవిత్వ ఒరవడియైన భావ కవిత్వ రీతి నుండి పక్కకు జరిగి, సామాజి క ప్రయోజనం ఆశించి రచన లు చేసాడన్నారు. తక్కువ కు లంగా భావించబడ్డ కులంలో జన్మించినందు వలన అనేక అవమానాలు ఎదుర్కొన్నాడ ని, అయితే కవిత్వాన్ని ఆయు ధంగా చేసుకుని, ఈ మూఢా చారాలపై తిరగబడ్డాడన్నారు. జాషువా కవిత్వంలో అణగా రిన, అస్పృశ్యతకు గురైన వె నుకబడిన వర్గాల, ప్రయోజనా లను ఆశించి మాత్రమే, రచన లు చేశాడని, తన కవితల ద్వా రా, సాంఘిక సమస్యలను ప్ర స్తావిస్తూ, ప్రజలలో చైతన్యాన్ని రగిలించాడన్నారు. తెలుగు ప్రజల కవి గా, భాషా చంధస్సు లో భావ కవిగా పేరు పొందార న్నారు. 'వడగాల్పు నా జీవిత మైతే, వెన్నెల నా కవిత్వం'అని ఆయన చెప్పారన్నారు. నిత్య జీవితంలో, సాహితీ జీవితం లో, ఎన్నో కష్టాలు ఎదురైనా, ధీరత్వంతో నిబ్బరంగా ఎదు ర్కోవడం, ఆయన విజయ సంకేతం అని, జాషువా రచన లు, సేవలను కొనియాడారు. కార్యక్రమంలో కార్య నిర్వాహ కులు తేళ్ల సుబ్బారావు, బుడం గుంట్ల లక్ష్మీ నరసయ్య, గొర్రెపా టి రవి, దుడ్డు వందనం, తేళ్ల లక్ష్మీప్రసాద్,దుడ్డు ఏసుపాదం, తేళ్ల లక్ష్మయ్య, చుండూరు వీర య్య, పసుమర్తి ఋషి కుమా ర్, నూనె అమ్మయ్య, తేళ్ల మా ర్క్, బిరుదు సురేష్ కుమార్, దుడ్డు కృపారావు, గొర్రెపాటి వందనం, కొమ్మూరి లైమన్, దుడ్డు కృపారావు, తేళ్ల ఇర్మి యా, దుడ్డు బాబురావు, జాం బు, దిలీప్ తదితరులు పాల్గొ న్నారు.

## పౌష్టికాహారంతోనే ఆరోగ్యం సాధ్యం

### డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి



**దొనకొండ సెప్టెంబర్ 28 పెన్ పవర్**

స్థానిక మండల కేంద్రంలో మండల అభివృద్ధి అధికారి కార్యాలయ ఆవరణంలో శనివారం పౌష్టికాహార మాసోత్సవం ముగింపు సభ సిడిపిఓ సిహెచ్ భారతి ఆధ్వర్యంలో ఘనముగా జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా దర్శి కూట ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి హాజరైనారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో అంగన్వాడిల ద్వారా పిల్లలకు గర్భిణీలకు బాలింతలకు పౌష్టికాహారాన్ని అందిస్తున్నారని అన్నారు. ప్రతి బిడ్డకు గర్భిణీలకు బాలింతలకు పౌష్టికాహారం అందేలా అందరూ బాధ్యత వహించాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. గర్భిణీలకు పిల్లలకు సముతుల్య పౌష్టికాహారం అందించడం ద్వారా చిన్నారులలో మంచి తెలివితేటలతో పాటు దృఢముగా ఉంటారని, తత్ఫలితంగా భవిష్యత్తులో మెరుగైన సమాజం ఏర్పడడానికి ఇది ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. సిడిపిఓ సిహెచ్ భారతి మాట్లాడుతూ చిన్నపిల్లలు గర్భిణీలు బాలింతలు ఆకుకూరలు కూరగాయలు పాలు గుడ్లు చిరుధాన్యాలు విలువలతో కూడిన ఆహార పదార్థాలలో తీసుకోవాలని అన్నారు. అంగన్వాడి కార్యకర్తలు పౌష్టికాహార నమూనాలను తయారుచేసి అందరికీ పంచిపెట్టారు. డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి స్టాళ్లను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. తదనంతరం గర్భిణులకు సీమంతాలు నిర్వహించారు. చిన్నపిల్లలకు అక్షరాభ్యాసం చేశారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి ఎం శ్రీదేవి, మండల విద్యాశాఖ అధికారి ఎం సాంబశివరావు, జడ్పిటిసి ఎం సుధాకర్, తెలుగుదేశం పార్టీ దర్శి నియోజకవర్గం బీసీ సెల్ అధ్యక్షులు మోడీ వెంకటేశ్వర్లు, తెలుగుదేశం పార్టీ నాయకులు కొమ్ముతోటి సుబ్బారావు, తెలుగుదేశం పార్టీ నాయకులు పనిదపు అనంత రాములు, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అంగన్వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక పూజలు నిర్వహించిన బుర్రా





**కందుకూరు పెన్ పవర్, సెప్టెంబర్ 28**

మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు శ్రీవారి లడ్డు ప్రసాదాన్ని అపవిత్రం చేసిన నారా చంద్రబాబు నాయుడు పాపానికి ప్రక్షాళన కోరుతూ ఈ పాపము రాష్ట్ర ప్రజల మీద పడకుండా వెంకటేశ్వర స్వామి గుడిలో మాజీ ఎమ్మెల్యే వైసీపీ కందుకూరు నియోజకవర్గం ఇన్చార్జి బుర్రా మధుసూదన్ యాదవ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయన వెంట పలువురు వైకాపా నాయకులు పాల్గొన్నారు.

# వర్మకు ఫస్ట్ లిస్ట్ లో ప్లేస్ ఎక్కడ

**కాకినాడ, సెప్టెంబర్ 28, పెన్ పవర్:** రాష్ట్రంలో టీడీపీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి.. నామినేటెడ్ పదవుల కోసం ఆశావహులు ఎదురు చూస్తున్నారు. ఈ నేపథ్యంలో రెండు రోజుల క్రితం ప్రభుత్వం పలు నామినేటెడ్ పోస్టులను భర్తీ చేసింది. రాష్ట్రంలో మొత్తం 99 మందితో తొలి నామినేటెడ్ పదవుల జాబితాను కూటమి ప్రభుత్వం ప్రకటించింది. ఇందులో బీసీ, ఎస్సీ, మైనార్టీ ఎస్టీలకు పెద్దపీట వేసినట్లుగా ప్రకటించారు. ఉమ్మడి జిల్లా నుంచి ఏడు కార్పొరేషన్లల్లో 14 మందికి తొలి జాబితాలో అవకాశం కల్పించారు. అందులో జనసేనకు ఒక కార్పొరేషన్ చైర్మన్, నాలుగు కార్పొరేషన్లకు డైరెక్టర్లు పదవులు దక్కాయి. టీడీపీకి ఎనిమిది డైరెక్టర్ పదవులు దక్కాయి. బీజేపీ ఒక డైరెక్టర్ పదవి దక్కింది. అందులో భాగంగా రాష్ట్ర పౌరసరఫరాల కార్పొరేషన్ చైర్మన్‌గా.. కాకినాడ సిటీ నియోజకవర్గానికి చెందిన జనసేన నేత తోట మెహర్ సీతారామ సుధీర్‌కు కేటాయించారు. పౌరసరఫరాల సంస్థలో డైరెక్టర్లుగా పెద్దాపురానికి చెందిన బీజేపీ నాయకురాలు తుమ్మల పద్మజ, ముమ్మిడివరానికి చెందిన టీడీపీ నాయకులు మోకా ఆనందసాగర్, కాకినాడ సిటీకి చెందిన జనసేన నాయకురాలు కదలి ఈశ్వరికి నియమించారు. పద్మశాలి వెల్ఫేర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్లుగా రాజమండ్రి సిటీకి చెందిన టీడీపీ నేత హరి కిషోర్, రాజమండ్రి రూరల్‌కి చెందిన టీడీపీ నేత ఎం. శివ సత్య ప్రసాద్, పిఠాపురానికి చెందిన టీడీపీ నేత తాడే సత్యనారాయణ, పిఠాపురానికి చెందిన జనసేన నేత సూరిశెట్టి నాగకృష్ణను నియమించారు. ఏపీ అర్బన్ ఫైనాన్స్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌లో రాజమండ్రి సిటీకి చెందిన టీడీపీ నేత ఎర్రా వేణుగోపాల్ రెడ్డికి పదవి దక్కింది. టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌లో రాజమండ్రి సిటీకి చెందిన టీడీపీ నాయకుడు వాసిరెడ్డి రాంబాబు, జనసేనకు చెందిన గంటా స్వరూప దేవికి, ఏపీ మార్క్ ఫెడ్‌లో డైరెక్టర్‌గా రాజోలుకు చెందిన జనసేన నేత గుండుబోగుల నరసింహారావుకు, స్టేట్ సీడ్స్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్‌గా అమలాపురం టీడీపీ నాయకురాలు, మాజీ ఎమ్మెల్యే చిల్లా జగదీశ్వరికి, రాష్ట్ర వినియోగదారుల పరిరక్షణ కౌన్సిల్ సభ్యులుగా ముమ్మిడివరానికి చెందిన టీడీపీ నాయకుడు నాగిడి నాగేశ్వరరావులకు అవకాశం దక్కింది. ఎప్పటి నుంచో పదవులను ఆశిస్తున్న ఆశావహులకు మొదటి జాబితాలో అవకాశం దక్కకపోవడంతో నిరాశ చెందారు. ప్రధానంగా గడచిన ఎన్నికల్లో టికెట్ ఆశించి, పొత్తుల వల్ల త్యాగం చేసిన వారికి భంగపాటు తప్పలేదు. వాస్తవానికి కూటమి సర్కారు అధికారంలోకి వచ్చినప్పటి నుంచీ కొందరు మంతనాలు ప్రారంభించారు. జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు, మంత్రులు చుట్టూ ప్రదక్షిణలు చేస్తూ తమ ప్రతిపాదనలను వారి ముందు ఉంచారు. మాజీ ఎమ్మెల్యేలు, మంత్రులు, సీనియర్ నాయకులు నామినేటెడ్ పోస్టులను దక్కించుకునేందుకు ప్రయత్నించారు. మొదటి విడతలో కీలక కార్పొరేషన్ల పదవులను ప్రకటించినా పలువురికి అవకాశం రాలేదు. ఇందులో టీడీపీ జిల్లా అధ్యక్షుడుగా ఉన్న మెట్ట ప్రాంతానికి చెందిన జ్యోతుల నవీన్ కాకినాడ ఎంపీ సీటుని ఆశించారు. కానీ పొత్తులో భాగంగా జనసేనకు కేటాయించారు. ఇప్పుడు ఏదొక కార్పొరేషన్ పదవి దక్కుతుందని ఎదురు చూసినా నిరాశ ఎదురైంది. అయితే ఆయనకు డీసీసీబీ చైర్మన్ పదవి ఇస్తారనే ప్రచారం జరుగుతోంది. అలాగే పిఠాపురం నియోజకవర్గంలో పవన్ కళ్యాణ్ విజయం కోసం శ్రమించిన మాజీ ఎమ్మెల్యే ఎస్‌వీఎస్ఎన్ వర్మ.. మొదటి నుంచీ కీలక పదవి ఆశిస్తున్నారు. ఎమ్మెల్సీ పదవి ఇస్తామని గతంలో చంద్రబాబు హామీ ఇచ్చినా నేటికీ అమలు చేయలేదు. కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత రెండు ఎమ్మెల్సీ పదవులకు ఎన్నిక జరిగింది. అందులో ఒకటి టీడీపీ, మరొకటి జనసేనకు వెళ్లాయి. అయితే చంద్రబాబు హామీ ఇచ్చిన నేపథ్యంలో అప్పుడే అందరూ పిఠాపురం వర్మకు టీడీపీ తరపున ఎమ్మెల్సీ టిక్కెట్టు ఇస్తారని అనుకున్నారు. కానీ.. టీడీపీ తరపున సీ.రామచంద్రయ్యకు ఇచ్చి, వర్మకు మొండి చెయ్యి చూపించారు. ఇప్పుడు ఏదొక కార్పొరేషన్ చైర్మన్ పదవి అయినా దక్కుతుందని ఎదురు చూసినా ఈసారీ కూడా నిరాశ తప్పలేదు. అలాగే ఇదే నియోజకవర్గం నుంచి టీడీపీ సీనియర్ నేత అల్లుమల్లు విజయకుమార్, జనసేన సీనియర్ నాయకుడు తెలగంశెట్టి వెంకటేశ్వరరావు తదితరులు నామినేటెడ్ పదవులను ఆశించారు. కానీ దక్కలేదు. కాకినాడ రూరల్ నియోజకవర్గం నుంచి టీడీపీ సీనియర్ నాయకుడు, మాజీ ఎమ్మెల్యే పిల్లి సత్యనారాయణ, పిల్లి అనంతలక్ష్మి దంపతులు, టీడీపీ సీనియర్ నాయకుడు వాసిరెడ్డి ఏసుదాసు కూడా కార్పొరేషన్ పదవిని ఆశించి నిరాశ చెందారు. కాకినాడ సిటీ నియోజకవర్గం నుంచి ముత్తా గోపాలకృష్ణ మాజీ మంత్రిగా పని చేశారు. ఆ ఆయన కుమారుడు ముత్తా నవీన్ జనసేన సీనియర్ నాయకునిగా పని చేస్తున్నారు. ఆయన కూడా నామినేటెడ్ పోస్ట్ కోసం ఎదురు చూశారు. ప్రముఖ కాంట్రాక్టర్ జి.చంద్రమౌళి, మాజీ టీడీపీ కార్పొరేటర్లు తుమ్మల రమేష్, బాలాజీ, ప్రత్తిపాడు నియోజకవర్గానికి చెందిన జనసేన సీనియర్ నాయకుడు కత్తిపూడి బాబీలు పదవులు ఆశిస్తున్న వారిలో ఉన్నారు. పెద్దాపురం జనసేన నియోజకవర్గ ఇన్చార్జ్ తుమ్మల బాబు (రామస్వామి) కూడా ఎమ్మెల్సీ వస్తుందనే ఆశతో తొలుత ఉన్నారు. కానీ టీడీపీ, జనసేన కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత జరిగిన మొదటి ఎమ్మెల్సీ ఎన్నికల్లో జనసేన తరపున హరి ప్రసాద్‌ను ఆ పార్టీ రంగంలో దింపింది. దీంతో ఎమ్మెల్సీ పదవి ఆశించిన తుమ్మల బాబు భంగపాటు పడ్డారు. ఆ తరువాత కనీసం కార్పొరేషన్ పదవి అయిన వస్తుందని ఆశించారు. కానీ ఆ పదవి దక్కకపోవడంతో ఆయన కార్యకర్తలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. పెద్దాపురంలో అసలు బలమే లేని బీజేపీకి కార్పొరేషన్‌లో స్థానం కల్పించారు. ఈ నియోజకవర్గంలో టీడీపీకి పదవులు ఉన్నాయి. ఏమీ లేని బీజేపీకి పదవులు ఉన్నాయి. కానీ బలమైన జనసేనకు మాత్రం ఒక్క పదవి కూడా లేదు. దీంతో జనసేన శ్రేణులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఎందుకంటే పొత్తులో భాగంగా ఎమ్మెల్యే టిక్కెట్టు రాకపోయినప్పటీ, పార్టీని అంటిపెట్టుకుని ఉన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఎక్కడ, ఏ కార్యక్రమం జరిగినా అక్కడికి పెద్దాపురం నుంచి బస్సులు పెట్టి జానాన్ని తీసుకెళ్లేవారు. అలాంటి తుమ్మల బాబుకు కార్పొరేషన్‌లో కూడా స్థానం దక్కకపోవడంతో జనసైనికులు ఆగ్రహంగా ఉన్నారు. తూర్పుగోదావరి జిల్లాలో రాజమండ్రి సిటీ నియోజకవర్గ టీడీపీ సీనియర్ నేత గన్ని కృష్ణ, జనసేన నాయకుడు అనుశ్రీ సత్యనారాయణ, నిడదవోలు నియోజకవర్గం నుంచి మాజీ ఎమ్మెల్యే బూరుగుపల్లి శ్రీనివాస నాయుడు, కొవ్వూరు నియోజకవర్గానికి చెందిన మాజీ మంత్రి జవహర్, రాజానగరం నియోజకవర్గం నుంచి సీనియర్ టీడీపీ నేత ఆ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి బొడ్డు వెంకటరమణ చౌదరి, గోపాలపురం నియోజకవర్గం నుంచి మాజీ జిల్లా పరిషత్తు చైర్మన్ టీడీపీ నేత నామినేటెడ్ పదవులను ఆశించి భంగపడ్డారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం నియోజకవర్గం జనసేన సీనియర్ నాయకులు లింగోలు పండు, పి.గన్నవరం నియోజవర్గం నుంచి ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా జనసేన ఉపాధ్యక్షుడు సిరిగినీడి వెంకటేశ్వరరావు, రాజోలు నియోజకవర్గానికి చెందిన జనసేన సీనియర్ నాయకులు గెద్దం మహాలక్ష్మి ప్రసాద్, రాపాక రమేష్, రామచంద్రాపురం నుంచి మాజీ ఆర్టీసీ జిల్లా రీజినల్ చైర్మన్ గా పనిచేసిన టీడీపీ నేత పితాని బాలకృష్ణ, జనసేన నుంచి కె.చంద్రశేఖర్, కొత్తపేట నియోజకవర్గంలో జనసేన ఇంఛార్జ్ బండారు శ్రీనివాసరావు, మండపేట జనసేన నియోజకవర్గం ఇంఛార్జ్ లీలా కృష్ణ తదితరులు పోస్టులను ఆశించినా ఈ సారి నిరాశ తప్పలేదు. ప్రస్తుతం వివిధ కార్పొరేషన్ల పదవులను మాత్రమే ప్రకటించిన నేపథ్యంలో ఇంకా వ్యవసాయ మార్కెట్ కమిటీలు, ఆలయ కమిటీలు, కౌడా చైర్మన్, డైరెక్టర్లు, టీటీడీ ట్రస్టు బోర్డు సభ్యులు, జిల్లా గ్రంథాలయాల సంస్థల చైర్మన్లు, డీసీసీబి, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు, పిఠాపురంలో కుక్కుటేశ్వర స్వామి దేవస్థానం, శ్రీపాద శ్రీవల్లభ గుడి, శ్రీ సంస్థాన సత్రం.. ఇలా పలు పదవులు భర్తీ చేయాల్సి ఉంది. ఈ సారైనా అవకాశం దక్కించుకునేందుకు మంతనాలు జరుపుతున్నారు.

# ప్రభుత్వ పరిహారం.. బ్యాంకుల పాలు



**విజయవాడ, సెప్టెంబర్ 28, పెన్ పవర్:** బుడమేరు వరదల్లో సర్వం కోల్పోయిన బాధితుల్ని ఆదుకోడానికి రాష్ట్ర ప్రభుత్వం పరిహారాన్ని ప్రకటిస్తే అది కాస్త బ్యాంకుల పాలవుతోంది. గత రెండ్రోజులుగా ఏపీ ప్రభుత్వం ఆధార్ కార్డుతో లింకైన బ్యాంకు ఖాతాలకు పరిహారాన్ని చెల్లిస్తోంది. ఈ క్రమంలో కొందరు వరద బాధితుల పరిహారాన్ని బ్యాంకులు తమ పాత బాకీల్లో జమ చేసుకుంటున్నాయి. మైనస్ అకౌంట్లలోఉన్న నగదును బ్యాంకులు మళ్లించుకుంటుండంతో బాధితులు కన్నీటి పర్యంతం అవుతున్నారు. వరద బాధితుల నష్టం గణించినపుడు ఇచ్చిన బ్యాంకు అకౌంట్ ఒకటైతే ఆ ఇంట్లో ఎవరి అకౌంట్లో మైనస్ ఖాతా ఉంటే ఆ ఖాతాలకు నగదు బదిలీ చేశారనే ఆరోపణలు ఉన్నాయి. దీంట్లో బాధితులు లబోదిబోమంటున్నారు. కుటుంబంలో డిబిటి మ్యాపింగ్ ఉన్న ఖాతాలకు పరిహారం జమ చేస్తున్నట్టు బ్యాంకులు చెబుతున్నాయి. కొందరికి ఇనాక్టివ్ ఖాతాలు, ఆధార్ కేవైసీ కానీ ఖాతాలకు కూడా పరిహారం జమైన ఉదంతాలు వెలుగు చూశాయి. బుడమేరు వరదల్లో ముంపుకు గురైన బాధితులకు పరిహారాన్ని ఏపీ ప్రభుత్వం చెల్లించింది. ఈ క్రమంలో పలు జాతీయ బ్యాంకులు, ప్రైవేట్ బ్యాంకులు ఈ మొత్తాన్ని పాతబకాయిలు, మైనస్ అకౌంట్లలో జమ చేసుకుంటున్నాయి. బుధవారం నుంచి నగదు చెల్లింపులు మొదలు కావడంతో లబ్దిదారులు బ్యాంకులకు క్యూ కడుతున్నారు. ఈ క్రమంలో ఆ ఖాతాల్లో నగదు పడినా వెంటనే బ్యాంకులకు ఆటోమెటిక్ డెబిట్ కావడంతో తామేమి చేయలేమని సిబ్బంది చేతులెత్తేస్తున్నారు. సర్వం కోల్పోయిన బాధితులకు పరిహారం అందకుండా బ్యాంకులు చేయడంపై బాధితులు నిరసన వ్యక్తం చేస్తున్నారు. నగదు రాకపోవడంతో బ్యాంకుల వద్ద బాధితులు ఉసురుమంటూ వెనుదిరుగుతున్నారు. ఆధార్ బేస్డ్ పేమెంట్స్ పద్ధతిలో ప్రత్యక్ష నగదు బదిలీ పద్ధతిలో పరిహారాన్ని ఏపీ ప్రభుత్వం చెల్లించింది. పరిహారం నగదు విషయంలో బ్యాంకులకు సరైన మార్గదర్శకాలు లేకపోవడంతో ఈ సమస్యలు తలెత్తాయి. కెనరా బ్యాంకు ఖాతాదారులకు ఈ సమస్యలు ఎక్కువగా ఎదురైనట్టు బాధితులు ఆరోపిస్తున్నారు. బుడమేరు వరద బాధితులకు పరిహారం చెల్లింపు కొనసాగుతోంది. గురువారం సాయంత్రానికి దాదాపు 536.28కోట్ల రూపాయల పరిహారాన్ని ముంపు బాధితుల ఖాతాలకు ఆధార్ బేస్డ్ చెల్లింపుల ద్వారా నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా సహకారంతో చేపట్టారు. గురువారం సాయంత్రానికి మొత్తం 3,71, 302మందికి పరిహారం చెల్లింపుకు ఏర్పాట్లు చేసినట్టు రెవిన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్పీ సిసోడియా హిందుస్తాన్ టైమ్స్‌కు తెలిపారు. మరో రూ.10.69కోట్ల రుపాయల చెల్లింపులు సాంకేతిక కారణాలతో నిలిచిపోయాయన్నారు. 16668మంది బాధితులకు టెక్నికల్ ఇష్యూస్ వల్ల పరిహారం చెల్లింపు జరక బ్యాంకు ఖాతాలకు తిరిగి వచ్చాయని వివరించారు. మొత్తం 3,54,634మంది బాధితులకు రూ. 525.59కోట్ల రుపాయల్ని వారి బ్యాంకు ఖాతాలకు జమ చేశారు. మిగిలిన వారికి కూడా చెల్లింపులు కొనసాగుతాయని వివరించారు. నగరంలోని వివిధ దశల్లో చేపట్టిన వరద నష్టం గణనలో పలు కుటుంబాలు తమకు పరిహారం అవసరం లేదని పేర్కొన్నాయి. ఇలాంటి కుటుంబాలు దాదాపు 80వేల వరకు ఉండొచ్చని సిఎంఓ కార్యాలయ వర్గాలు తెలిపాయి. వరదల్లో ప్రధానంగా ఒక అంతస్తులోపు మాత్రమే నివాసాలు ఉన్న వారికి ఎక్కువ నష్టం వాటిల్లింది. రెండో అంతస్తు ఉన్న వారికి వరద ముంపుకు గురి కాలేదు. మొదటి అంతస్తులోపు ఉన్న వారికి రూ.25వేలు, మొదటి అంతస్తు ఆపై ఉన్న వారికి రూ.10వేల పరిహారం ప్రభుత్వం ప్రకటించింది. ద్విచక్ర వాహనానికి రూ.3వేలు, ఆటోకు రూ.10వేలు చెల్లించారు. దుకాణాలు, పశువులు, కోళ్లు ఇలా అన్నింటికి లెక్క కట్టి పరిహారం చెల్లించారు. వరద నష్టం గణనలో పలు కుటుంబాలు తమకు ఎలాంటి నష్టం జరగలేదని, పరిహారం అవసరం లేదని పేర్కొనడాన్ని అధికారులు గుర్తించారు. ఇలాంటి కుటుంబాలు 80వేల వరకు ఉండొచ్చని, వరద నష్టం చెల్లింపు పూర్తైన తర్వాత పూర్తి వివరాలను వెల్లడించనున్నారు.

**రుణాలు కింద జమవద్దు= కలెక్టర్**

లబ్ధిదారులు బ్యాంకుల నుంచి ఇప్పటికే ఏవిధమైన రుణాలునైనా తీసుకొని ఉంటే జమచేసిన ఆర్థిక సహాయాన్ని రుణం కింద జమచేసుకోవద్దని సూచించారు. సర్వం కోల్పోయి ఎన్నో ఆర్థిక మానసిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న బాధితులను మానవతా దృక్పథంతో ఆదుకోవాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపై ఉందన్నారు. ఈ విషయంలో బ్యాంకుల భాగస్వామ్యం అవసరమన్నారు. జమచేసిన సొమ్ము ఆటోమేటిక్‌గా రుణ తిరిగి చెల్లింపు కింద కట్ అయినట్లు గుర్తిస్తే ఆయా బ్యాంకు అధికారులు లబ్ధిదారులకు సమాచారమందించాలన్నారు. తిరిగి వారికి నగదు రూపంలో ఆర్థిక సహకారాన్ని అందించి వారు ఇబ్బందుల నుంచి బయటపడేయడంలో సహకరించాలని కలెక్టర్ సృజన బ్యాంకు అధికారులకు సూచించారు. దీనిపై కలెక్టర్ సూచనలను పరిగణనలోకి తీసుకొని తప్పనిసరిగా ఆర్థిక సహాయం బాధితులకు అందేలా చర్యలు తీసుకుంటామని బ్యాంకర్లు చెప్పారు. లబ్ధిదారులకు సహకరించడంలో బ్యాంకర్లు ముందుంటామని తెలిపారు

# జనసేన గూటికి బొత్స లక్ష్మణరావు...?

**విజయనగరం, సెప్టెంబర్ 28, పెన్ పవర్:** )వలస రాజకీయంలో ఇదో పెద్ద ట్విస్టు.. మరీ ముఖ్యంగా ఉత్తరాంధ్ర రాజకీయాల్లో ఊహించని మార్పు. రాష్ట్ర రాజకీయాలను శాసించిన ఉత్తరాంధ్ర నేత, మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ కుటుంబం నుంచి ఓ కీలక నేత జనసేనలో చేరనున్నాడనే సమాచారం ఆసక్తికరంగా మారింది. ఇన్నాళ్లు కుటుంబమే బొత్సకు బలం అనుకుంటుండగా, ఆ కుటుంబం నుంచి ఒకరు బొత్సను ధిక్కరించి రాజకీయంగా విభేదించి జనసేనలో చేరతానని ప్రకటించడం పొలిటికల్‌గా హీట్ పుట్టిస్తోంది. అంతేకాదు అసెంబ్లీ ఎన్నికల్లో బొత్స కుటుంబ సభ్యుల్లో ఒకరిని ఓడించేలా ఆయన సొంత సోదరుడే పావులు కదిపాడనే ప్రచారం కూడా కాక రేపుతోంది. ఈ పరిస్థితుల్లో ఇన్నాళ్లు ఊహాగానమే అనుకున్నా.. బొత్స ఫ్యామిలీ వార్ నిజమని తేలిపోయిందని అంటున్నారు. ఉత్తరాంధ్ర లీడర్లలో బొత్సకు ఎదురులేదని చెబుతుంటారు. గత ఎన్నికల్లో ఓడినా అధిష్టానం వద్ద పరపతితో గత నెలలో జరిగిన విశాఖ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో ఎమ్మెల్సీగా పోటీ చేసి ఏకగ్రీవంగా గెలుపొందారు. ఇక అదనపు బోనాంజాగా మండలిలో ప్రతిపక్ష నేత పోస్టును కొట్టేశారు. ఉమ్మడి రాష్ట్రంలో పీసీసీ చీఫ్‌గా పనిచేసిన బొత్స?. ఒకానొక సమయంలో ముఖ్యమంత్రి రేసులో ఉన్నాననే సంకేతాలిచ్చారు. ఇలా సాధారణ కార్యకర్త నుంచి కీలక నేతగా ఎదిగిన బొత్సకు కుటుంబమే పెద్ద బలం. దాదాపు మూడు దశాబ్దాలుగా రాజకీయాల్లో ఉన్న బొత్సకు ఆయన కుటుంబ సభ్యుల అండదండలు పుష్కలంగా ఉండేవి. దాదాపు పది మంది వరకు బొత్స సోదరులు, సోదరీమణులు తమ కుటుంబ సభ్యులతో కలిసి ఉమ్మడి విజయనగరం జిల్లా వ్యాప్తంగా ప్రభావం చూపుతుంటారు. చుట్టాలు, బంధువులుతో జిల్లా వ్యాప్తంగా బొత్సకు బంధుగణం ఉంటుంది. అందుకే ఆయన స్ట్రాంగ్ లీడర్‌గా ఎదిగారు. సొంత సోదరులు, సోదరీమణులతోపాటు దూరపు బంధువులు కూడా బొత్సకు వ్యతిరేకంగా నడిచే పరిస్థితి ఇంతవరకు ఎదురుకాలేదు. కానీ, తొలిసారిగా ఆయన సొంత సోదరుడే ధిక్కార స్వరం వినిపించడం చర్చనీయాంశంగా మారిందంటున్నారు. సీనియర్ నేత బొత్సకు మూడో సోదరుడైన లక్ష్మణరావు చాలా కాలంగా రాజకీయాల్లోకి ప్రవేశించాలని ఉబలాట పడేవారని చెబుతారు. అయితే బొత్స, ఆయన భార్య ఝాన్సీలక్ష్మి, బొత్స సోదరుడు అప్పలనరసయ్య, వరసకు సోదరుడైన నెల్లిమర్ల మాజీ ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు, మేనల్లుడు మజ్జి శ్రీనివాసరావు ప్రత్యక్ష రాజకీయాల్లో ప్రవేశించి లక్ష్మణరావుకు అవకాశం లేకుండా చేశారంటారు. కానీ, ఆయన ఎప్పుడూ అలాంటి అసంతృప్తికి లోనుకాకుండా అన్న చెప్పిన విధంగా నడుచుకునే వారంటారు. కానీ, రాజకీయంగా ఎదగాలనే ఆశ మాత్రం తీరని కోరికగా మిగిలిపోవడంతో గత ప్రభుత్వంలో తెర వెనుక నుంచి తెరపైకి రావాలని ప్రయత్నించారని అంటారు. ఈ క్రమంలోనే నెల్లిమర్ల నియోజకవర్గంపై ఫోకస్ చేసిన లక్ష్మణరావు? తన కంటూ ప్రత్యేక వర్గాన్ని తయారు చేసుకున్నట్లు చెబుతున్నారు. ఐతే ఇప్పటికే బొత్స కుటుంబంలో నలుగురైదుగురు ఎమ్మెల్యే, ఎంపీలుగా పనిచేయడంతో లక్ష్మణరావుకి వైసీపీలో చాన్స్ ఇచ్చే పరిస్థితి



కనిపించడం లేదనే టాక్ ఉంది. ఇక నెల్లిమర్ల మాజీ ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడితోనూ బొత్స లక్ష్మణరావుకి గ్యాప్ ఉందంటున్నారు. ఈ ఇద్దరి పంచాయితీని బొత్స కూడా పరిష్కరించకపోవడంతో గత ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థి అయిన కుటుంబ సభ్యుడు అప్పలనాయుడిని ఓడించేలా బొత్స లక్ష్మణరావు పనిచేశారని చెప్పుకొంటున్నారు. ఎన్నికల్లో వైసీపీకి పనిచేయలేదనే ప్రచారం జరుగుతున్న సమయంలోనే లక్ష్మణరావు జనసేనలో చేరనున్నట్లు ప్రకటన చేయడంతో ఇన్నాళ్లు జరిగిన ప్రచారం నిజమని తేలిపోయిందని అంటున్నారు. తనకు అవకాశం ఇచ్చే విషయంలో అన్న నుంచి స్పష్టమైన హామీ లభించకపోవడంతో ఇన్నాళ్లు తెరచాటుగా జనసేనతో కలిసి పనిచేసిన లక్ష్మణరావు.. అధికారికంగా జనసేన కండువా కప్పుకోవాలని డిసైడ్ అయ్యారంటున్నారు.

## నేడు ప్రపంచ హృదయ దినోత్సవం




ప్రపంచ హృదయ దినోత్సవం ప్రతి సంవత్సరం ప్రపంచవ్యాప్తంగా సెప్టెంబరు 29 న జరుపుకుంటారు. ఈ దినోత్సవమును ప్రపంచ ఆరోగ్య సంస్థ, వరల్డ్ హార్ట్ ఫెడరేషన్ లు సంయుక్తంగా నిర్వహిస్తాయి. ఈ రోజున ప్రతి ఒక్కరు గుండె జబ్బులపై అవగాహన పెంచుకొని గుండె జబ్బులు రాకుండా ఉండేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి తెలుసుకొంటారు. గుండెపోటు, గుండె జబ్బులను నివారించడంకోసం 1946లో జెనీవా దేశంలో వరల్డ్ హార్ట్ ఫెడరేషన్ సంస్థ ఏర్పాటయింది. 1999లో అప్పటి వరల్డ్ హార్ట్ ఫెడరేషన్ ప్రెసిడెంట్ తొలిసారిగా ఈ దినోత్సవాన్ని జరిపాడు. అలా 2000 నుండి ప్రపంచవ్యాప్తంగా ప్రారంభించబడింది. 2010 వరకు సెప్టెంబరు నెలలోని ఆఖరి ఆదివారం నిర్వహించబడిన ఈ దినోత్సవం, 2011వ సంవత్సరం నుంచి సెప్టెంబరు 29వ తేదీన నిర్వహించబడుతోంది. గుండెను ఆరోగ్యంగా చూసుకోవడం, వ్యాధి రాకుండా అవగాహన కలిగించడం మొదలైన అంశాలపై ప్రపంచవ్యాప్తంగా ఈ రోజున ప్రచారం చేస్తారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ,వరల్డ్ హార్ట్ ఫెడరేషన్ సంయుక్తంగా దాదాపు 100 దేశాలలో 196 కార్డియాలజీ సొసైటీలను ఏర్పాటుచేసి వాటిద్వారా ఆరోగ్య తనిఖీలు నిర్వహించడం, నడక పరుగులకు సందబంధించిన ఆటలు ఆడించడం, బహిరంగ చర్చలు సైన్స్ ఫోరాలు నిర్వహించడం వంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న వ్యక్తులు, కుటుంబాలు, సంఘాలు, ప్రభుత్వాలు మొదలైనవి గుండె ఆరోగ్యం, ఇతరుల బాధ్యతలను స్వీకరించే కార్యకలాపాల్లో పాల్గొంటాయి. ఈ ప్రచారం ద్వారా అన్ని దేశాల ప్రజలను ఏకంచేసి, ప్రపంచవ్యాప్తంగా ఆరోగ్యకరమైన జీవితాన్ని ప్రోత్సహించడానికి అంతర్జాతీయ కార్యక్రమాలను నడిపిస్తుంది. హృదయం ఆరోగ్యంగా వుండాలంటే ఎప్పుడూ నవ్వుతూ వుండాలి. మీ హృదయాన్ని ఆరోగ్యకరమైన స్థితిలో ఉంచడానికి ఉత్తమ మార్గం సరైన ఆహారం, సరైన నిద్ర, ఒత్తిడికి దూరంగా వుండటం.

## టీటీడీకి పలాస జీడిపప్పు...

**శ్రీకాకుళం, సెప్టెంబర్ 28, పెన్ పవర్:** రాష్ట్రంలో ఒకపక్క శ్రీవారి మహా ప్రసాదం తిరుపతి లడ్డూపై వివాదం జరుగుతోంది. మరోవైపు తిరుపతి లడ్డూ తయారీ నిర్విరామంగా జరుగుతోంది. ఈ క్రమంలో లడ్డూ తయారీలో వినియోగించే జీడిపప్పును పలాస నుంచి తరలిస్తున్నారు. తిరుమలలో స్వామి వారిని దర్శించుకునే భక్తులు శ్రీవారి లడ్డూ మహా ప్రసాదంగా భావిస్తారు. తిరుమల వచ్చిన శ్రీవారి దర్శనం చేసుకున్న భక్తులు లడ్డూ ప్రసాదాన్ని తీసుకుంటారు. తమ వారి కోసం దానిని తీసుకెళుతుంటారు. టీటీడీ వేసిన బిడ్ శ్రీకాకుళం జిల్లాలోని పలాసకు చెందిన ఎస్ఎస్ఎస్ ఆగ్రో ప్రోడక్ట్స్ దక్కించుకుంది. స్వామి వారి దయ వల్లే ఈ బిడ్ తమకు దక్కిందని ఎస్ఎస్ఎస్ ఆగ్రో ప్రోడక్ట్స్ అధినేత సంతోష్‌కుమార్ తెలిపారు. శ్రీవారి లడ్డూ తయారీకి 30 టన్నుల జీడిపప్పును ఎస్ఎస్ఎస్ ఆగ్రో ప్రోడక్ట్స్ బుధవారం పంపింది. దీంతో 50 ఏళ్ల తరువాత మళ్లీ తొలిసారి పలాస నుంచి శ్రీవారి లడ్డుకి జీడిపప్పు పంపుతున్నారు. పలాస నుంచి తిరుమల వెళ్లే 30 టన్నుల జీడిపప్పు వాహనానికి మంత్రులు అచ్చెన్నాయుడు, రామ్మోహన్ నాయుడు, పలాస శాసనసభ్యులు గౌతు శిరీష ప్రత్యేక పూజలు చేసి జెండా ఊపి ప్రారంభించారు. ఈ పవిత్ర తిరుమల తిరుపతి దేవస్థానం లడ్డూ ప్రసాదం తయారీ కోసం ఇక నుంచి నాణ్యమైన జీడిపప్పు పలాస నుంచి వెళ్తుందని రాష్ట్ర పశువర్ధక శాఖ మంత్రి కె. అచ్చెన్నాయుడు అన్నారు. వైసీపీ ఐదేళ్ల అక్రమ పాలనలో నాణ్యత లేని జీడిపప్పు వినియోగించారని పేర్కొన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానంలో నాణ్యమైన, రుచికరమైన లడ్డూ తయారీకి అనుగుణంగా పలాస ప్రాంతం నుంచి సరఫరా చేయనున్న జీడిపప్పు వాహనాలను జెండా ఊపి ప్రారంభించడం జరిగిందని, మా ప్రాంతం జీడిపప్పు తిరుమల ప్రసాదంలో వాడడంపై ఆ ప్రాంత వాసిగా ఎంతో గర్వపడుతున్నానని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కె.రామ్మోహన్ నాయుడు అన్నారు.

## ఏనుగుల సమస్యకు ఫుల్ స్టాప్...

**తిరుపతి, సెప్టెంబర్ 28, పెన్ పవర్:** ఏపీ – కర్ణాటక రాష్ట్రాల మధ్య కుంకీ ఏనుగుల అంశంపై శుక్రవారం కీలక ఒప్పందం జరిగింది. కర్ణాటక నుంచి 8 ఏనుగులను ఏపీకి పంపేలా ఇరు రాష్ట్రాల అటవీ అధికారులు ఒప్పంద పత్రాలను మార్చుకున్నారు. ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కర్ణాటక మంత్రి ఈశ్వర్ ఖండ్రే సమక్షంలో ఈ కీలక ఒప్పందం జరిగింది. కాగా, చిత్తూరు, పార్వతీపురం మన్యం, శ్రీకాకుళం జిల్లాల్లోని జనావాసాల్లోకి ఏనుగుల సంచారంతో తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్న దృష్ట్యా ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. ఇటీవల బెంగుళూరు వెళ్లిన పవన్.. కర్ణాటక మంత్రి, అక్కడి అటవీ అధికారులతో మాట్లాడి కుంకీ ఏనుగులను పంపాలని ప్రతిపాదించగా అందుకు వారు సానుకూలంగా స్పందించారు. 'ఏనుగులు పంట పొలాలు ధ్వంసం చెయ్యడం నా దృష్టికి వచ్చింది. డిప్యూటీ సీఎం గా బాధ్యతలు తీసుకోగానే ఈ సమస్యను ఏ విధంగా పరిష్కరించాలని అధికారులతో సమీక్షించా. ఈ క్రమంలోనే కుంకీ ఏనుగులు తేవాలని నిర్ణయించాం. కర్ణాటక సీఎం, అటవీ శాఖ మంత్రిని కలిసి సమస్యను చెప్పిన వెంటనే వారు సానుకూలంగా స్పందించారు. ఇరు ప్రభుత్వాలు 6 అంశాలు మీద నిర్ణయం తీసుకున్నాం. దసరా తరువాత కుంకి ఏనుగులను ఇక్కడికు తరలిస్తారు.' అని పవన్ తెలిపారు. ఏపీలో ప్రస్తుతం 23 శాతం అటవీ ప్రాంతం ఉందని.. ఇది 50 శాతానికి పెంచాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని పవన్ కల్యాణ్ తెలిపారు. ప్రస్తుతం అటవీ శాఖ క్యాంపులో ఉన్న ఏనుగులు వయసు మీరిన కారణంగా ఇబ్బందులు ఎదురవుతున్నాయని చెప్పారు. అందుకే కుంకీ ఏనుగులు పంపాలని కర్ణాటకను కోరామన్నారు. వీటి ద్వారా చిత్తూరు, శ్రీకాకుళం, విజయనగరం, మన్యం జిల్లాల్లో ఏనుగుల దాడుల సమస్యను అరికట్టే అవకాశం ఉందని పేర్కొన్నారు. 'ఇరురాష్ట్రాలు ఒప్పందం చేసుకుని ఒక టీంగా ఏర్పడి ఎర్రచందనం స్మగ్లింగ్ అరికట్టాలని నిర్ణయించుకున్నాం. కర్ణాటకలో ఎకో టూరిజం మాదిరిగా ఏపీలోనూ ఎకో టూరిజం అభివృద్ధి చేస్తాం. అటవీ అంశాలతో పాటు రాష్ట్రాల మధ్య సరిహద్దు సవాళ్లు చాలా ఉన్నాయి. వాటిని పరిష్కరించుకోవాలి. అటవీ సంరక్షణలో కర్ణాటక ఐటీని కూడా విస్తృతంగా వినియోగిస్తోంది. సహజ వనరులను భవిష్యత్ తరాలకు అందించేలా ఇరు రాష్ట్రాలు పని చేయాల్సి ఉంటుంది.' అని పవన్ పేర్కొన్నారు.

## లడ్డూ స్కాం,... అరెస్ట్ లు భయం

**తిరుమల, సెప్టెంబర్ 28, పెన్ పవర్:** తిరుమల లడ్డూ వివాదంపై రంగంలోకి దిగేసింది సిట్ టీమ్. సర్వ శ్రేష్ట త్రిపాఠి ఆధ్వర్యంలో 9 మంది సభ్యులు తమ పని మొదలుపెట్టేశారు. వైసీపీ ప్రభుత్వం హయాంలో తిరుమలకు నెయ్యిని ఎక్కడెక్కడ నుంచి కొనుగోలు చేశారు? టెండర్లు ఎవరెవరికి ఇచ్చారు? ఆ కంపెనీల లావాదేవీలేంటి? దీనివెనుక ఎవరు కీలకపాత్ర పోషించారు ఇలా రకరకాల విషయాలు వెలుగులోకి రానున్నాయి. తిరుమల లడ్డూలో జంతువుల కొవ్వు కలిసిందన్న రిపోర్టు దేశవ్యాప్తంగా సంచలనం రేపింది? రేగుతూనే ఉంది. వివిధ రాష్ట్రాలతోపాటు కేంద్ర ప్రభుత్వం పెద్దలు రంగంలోకి దిగేశారు. మరోవైపు హిందూ సంఘాలు మండిపడుతున్నాయి. ఈ పాపానికి కారణమైన వారికి శిక్ష పడాల్సిందేనని దుయ్యబట్టాయి. పరిస్థితి గమనించిన చంద్రబాబు సర్కార్ తొమ్మిది మంది సభ్యులతో కలిసి సిట్ ఏర్పాటు చేసింది. గుంటూరు రేంజ్ ఐజీ సర్వ శ్రేష్ఠ త్రిపాఠి సిట్ చీఫ్‌గా వ్యవహరించనున్నారు. సభ్యులుగా విశాఖపట్నం రేంజ్ డీఐజీ గోపీనాథ్ జెట్టి, కడప ఎస్పీ హర్షవర్ధన్‌రాజు, తిరుపతి అదనపు ఎస్పీ వెంకటరావు, డీఎస్పీలు సీతారామారావు, శివనారాయణ స్వామి, అన్నమయ్య జిల్లా ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ, ఎన్టీఆర్ పోలీసు కమిషనరేట్ ఇన్ స్పెక్టర్ ఉమామహేశ్వరి, చిత్తూరు జిల్లా సీఐ సూర్యనారాయణ ఇందులో సభ్యులు. డీజీపీ కార్యాలయంలో సిట్ టీమ్‌తో డీఐజీ ద్వారకా తిరుమలరావు సమావేశమయ్యారు. వారికి పలు సూచనలు చేశారు. తిరుమల లడ్డూకు ప్రపంచ వ్యాప్తంగా ప్రజల్లో ఉత్కంఠ నెలకొనడంతో దర్యాప్తు క్షుణ్ణంగా చేయాల్సిన విషయాన్ని నొక్కి వక్కానించారు. దీనికి సంబంధించి కొంత డీటేల్స్‌ను సిట్‌కు అందజేసినట్టు సమాచారం. దీంతో శుక్రవారం నుంచి సిట్ టీమ్ రంగంలోకి దిగేసింది. ఇదిలావుండగా సిట్‌కు సహకారం అందించాలని టీటీడీ ఈవోను ఆదేశిస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్‌కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. సిట్ టీమ్ నేరుగా తిరుమల వెళ్లి టీటీడీ ఈవోను కలిసి ఈ కేసుకు సంబంధించి డీటేల్స్ తీసుకోనుంది. టీటీడీకి ఏఏ సంస్థలు నెయ్యి సప్లై చేశాయో తెలుకోనుంది. ఆ తర్వాత నెయ్యి తయారీ కంపెనీల డేటాను సేకరించనుంది. వాటికి అర్హత ఉందో లేదో తెలుకోనుంది. అర్హత లేని కంపెనీలు ఎన్ని ఉన్నాయి అనేదానిపై కూపీ లాగనుంది. నెయ్యిపై గతంలో, రీసెంట్‌గా వచ్చిన రిపోర్టులను పరిశీలించనుంది. చివరకు టెండర్ల వ్యవహారంపై దర్యాప్తు చేయనుంది సిట్. మాజీ ఈవో, మాజీ చైర్మన్లను సైతం విచారించే అవకాశమున్నట్లు ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి.

# రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన యువ క్రికెటర్ ముషీర్ ఖాన్!

యూపీలో రోడ్డు ప్రమాదానికి గురైన యంగ్ క్రికెటర్

కాన్పూర్ నుంచి లక్నోకు వెళుతున్న సమయంలో ప్రమాదం

ఇరానీ కప్ కోసం తన తండ్రి నౌషాద్ ఖాన్‌తో కలిసి వెళుతుండగా దుర్ఘటన

ఇటీవల దులీప్ ట్రోఫీలో భారీ సెంచరీతో ఆకట్టుకున్న ముషీర్



టీమిండియా ఆటగాడు సర్ఫరాజ్ ఖాన్ సోదరుడు ముషీర్ ఖాన్ ఉత్తరప్రదేశ్‌లో జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడినట్లు తెలుస్తోంది. ఇరానీ కప్ కోసం కాన్పూర్ నుంచి లక్నోకు తన తండ్రి కమ్ కోచ్ నౌషాద్ ఖాన్‌తో కలిసి ప్రయాణిస్తున్న సమయంలో ఈ రోడ్డు ప్రమాదం జరిగినట్లు టైమ్స్ ఆఫ్ ఇండియా పేర్కొంది. ఇక ఎంతో ప్రతిభావంతుడైన యంగ్ ప్లేయర్ ముషీర్ ఖాన్ ఇటీవల దులీప్ ట్రోఫీలో అద్భుతంగా రాణించిన విషయం తెలిసిందే. ఇండియా-సీ జట్టు తరపున బరిలోకి దిగిన అతడు ఇండియా-ఏపై భారీ శతకం (181 పరుగులు) బాదాడు. ఈ ప్రమాదం కారణంగా 19 ఏళ్ల ముషీర్ ఇప్పుడు అక్టోబర్ 1 నుంచి ప్రారంభమయ్యే ఇరానీ ట్రోఫీలో ఆడటం అనుమానంగా మారింది. లక్నోలోని అటల్ బిహారీ వాజ్‌పేయి ఏకనా క్రికెట్ స్టేడియంలో అక్టోబర్ 1-5 మధ్య ఇరానీ కప్ మ్యాచ్ జరగనుంది. రెస్ట్ ఆఫ్ ఇండియాతో ముంబై ఈ మ్యాచ్ ఆడనుంది. ముంబైలో జట్టులో ఉన్న ఈ యువ ఆల్‌రౌండర్ ఇప్పుడు రంజీ ప్రారంభ మ్యాచ్‌లకు దూరమయ్యాడు. ప్రమాదంలో అతని మెడపై తీవ్ర గాయమైనట్లు తెలుస్తోంది. దీంతో మూడు నెలల పాటు ముషీర్ ఇంటి నుంచి బయటికి వచ్చే అవకాశం లేదని సమాచారం. "అతను ఇరానీ కప్ కోసం ముంబై జట్టుతో కలిసి లక్నోకు వెళ్లాడు. ప్రమాదం జరిగినప్పుడు ముషీర్ వ్యక్తిగత పనుల కోసం బహుశా అజంగఢ్ నుండి తన తండ్రితో కలిసి లక్నోకు ప్రయాణిస్తున్న సమయంలో ఈ ప్రమాదం జరిగింది" అని క్రికెట్ వర్గాలు వెల్లడించాయి. ఇక అక్టోబర్‌లో ఇండియా-ఏ జట్టు ఆస్ట్రేలియాలో పర్యటించనుంది. ఈ పర్యటనలో భారత యువ జట్టు రెండు మ్యాచులు ఆడనుంది. ఈ పర్యటనకు దులీప్ ట్రోఫీ, ఇరానీ కప్ మ్యాచ్ ఆధారంగా ఇండియా-ఏ జట్టు ఎంపిక ఉండనుంది. దీంతో దులీప్ ట్రోఫీలో అద్భుత ప్రదర్శన కనబరిచిన ముషీర్.. ఇరానీ మ్యాచ్‌లో కూడా రాణించి ఇండియా-ఏలో చోటు సంపాదించాలని చూశాడు. కానీ, ఇప్పుడు ఈ ప్రమాదం కారణంగా మొదటికే మోసం వచ్చింది. రోడ్డు ప్రమాదంలో గాయపడిన అతడు కోలుకోవడానికి సమయం పట్టే అవకాశం ఉంది. దాంతో సెలక్షన్‌పై అతడి ఆశలు ఆవిరైనట్లే.

# ఆస్ట్రేలియతో నాలుగో వన్డే.. లార్డ్స్‌లో అత్యంత వేగంగా అర్ధ సెంచరీ బాదిన లివింగ్‌స్టోన్

లార్డ్స్ మైదానంలో ఆస్ట్రేలియాకు ఘోర పరాభవం

**25 బంతుల్లోనే అర్ధ సెంచరీ చేసిన లివింగ్ స్టోన్**

**126 పరుగులకే ఆలౌట్ అయిన ఆస్ట్రేలియా**

ఆస్ట్రేలియాతో లార్డ్స్‌లో జరిగిన నాలుగో వన్డేలో ఇంగ్లండ్ ఆల్‌రౌండర్ లియామ్ లివింగ్ స్టోన్ చెలరేగిపోయాడు. ప్రతిష్ఠాత్మక లార్డ్స్ మైదానంలో అత్యంత వేగంగా అర్ధ సెంచరీ నమోదు చేసి రికార్డులకెక్కాడు. కేవలం 25 బంతుల్లోనే అర్ధ సెంచరీ పూర్తిచేసుకున్నాడు. మొత్తంగా 27 బంతులు ఆడి 62 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. ఇందులో మూడు ఫోర్లు, ఏడు సిక్సర్లు ఉన్నాయి. స్ట్రైక్ రేట్ 229.63. ఆసీస్ పేసర్ మిచెల్ స్టార్క్ చివరి ఓవర్‌లో లివింగ్‌స్టోన్ నాలుగు సిక్సర్లు, ఒక ఫోర్‌తో ఏకంగా 28 పరుగులు పిండుకున్నాడు. కాగా, వర్షం అంతరాయం కలిగించిన ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన ఇంగ్లండ్ 39 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 312 పరుగులు చేసింది. అనంతరం బ్యాటింగ్ ప్రారంభించిన ఆస్ట్రేలియా 24.4 ఓవర్లలో 126 పరుగులకు ఆలౌటై ఘోర పరాభవాన్ని మూటగట్టుకుంది.

లివింగ్ స్టోన్ దెబ్బకు ఇంగ్లండ్ పలు రికార్డులు నమోదు చేసింది. 2004లో వెస్టిండీస్‌పై ఫ్లింటాఫ్ సాధించిన అత్యధిక సిక్సర్ల రికార్డును లివింగ్‌స్టోన్ సమం చేశాడు. ఆ మ్యాచ్‌లో ఫ్లింటాఫ్ 129 బంతుల్లో ఏడు సిక్సర్లు, 8 ఫోర్లతో 123 పరుగులు చేశాడు. లార్డ్స్‌లో ఒక ఇన్నింగ్స్‌లో ఇంగ్లండ్ 12 సిక్సర్లు కొట్టడం ఇదే తొలిసారి. లార్డ్స్ మైదానంలో ఆస్ట్రేలియాపై ఇంగ్లండ్‌కు ఇదే అత్యధిక (312) స్కోరు. ఒక ఓవర్‌లో అత్యధిక పరుగులు సమర్పించుకున్న చెత్త రికార్డును స్టార్క్ మూటగట్టుకున్నాడు.



# కాన్పూర్ టెస్టుకు వాన పోటు... రెండో రోజు ఆట వర్షార్పణం

టీమిండియా, బంగ్లాదేశ్ మధ్య రెండో టెస్టు

కాన్పూర్ లో ఎడతెరిపిలేని వాన

చిత్తడిగా మారిన మైదానం

టీమిండియా, బంగ్లాదేశ్ జట్ల మధ్య కాన్పూర్ లో జరుగుతున్న రెండో టెస్టుపై వరుణుడు పంజా విసిరాడు. తొలి రోజు ఆట వర్షం కారణంగా అర్ధంతరంగా నిలిచిపోగా... రెండో రోజు ఆట పూర్తిగా వర్షార్పణం అయింది. కాన్పూర్ లో ఎడతెరిపిలేని వర్షం కురుస్తుండడంతో, గ్రీన్ పార్క్ స్టేడియం చిత్తడిగా మారింది. దాంతో, ఇవాళ ఆటను పూర్తిగా రద్దు చేస్తున్నట్టు మ్యాచ్ రిఫరీ ప్రకటించాడు. కాగా, ఈ టెస్టు మ్యాచ్ లో టాస్ గెలిచిన టీమిండియా బౌలింగ్ ఎంచుకోగా... మొదట బ్యాటింగ్ కు దిగిన బంగ్లాదేశ్ వర్షంతో నిన్న మ్యాచ్ నిలిచిపోయే సమయానికి తొలి ఇన్నింగ్స్ లో 3 వికెట్లకు 107 పరుగులు చేసింది. ఇవాళ ఒక్క బంతి కూడా పడకుండానే ఆట రద్దయింది.





డిజైనర్ డ్రెస్‌లో కరిష్మా తన్నా అబ్బురపరిచే క్లిక్‌లు

# బుట్ట బొమ్మ మరీ ఇంత సైలెంట్ గానా..?

రెండేళ్ల క్రితం తెలుగులో స్టార్ సినిమా అంటే చాలు ఫస్ట్ పూజా హెగ్డే దగ్గరకు వెళ్లాకే ఆ నెక్స్ట్ వేరే హీరోయిన్ దగ్గరకు వెళ్లే పరిస్థితి కనిపించింది. ఐతే ఆ ఇయర్ చేసిన సినిమాలన్నీ నిరాశపరచడంతో పూజాని లైట్ తీసుకున్నారు మన మేకర్స్. మహేష్ గుంటూరు కారంలో కొంత పార్ట్ షూట్ లో పాల్గొన్నా కొన్ని కారణాల వల్ల ఆ సినిమా నుంచి తప్పుకుంది అమ్మడు. అప్పటి నుంచి పూజా హెగ్డే ఖాతాలో ఒక్క తెలుగు సినిమా పడలేదు. తనకు స్టార్ డం ఇచ్చిన టాలీవుడ్ మీద అమ్మడు ప్రేమ చూపిస్తున్నా ఇక్కడ మాత్రం ఆమెను అసలు ఎవరు పట్టించుకోవట్లేదు. అగ్ర హీరోలందరి ఫేవరెట్ హీరోయిన్ అందుకే తనకు అవకాశం ఇస్తున్న బాలీవుడ్, కోలీవుడ్ సినిమాలనే చేస్తూ వస్తుంది అమ్మడు.



ప్రస్తుతం తమిళ్ లో సూర్య హీరోగా చేస్తున్న సినిమాలో పూజా హెగ్డే హీరోయిన్ గా నటిస్తుంది. సూర్య 44వ సినిమాగా వస్తున్న ఈ సినిమాను కార్తీక్ సుబ్బరాజ్ డైరెక్ట్ చేస్తున్నాడు. ఈ సినిమాలో సూర్య గ్యాంగ్ స్టర్ గా కనిపించనున్నారు. కార్తీ వింటేజ్ లుక్ తో వచ్చిన ఫస్ట్ గ్లింప్స్ సినిమాపై అంచనాలు పెంచింది. ఐతే ఈమధ్యనే షూటింగ్ మొదలు పెట్టిన ఈ సినిమాలో తన పోర్షన్ కంప్లీట్ చేసిందట పూజా హెగ్డే. ఇంత సైలెంట్ గా షూటింగ్ అయిపోవడం ఏంటని ఆడియన్స్ ఆశ్చర్యపడుతున్నారు. పూజా హెగ్డే పోర్షన్ అంతా పూర్తి చేసి ఆమెకు చిత్ర యూనిట్ గుడ్ బై చెప్పేశారట.

సూర్య 44 తో పాటు హిందీలో ఒక సినిమా చేస్తున్న పూజా హెగ్డే ప్రస్తుతం ఆ సినిమా షూటింగ్ లో పాల్గొంటుంది. %బాశ్రీంశీ =ఘుం% - ఆ స్టార్ హీరో లైనప్ లో మారిన డైరెక్టర్! విజయ్ తో బీస్ట్ సినిమా చేసిన పూజా హెగ్డే ఆ తర్వాత మరో ఛాన్స్ అందుకోలేదు. మళ్లీ సూర్య 44 లో అవకాశం దక్కించుకుంది. సూర్య 44 సినిమా ఒక మంచి కమర్షియల్ ఎంటర్టైనర్ గా వస్తుందని తెలుస్తుంది. తప్పకుండా ఈ సినిమా సూర్య ఫ్యాన్స్ తో పాటు కామన్ ఆడియన్స్ కు నచ్చేస్తుందని అంటున్నారు. కోలీవుడ్ లో తీస్తున్న సరే సూర్య 44 సినిమాను తెలుగులో కూడా రిలీజ్ చేసే ప్లాన్ లో ఉన్నారు. కుదిరితే ఈ సినిమాను పాన్ ఇండియా రిలీజ్ కూడా చేయాలని మేకర్స్ ట్రై చేస్తున్నారు. సో బాలీవుడ్ లో పూజా క్రేజ్ సూర్య 44 సినిమాకు కలిసి వస్తుందని చెప్పొచ్చు.



నీలి రంగులో నికితా దత్తా యొక్క ట్రెండీ ఫోటోషూట్

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, Published at D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS, D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Editor: G.APPARAO, (Responsible for selection of news under the PRB Act ) RNI : APTEL/2014/58046 e-mail:penpower9@gmail.com